# వెలమ వైజయంతి

సంపుటి - 28 | సంచిక-6 | నవంబర్, డిసెంబర్ - 2018 | వెల రూ.5/-



## Two decades of experience in Bangalore now at Karimnagar

# akshara
## International School
Where playing is learning

www.akshara.edu.in

**CBSE/IB/IGCSE**



# ADMISSIONS ARE OPEN
## Nursery to Grade VII
## Karimnagar 90200 59999

L.B. NAGAR



9533006688

A.S. RAO NAGAR



9693009999

KUKATPALLY



9394699999

CHINTAL



9703903333

WANAPARTHY



9100033577

KARIMNAGAR



9020059999

సంపుటి : 28 సంచిక : 6 నవంబర్ - డిసెంబర్ 2018

Email: allindiavelamaassociation@yahoo.in / allindiavelamaassociation@gmail.com
Website : www.aiva.org.in


## సంపాదక మండలి

శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు : 9581781234
ప్రధాన కార్యదర్శి

## కార్యాచరణ కమిటీ

| | |
|---|---|
| శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు | : అధ్యక్షులు |
| శ్రీమతి జువ్వాడి ఇందిరా రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ రంగినేని శ్రీనివాస్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ గోన రవీందర్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు | : ప్రధాన కార్యదర్శి |
| శ్రీ తన్నీరు బాపు రావు | : కోశాధికారి |
| శ్రీ మెట్‌పల్లి కిరణ్ కుమార్ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ నీలగిరి వెంకటేశ్వర్ రావు | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీమతి పుల్లూరు పద్మ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు | : మాజీ అధ్యక్షులు |

## కార్యవర్గ సభ్యులు

| | |
|---|---|
| 1.శ్రీ రామడుగు సీతారామా రావు | 10.శ్రీ పీచర రామ్మోహన్ రావు |
| 2.శ్రీ వడ్డేపల్లి కొండల్ రావు | 11.శ్రీ గన్నమనేని క్రిష్ణప్రవీణ్ రావు |
| 3.శ్రీ సురభి రవీందర్ రావు | 12.శ్రీ బల్మూరి ఆనంద్ రావు |
| 4.శ్రీ మణికొండ కేశవ రావు | 13.శ్రీ బల్మూరి జగన్‌మోహన్ రావు |
| 5.శ్రీ జువ్వాడి అశోక్ కుమార్ | 14.శ్రీ చీటి అశోక్ రావు |
| 6.శ్రీ చెన్నమనేని రామ్మోహన్ రావు | 15.శ్రీ కొత్త భూపతి రావు |
| 7.శ్రీ సురభి చలపతి రావు | 16.శ్రీ అయిలేని నర్సింహా రావు |
| 8.శ్రీమతి పానుగోటి జ్యోతి | 17.శ్రీమతి గోన శ్రీలత |
| 9.శ్రీమతి కోట్ల వీణ | 18.శ్రీ పుల్లయ్యగారి జలపతి రావు |



## ఈ పత్రికలో వ్యాపార ప్రకటనల రేట్లు :

వెనుక కవర్ : రూ. 9,450/-; 2,3 లోపలి కవర్లు : రూ. 7,350/-; లోపలి పేజి సాదా : రూ. 2,100/-; అరపేజీ : రూ. 1,050/-; పావు పేజి : రూ. 525/-; కలర్‌లో పెళ్ళి ఫోటోలు: పేజీకి రూ. 4,200/- జిఎస్‌టి 5%తో కలుపుకొని.. (కనీసం నాలుగు కలర్ పేజీలకు ప్రకటనలు లభిస్తే తప్ప కలర్ ప్రింటింగ్ సాధ్యం కాదు)

*D.T.P & Designing:- Upakar 8106130524*


## ముఖచిత్రం : శాసనసభకు ఎన్నికైన వెలమ దిగ్గజాలు

### సంచిక - 6 / నవంబర్ - డిసెంబర్ 2018


అధ్యక్షులవారి అభిలాష .................... 4
కార్యదర్శిగారి ఆకాంక్ష .................... 5
శాసన సభ్యుల సంక్షిప్త పరిచయం .................... 7
తెలంగాణ బాద్‌షా శ్రీ కెసిఆర్ .................... 14
టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీ కెటిఆర్ .................... 16
జనహృదయనేత శ్రీ తన్నీరు హరీష్ రావు .................... 19
ప్రజానాయకుడు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు .................... 22
మూర్తీభవించిన దాతృత్వం .................... 25
పుస్తక సమీక్ష .................... 42
జీవన గమనంలో .................... 43
శ్రద్ధాంజలి .................... 44
శ్రీ కల్వకుంట్ల జీవన్ రావు పదవీ విరమణ .................... 45
మన వైద్యులు .................... 47
మంజులా జువెల్స్ ప్రారంభోత్సవం .................... 49
పదవీ విరమణ పొందిన శ్రీ యాచమనేని కాశీరావు .................... 50
వార్తలు - విశేషాలు .................... 51
శ్రీ శరత్ చంద్రకు రైతునేస్తం అవార్డు .................... 53
బిఎమ్మార్ వ్యవస్థాపకులు బల్మూరి మురళీధర్ రావు .................... 62
ధనుర్మాస వైభవం .................... 64
వివాహ వేదిక .................... 66



### ముద్రణ మరియు ప్రచురణ కర్త

అఖిల భారత వెలమ సంఘం, రిజిస్టర్డ్ నెం. 367/74, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029 వారి కొరకు మరియు వారి తరఫున ప్రధాన కార్యదర్శి ఈ 'వెలమ వైజయంతి' సంచికను ముద్రించారు మరియు ప్రచురించారు.

ముద్రించిన వారు : **శ్రీ రమ్య గ్రాఫిక్స్**, హైదరాబాద్.
ఫోన్ : 9959416440, 9059772061
e-mail : sriramyaprinters@gmail.com



**చిరునామా:**
**'వెలమ వైజయంతి'**
అఖిల భారత వెలమ సంఘం,
3-6-432, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500 029. ఫోన్: 2763 7694.



## అధ్యక్షులవారి అభిలాష

### వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు ...

శాసన సభకు ముందస్తు ఎన్నికలు ముగిసి టిఆర్ఎస్ చారిత్రక విజయాన్ని సాధించడంలో వెలమ సామాజిక వర్గ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు చూపిన సమైక్యతా భావం, చేసిన సమిష్టి కృషి అభినందనీయం, అపూర్వం. ఎన్నికలలో విజయం సాధించిన మన శాసన సభ్యులు, గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు, టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు, దేశ చరిత్రలో అతిచిన్న వయస్సులో 6వసారి అత్యధిక మెజార్టీతో అఖండ విజయం సాధించిన శ్రీ తన్నీరు హరీష్‌రావు గార్లకు ప్రత్యేక శుభాభినందనలు. శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీ చెన్నమనేని రమేష్ బాబు, శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, శ్రీ నడిపెల్లి దివాకర్ రావు, డా॥ మకునూరు సంజయ్ కుమార్, శ్రీ మాధవరం కృష్ణారావు, శ్రీ మైనంపల్లి హన్మంత రావు గార్లకు నా హృదయ పూర్వక శుభాభినందనలు. రెండవసారి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసి దేశంలో గుణాత్మక మార్పుకోసం తపిస్తున్న శ్రీ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సారథ్యంలో గత నాలుగున్నరేళ్ళ కాలంలో సాగు,తాగునీరు, విద్యుత్, ఐ.టి.రంగాలలో సాధించిన విప్లవాత్మక ప్రగతి తాడిత, పీడిత, బలహీన, బడుగు వర్గాలు, మైనార్టీ సంక్షేమం కోసం రూపొందించిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజా విశ్వాసాన్ని చూరగొన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. రానున్న ఐదేళ్ళ కాలంలోను మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో బంగారు తెలంగాణ ఆవిష్కృతమవుతుందన్నది నా ప్రగాఢ విశ్వాసం.

అఖిల భారత వెలమ సంఘం కార్యక్రమాలు ముందుకు సాగడం లేదని సంఘ అభివృద్ధిలో ఏనాడు పాలు పంచుకోనటువంటి, సంఘం నిర్వహించిన ఏ కార్యక్రమాలలోనూ పాల్గొనని వారు సాధించిందేమి లేదన్న దురభిప్రాయంతో సామాజిక మాధ్యమాలలో పోస్టులు చేయడం అత్యంత విచారకరం. దశాబ్దాలుగా అనేక కార్యవర్గాలు వారి వారి శక్తి మేరకు చేసిన కృషి వల్లే ఈ రోజు సంఘం ఈ స్థాయికి చేరింది. మా కార్యవర్గం బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలల కాలంలోనే ఏవో అద్భుతాలు జరుగుతాయని ఆశించడం అత్యాశే తప్ప! మరొకటి కాదన్నది నా అభిప్రాయం. సంఘాన్ని, అనుబంధ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా మా కార్యవర్గం కృషి చేస్తూనే ఉంది. పెండింగ్ ప్రాజెక్టుల పనులన్నీ శరవేగంతో నడుస్తున్నాయి. త్వరలోనే ఈ పనులన్నీ పూర్తి కాగలవన్నది నా సంపూర్ణ విశ్వాసం. దీర్ఘకాలిక ప్రయోజనాలు ఆశించి చేపట్టే కార్యక్రమాలలో కొంత ఆలస్యం జరిగినా వాటిని పూర్తిచేసి సంఘాన్ని ఆర్థిక బలోపేతం చేయాలన్న మా సంకల్ప బలానికి వెలమ బంధుమిత్రుల దీవెనలుంటాయని ఆశిస్తున్నాను. సంఘపరంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అడాప్ట్ ది స్టూడెంట్, వెలమ జనగణన, ఉపకార వేతనాల పంపిణీలాంటి కార్యక్రమాలు నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయలన్న పట్టుదలతో ముందడుగు వేస్తున్నాము. ఈ దిశగా కార్యవర్గం చేస్తున్న కృషి అభినందనీయం.

దాతల సంపూర్ణ సహకారంతో సంఘపరంగా చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నాము. భవిష్యత్ కార్యచరణ ప్రణాళిక పట్ల దాతలు సహృదయంతో స్పందిస్తారని ఆశిస్తున్నాను. పెండింగ్ ప్రాజెక్టుల పనులన్నీ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలన్నది మా సంకల్పం. సంఘ పురోభివృద్ధికి పెద్దలు, దాతల సంపూర్ణ సహకారాన్ని, సలహాలు, సూచనలను ఆహ్వానిస్తున్నాము. ఇటీవల మరణించిన స్వర్గీయ తన్నీరు మురళీధర్ రావు, స్వర్గీయ జలగం కొండల్ రావుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను.

మీ తానిపర్తి భానుప్రసాద్ రావు
అధ్యక్షులు, అఖిల భారత వెలమ సంఘం



**ప్రియమైన వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు,**
**దాతలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు...**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రెండవసారి శాసనసభకు జరిగిన ముందస్తు ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. ముఖ్యమంత్రిగా శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రెండవసారి ప్రమాణ స్వీకారం చేయడం వెలమ సామాజిక వర్గానికి గర్వ కారణం. రథికుడు, సారథి తానే అయి టిఆర్ఎస్ పార్టీని విజయపథం వైపు నడిపించిన శ్రీ కెసిఆర్ రానున్న ఐదేళ్ళ కాలంలో బంగారు తెలంగాణ సాధిస్తారని విశ్వసిస్తున్నాను. ఇది పరిపూర్ణమైన ప్రజా విజయంగా భావిస్తు ఎన్నికలలో ఘన విజయం సాధించిన మన శాసన సభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు, శ్రీ కల్వకుంట్ల తారక రామారావు, శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీ నడిపెల్లి దివాకర్ రావు, శ్రీ చెన్నమనేని రమేష్ బాబు, శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, డా॥ మకునూరు సంజయ్ కుమార్, శ్రీ మాధవరం కృష్ణారావు, శ్రీ మైనంపల్లి హన్మంత రావులను అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం పక్షాన అభినందిస్తున్నాను.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీ ఎన్నికలు జరుగుతున్నాయి. సత్వర గ్రామీణాభివృద్ధిలో సర్పంచుల బాధ్యత కీలకం. మన సామాజిక వర్గానికి సంబంధించిన సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులను ఎన్నుకొని ప్రజాస్వామ్య పునాదులను పటిష్టం చేయడంలో వెలమ బంధువులంతా తమ సమైక్యతను చాటి సమిష్టి కృషి చేయాలని సవినయంగా కోరుకుంటున్నాను.

వెలమ సామాజిక వర్గ పేద విద్యార్థులకందించే ఉపకార వేతనాల దరఖాస్తుల స్వీకరణ నిర్దేశిత కాలంలో పూర్తి చేయడమైనది. అడాప్ట్ ది స్టూడెంట్‌కి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రవాస భారతీయులు, అమెరికాలోని 'వానా', వారధి లాంటి సంస్థలతో నిత్య సంప్రదింపులు జరుపుతు ఆశించిన ప్రగతి సాధిస్తు ముందడుగు వేస్తున్నాము. విద్యాదాన నిధికి దాతల సహకారాన్ని అర్థిస్తూ ముందుకెళ్తున్నాము.

వెలమ సామాజిక వర్గ జనగణన కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేస్తున్నాము. మొయినాబాద్ పట్టణ మెయిన్‌రోడ్డులో ఎకరన్నర భూమి సంఘానికి ఇచ్చేందుకు శ్రీ రాందేవ్ రావు ముందుకు వచ్చిన విషయం మీకు తెలియంది కాదు. దాదాపు 4 కోట్ల విలువ చేసే ఆస్తిని సంఘానికి వచ్చేలా దాతను ఒప్పించగలిగాము. సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా మా వంతు కృషి ప్రయత్న లోపం లేకుండా చేస్తున్నాము. దాతల సంపూర్ణ సహకారం ఉంటేనే అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంటుందన్నది కూడా మీకు తెలియంది కాదు. ప్రతి విషయంలోనూ నిర్మాణాత్మక ఆలోచనా విధానాలతో భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన చేస్తున్నాము.

యాదాద్రి, కొండగట్టు, భద్రాచలం లాంటి పుణ్యక్షేత్రాలలో కూడా వెలమ చౌల్ట్రీలు నిర్మించే ప్రతిపాదనలున్నాయి. ఏ కార్యక్రమమైనా దీర్ఘకాలిక ప్రయోజనాలను ఆశించి ఉండాలన్నదే నా అభిమతం. ఈ దిశగానే వడివడిగా అడుగులు వేస్తున్నాము. ఇటీవల స్వర్గస్తులైన తన్నీరు మురళీధర్ రావు, జలగం కొండల్ రావుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను.

**గతమెంతో ఘనకీర్తి – భవితెంతో భవదీప్తి :** ఇటీవల వెలమలు సాధించిన రాజకీయ విజయాలు మన జాతి వ్యక్తిత్వానికి, నిజాయితీకి, సేవానిరతికి, పరిపాలనా దక్షతకు తార్కాణం. అల్ ఇండియా వెలమ అసోసియేషన్ (ఐవా) గత నాలుగు దశాబ్దాలుగా మనవారెందరో కృషి ఫలితంగా వెలమల సేవలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ఇలాంటి సందర్భంలో వెలమల ఐక్యతకు చిహ్నమైన ఐవాను కించపరిచే విధంగా కొందరు వ్యక్తులు పరస్పర ఆరోపణలతో సోషల్ మీడియాలో వార్తలను ప్రచురించడం విచారించవలసిన విషయం. ఎవరి ప్రోద్బలంతో ఎవరు వ్రాసారోకాని నూతన కార్యవర్గాన్ని కించపరుస్తూ కొందరు సోషల్ మీడియాలో రాయడం వెంటనే మరికొందరు దాన్ని ఖండించుతున్నట్లు రాయడం మన జాతి గౌరవానికి తగదు. అందుకే ఈ నేపథ్యంలో మా కార్యవర్గం కొన్ని విషయాలు స్పష్టం చేయదలచుకున్నది.

వేములవాడ చౌల్ట్రీ విషయానికొస్తే, గత కార్యవర్గం పనులు పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం చేశారు. అందుకే అక్కడ వసతి కావాలంటూ ఎందరో సంఘాన్ని సంప్రదిస్తున్నారు. కాని వాస్తవానికి ఈ ప్రాజెక్టుకు కేవలం 1 కోటి 27 లక్షల

విరాళాలు సేకరించి అసోసియేషన్ నిధుల నుండి అదనంగా సుమారు 3 కోట్ల 90 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఇంకా కోటిన్నర రూపాయలు కావాలి. మా కార్యవర్గం 2019 జనవరి నాటికి కనీసం గ్రౌండ్ ఫ్లోర్ పనులు పూర్తి చేసి 9 గదులను సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నది.

బాసర సత్రం విషయానికి వస్తే దాత భూమిని ఇచ్చినప్పటికీ గత కార్యవర్గం కేవలం 5 లక్షల రూపాయల విరాళాలతో నిర్మాణం చేపట్టి అసోసియేషన్ నిధుల నుండి సుమారు 60 లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రారంభోత్సవం చేసినా సదుపాయాలు అందుబాటులోకి రాలేదు. పనులు పూర్తి కావడానికి ఇంకా భారీ మొత్తం అవసరమున్నా, విరాళాలు సేకరించి కనీస సదుపాయాలతో 2019 జనవరి చివరినాటికి అందుబాటులోకి తేవాలని మా కార్యవర్గం ప్రయత్నిస్తున్నది.

వెలమ కల్చరల్ సెంటర్ విషయాని కొస్తే, దీన్ని కూడా పూర్తిచేయకుండానే గత కార్యవర్గం ప్రారంభోత్సవం చేసింది. వాస్తవానికి ఇది కళ్యాణ మంటపంలో ఒక భాగం. ప్రధానదాత విరాళం కాకుండా గత కార్యవర్గం సభ్యత్వ రుసుము పేరుతో సుమారు 90 లక్షల అడ్వాన్స్ సేకరించి, అసోసియేషన్ నిధుల నుండి సుమారు 2 కోట్ల 13 లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవం జరిగింది కాబట్టి సదుపాయాలు కల్పించాలని సభ్యత్వ రుసుం చెల్లించిన వారు కోరడం సహజం. మనది లాభాపేక్ష లేకుండా నడుస్తున్న సంస్థ కనుక మనకున్న '80జి' కు నష్టం కలగకుండా సభ్యత్వ రుసుం సేకరించాలి. దీనికి విధివిధానాలు రూపొందించాలి. ఈ నేపథ్యంలో ఇద్దరు ఆడిటర్లకు ఈ బాధ్యత అప్పగించడం జరిగింది. వారు ఈ విధంగా నడిచే ఇతర సంస్థల ఆడిటర్లను సంప్రదించి 20 జనవరి 2019 నాటికి మనకు నివేదిక అందజేస్తారు. ఆ తరువాత విధివిధానాలు రూపొందించి, సభ్యత్వ రుసుం సమస్యను పరిష్కరించి మరికొన్ని విరాళాలు సేకరించి వీలయినంత త్వరలో కల్చరల్ సెంటర్ సేవలను అందుబాటులోకి తేవాలని మా కార్యవర్గం ప్రయత్నిస్తున్నది.

మొదటి నుండి అసోసియేషన్ చేపట్టిన ప్రాజెక్టులన్నీ దాతల వితరణతోనే పూర్తి చేయబడ్డాయి. దాతలు వెలమ జాతి మీద అభిమానంతో మన సంఘ కార్యక్రమాలను చూసి, సంఘ నాయకత్వాన్ని చూసి విరాళాలు ఇస్తారు. శ్రీశైలం మొదటి దశ చేపట్టినప్పుడు విరాళాలు ఆలస్యం కావడంతో అప్పటి కార్యవర్గం పనులు పూర్తి చేయడానికి సబ్ కమిటి నుండి తీర్మానం ద్వారా హామీ తీసుకుని అప్పుమాదిరిగా ఇస్తే తదనంతరం విరాళాలు సేకరించి అసోసియేషన్‌కు తిరిగి ఇవ్వడం జరిగింది. గ్రతంలో విరాళాల సేకరణలోగాని, ప్రాజెక్టు నిర్మాణ వ్యయంలోగాని, నగదుపాత్ర సాధ్యమైనంత వరకు అతి తక్కువగానే ఉండేది. ఒకవేళ అనివార్య పరిస్థితుల్లో నగదు విరాళాలు సేకరించినా, నగదు ఖర్చు చేసినా ఆలస్యం చేయకుండా పారదర్శకంగా రెగ్యులరైజ్ చేయబడేది. ఈ విధానం అపోహలకు తావిచ్చేది కాదు. కాని గడిచిన 3 సంవత్సరాలలో ఈ విధంగా జరగలేదని స్పష్టంగా తెలుస్తుంది. గత కార్యవర్గం ప్రాజెక్టులలో అసోసియేషన్ నిధులు పెద్దమొత్తంగా ఖర్చుచేసి ప్రారంభోత్సవాలు చేసిందని చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో గత కార్యవర్గం కొనసాగించిన, చేపట్టిన ప్రాజెక్టులు, వాటి ఖర్చు విధానం గురించి శ్వేతపత్రం విడుదల చేయాలనే అభిప్రాయం కలుగుతుంది.

చివరగా గతమెంతో ఘనకీర్తి – భవితెంతో భవదీప్తి గల జాతి మనది. ఒక కుటుంబంలో, ఒక కులంలో పుట్టడం యాదృచ్ఛికం కావచ్చు. కులం వ్యక్తిగతం కావచ్చు. కాని కుటుంబ సంబంధ బాంధవ్యాల విషయాల్లో, వ్యక్తిగత విషయాల్లో వెలమ జాతికి ప్రాధాన్యమిచ్చేవారు, మళ్ళీ జన్మంటూ ఉంటే వెలమజాతిలో పుట్టాలనుకునే వాళ్ళు మాత్రమే జాతి అభివృద్ధికి పాటు పడుతారు. వెలమజాతి పట్ల నమ్మకం లేనివారు మాత్రమే 'ఐవా'ను కించపరిచే చర్యలకు పాల్పడతారు. సోషల్ మీడియాకు ఎక్కవద్దంటూ చెబుతూనే ఇతర సామాజిక వర్గాల ముందు సంఘాన్ని పలుచన చేస్తారు. ఏమైనప్పటికీ సంఘ సభ్యులు, మాజీ మరియు ప్రస్తుత కార్యవర్గ సభ్యులెవ్వరూ సోషల్ మీడియా వార్తలను వ్యక్తిగతంగా తీసుకోకూడదు. ఈ పంథా అసత్యాలు వ్రాస్తున్న వారికి మరియు ఖండిస్తున్న వారికి స్వప్రయోజనాలు చేకూర్చవచ్చు. తప్పొప్పులను తమకు అనుకూలంగా, వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకునే ప్రయత్నం జరగవచ్చు. 'ఐవా' వెలమల అధికార వేదిక.

ఎవరికైనా సంఘ ప్రాజెక్టులలో అభ్యంతరాలకు ఐవాను సంప్రదించవచ్చు. ఏదైనా వివరణ, సవరణలు వాస్తవాలతో ఐవా ద్వారా ఇస్తేనే సబబుగా ఉంటుంది.

శ్రీ భానుప్రసాద్ రావు గారి నాయకత్వంలో మా నూతన కార్యవర్గం సదా వెలమల సేవలో ఉంటుందని తెలుపుతూ...

సదా సంఘసేవలో... మీ

**పూస్కూరు శ్రీకాంత్ రావు**
ప్రధాన కార్యదర్శి




## ముందస్తు శాసనసభకు ఎన్నికైన...

# వెలమ దిగ్గజాలు



## శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

తెలంగాణ జాతిపిత, తల్లి తెలంగాణ తలరాతను మార్చిన విధాత, 60 ఏళ్ల బానిస బతుకును విముక్తి చేసిన అపర భగీరథుడు, తెలంగాణ జాతిని జాగృత పరిచి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనుడు,ప్రాణాన్ని పణంగా పెట్టి కోటి రతనాలవీణకు కొత్తదనాన్ని తెచ్చిన త్యాగధనుడు, తెలంగాణ ప్రజల ఆరు దశాబ్ధాల కలల్ని సాకారం చేసిన సాహసి, కొత్త రాష్ట్రంలో మొట్టమొదటి ఎన్ని కల్లో అంతాతానై పార్టీని గెలిపించుకున్న గులాబీ చంద్రుడు ఇన్ని విధాల కొనియాడబడే కె.సి.ఆర్ గురించి చెప్పుకుంటూ పోతే ఈ సంచిక చాలదు.

*బాల్యం, విద్యాభ్యాసం:* మెదక్ జిల్లాలోని సిద్ధిపేట తాలూకా చింతమడక గ్రామ వాస్తవ్యులైన శ్రీమతి కల్వకుంట్ల వెంకటమ్మ, రాఘవరావు గార్కి 17-2-1954న జన్మించిన చంద్రశేఖర్ రావు గారికి ఒక సోదరుడు (అన్న) తొమ్మిది మంది సోదరీమణులున్నారు. చిన్ననాటి నుండి చురుకైన విద్యార్థిగా గుర్తింపబడిన ఈ శేఖరుని ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే పూర్తి గావింపబడింది. అప్పుడే తెలుగు వాచకమంటే మక్కువ చూపేవాడు.అందువలన పద్యాలు ఇష్టంగా పాడేవాడు. డిగ్రీ తర్వాత తెలుగుతో ఎమ్.ఏ. ఇష్టంగా చేశాడు. కవితలు, పిట్ట కథలు అల్లేవాడు. ఆవిధంగా తెలుగు భాషపై తెలంగాణ యాసలో పట్టుసాధించాడు. అదే అలవాటు వలన ఇప్పటికీ పూర్తిగా చదివి అధ్యయనం చేసిన తర్వాతనే మాట్లాడుతారు.

*రాయకీయ ప్రస్థానం:* విద్యార్థిగా ఉన్నప్పుడు 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమాన్ని గురించి తెలుసుకున్నాడు. ఉద్యమానికి సంబంధించిన సాహిత్యాన్ని చదివినందువలన రాజకీయంలో ఓనమాలు నేర్చుకున్నట్టయింది. కొన్ని సంవత్సరాలు గడిచి పోయాయి. ఆ తర్వాత ఒకానొక సందర్భంలో సంజయ్ గాంధీతో పరిచయం ఏర్పడి యూత్ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపాడు. రాఘవాపూర్ సింగిల్‌విండో ఛైర్మెన్‌గా ఎన్నికయ్యాడు. అయినా ఒక సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి కాబట్టి కాంగ్రెస్‌లో ఇమడలేకపోయాడు. 1983లో ఎన్‌టిఆర్ ప్రసంగాలు విని

ఆకర్శితుడై తెలుగుదేశం పార్టీలో చేరి పోయాడు. 1985లో ఎన్‌టిఆర్ సలహా ననుసరించి సిద్ధిపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాడు.అప్పటి నుండి ఆరు సార్లు అదే నియోజకవర్గం నుంచి గెలుస్తూ మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా పని చేశాడు. ఎన్‌టిఆర్ అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ పనితనం చూసి నమ్మకంతో కొన్ని ముఖ్యమైన విషయాలు ఆయనతో చర్చించి సలహాలు కూడా పొందేవారు. అయితే చంద్రబాబు గారి పరిపాలనలో డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను సహించలేక అధికారంలో ఉన్న టిడిపి పార్టీకి, డిప్యూటి స్పీకర్ పదవికి రాజీనామా చేశారు.

*స్వంత పార్టీ:* 2001లో "తెలంగాణ రాష్ట్ర సమితి" అని ఒక రాజకీయ పార్టీని స్థాపించి తన పార్టీ కార్యాచరణలో భాగంగా కరీంనగర్‌లో 'సింహగర్జన'కు పిలుపునిచ్చాడు. దానికి స్పందించిన తెలంగాణ వాసులు లక్షల సంఖ్యలో అక్కడికి చేరి తెలంగాణవాదం నిండుగా ఉన్నట్టు ఆశను చిగురింపజేశారు. తర్వాత తన రాజీనామ చేసిన చోటు ఉప ఎన్నిక ప్రకటించబడింది. అధికార పార్టీ ఎంత ప్రయత్నించిన తిరిగి తానే గెలిచాడు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి 5 లోకసభ స్థానాలు, 26 అసెంబ్లీ స్థానాలు గెలుచుకుంది. దాంతో పార్టీకి గుర్తింపు లభించింది. అప్పుడు కరీంనగర్ నుండి ఎంపిగా ఎన్నికైన కెసిఆర్ కేంద్రంలో కార్మిక శాఖామంత్రి పదవిని కూడా చేపట్టారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకే పుట్టిన పార్టీ కాబట్టి కేంద్రం ప్రత్యేక రాష్ట్రాన్ని పట్టించుకోకపోవడంతో దానికి రాజీనామా చేశాడు.

రాజకీయంగా ఎదిగి శాంతియుత పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తిగా ఎలక్షన్స్‌లో పోటీ చేయడం తన వారితో చేయించడం, అవసరమనుకుంటే రాజీనామాలు చేయడం, అయితే తెలంగాణలో ఏ ప్రాంతంలో పోటీ చేసినా కెసిఆర్ గెలువగలడు అనిపించుకున్నాడు.

*ఉద్యమ ఫలితం:*2009 నవంబర్ 29న ఆమరణ దీక్షతో డిసెంబర్ 9న రాత్రి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. అయితే సీమాంధ్ర నాయకుల ఒత్తిడికి మాట తప్పింది. దాంతో చంద్రశేఖర్ రావు ఉద్యమాన్ని ఉధృతం చేయపూనుకున్నారు. అందుకు జెఏసీలను నెలకొల్పి మారుమూల ప్రాంతాలకు ఉద్యమాన్ని తీసుకుపోగలిగారు. ఊరూరా ధూంధాం కార్యక్రమాలు స్వచ్ఛందంగా జరిగేవి. ఒక వైపు ఉద్యమాలు మరోవైపు రాజకీయ వ్యూహాలు ఏది ఏమైనా ఉద్యమాన్ని సజీవంగా ఉంచగలిగారు. ఇందులో భాగంగా కెసిఆర్ ఎన్నో అవమానాలు, అవహేళనలు, దిక్కారాలు, చీత్కారాలు, ప్రతిబంధకాలు, ప్రతిఘటనలు, అయినా వాటిని అనుభవిస్తూ తెలంగాణ ప్రజల మనసుల్లో టిఆర్ఎస్ పార్టీని నిలిపారు. అన్ని పార్టీలకు ఈ విషయం అవగతమైంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం తప్పనిసరై ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించి ఇచ్చింది. టిఆర్ఎస్ పార్టీ 13సంవత్సరాల పోరాటం సఫలీకృతమైంది. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కల సాకారమైంది.

కొత్త రాష్ట్రంలో 2014 సార్వత్రిక ఎన్నికలు ప్రకటించడంతో టిఆర్ఎస్ పార్టీ స్వంతంగా ఎన్నికల బరిలో నిలబడింది. కెసిఆర్ ఒకే ఒక్కడుగా తెలంగాణ అంతటా తానై రోజుకు 10,12 వరకు బహిరంగ సమావేశాల్లో పాల్గొంటూ తెలంగాణ పది జిల్లాలు రెండుసార్లు చుట్టి వచ్చారు.మొత్తం పైన కెసిఆర్ కృషి ఫలితంగా టిఆర్ఎస్ విజయ ఢంకా మ్రోగించింది. ఇందులో కెసిఆర్ మెదక్ ఎంపిగా, గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచారు. తమ గెలుపుకు కెసిఆరే కారణమైనందుకు ఎమ్మెల్యేలంతా వారినే సభానాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

2018లో రాష్ట్ర గవర్నర్‌చే తెలంగాణ ముఖ్యమంత్రిగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బంగారు తెలంగాణ కొరకు సుపరిపాలన అందిస్తారని ఆశిస్తున్న 'వెలమ వైజయంతి' ముమ్ముందు వీరు విజయ పథంలో నడుస్తూ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అందుకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నది.



## శ్రీ కల్వకుంట్ల తారక రామారావు

సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గం నుండి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు శాసన సభ్యుడిగా విజయం పొందడం ఇది మూడవ పర్యాయం. 1976 జులై 24న జన్మించిన వీరు నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తి చేసి ఎమ్ఎస్‌సి పూనె యూనివర్శిటీలో చేశారు. ఆ తర్వాత ఎమ్‌బిఏ

చేసి అమెరికాలో ప్రాజెక్ట్ మేనేజర్గా ఐఎన్టిటిఆర్ఏ అనే కంపెనీలో రీజనల్ సేల్స్ డైరెక్టర్గా పని చేశారు. ఆ తర్వాత ఇండియాకి వచ్చి టిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలలో తమవంతు కృషినందిస్తూ పార్టీకి అండదండలుగా నిలిచారు. 2009లో సిరిసిల్లా నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థిగా మొదటిసారి గెలిచారు. ఆ తర్వాత జరిగిన ఉపఎన్నికల్లో కూడా ఘన విజయం సాధించారు. 2014 సార్వత్రిక ఎన్నికలలో అదే సిరిసిల్లా నియోజక వర్గం నుండి నిలబడి ఘన విజయం సాధించారు. శ్రీ తారక రామారావు సతీమణి శ్రీమతి శైలిమ. వీరికి ఇద్దరు సంతానం హిమాన్ష్, అలేఖ్య.

శ్రీ తారక రామారావుకు ఎప్పుడూ ప్రజాసేవ చేయాలన్న తపన మెండు. తన తండ్రి స్థాపించిన పార్టీ చిరస్థాయిగా అభివృద్ధి చెంది జనం మదిలో మంచి స్థానం సంపాదించుకునేలా ఓ ఒరవడితో ముందుకు సాగాలన్న గట్టి తలంపు గల శ్రీ తారక రామారావు 2014 జూన్ 2న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

2018 ముందస్తు శాసనసభ ఎన్నికల ప్రచార పర్వంలో శ్రీ కెటిఆర్ క్రియాశీలక పాత్ర పోషించారు. గతంలో జిహెచ్ఎంసి ఎన్నికల్లోనూ ప్రచార బాధ్యతలను భూజాన వేసుకొని బల్దియాపై గులాబి జెండను ఎగురవేశారు. తిరిగి 2018లో సిరిసిల్ల నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా అఖండ విజయం సాధించారు.

ఐటిని అభివృద్ధిపరచాలన్న వారి ఆశయం ఫలించి వారు మన సమాజానికి కూడా ఉపయోగకారిగా నిలువాలని, మున్ముందు మరిన్ని విజయాలు సాధించాలని 'ఐవా' కార్యవర్గం, 'వెలమ వైజయంతి' ఆకాంక్షిస్తుంది.



## శ్రీ తన్నీరు హరీష్ రావు

తన్నీరు హరీష్రావు సిద్ధిపేట నియోజక వర్గంలో అజాత శత్రువు. ఎవరు అవసరార్థం వచ్చినా తనకు చేతనైన సాయం అందించుతారు. కెసిఆర్ సిద్ధిపేట ఎమ్మెల్యే, కరీంనగర్ ఎంపిగా రెండుచోట్ల విజయ దుంధుభి మ్రోగించి సిద్ధిపేట ఎమ్మెల్యే స్థానాన్ని వదులుకున్న సందర్భంలో శ్రీ హరీష్ రావు సిద్ధిపేట నుండి పోటీ చేశారు. అప్పుడు వారి వయస్సు 32 సంవత్సరాలు. ఆ పోటీ నుండి శ్రీ హరీష్ రావు విజయం ఇప్పటి వరకు అప్రతిహతంగా సాగుతూ వస్తున్నది. రాష్ట్రంలో కెల్లా అధిక ఓట్లు తన నియోజకవర్గం నుండి సంపాదిస్తూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ వస్తున్నారు. వీరు 3-6-1972లో జన్మించారు. వీరు పాలిటెక్నిక్ తర్వాత డిగ్రీ పూర్తి చేశారు. వీరి తల్లిదండ్రులు గౌరవనీయులు లక్ష్మీబాయి, సత్యనారాయణ రావులు. శ్రీ హరీష్రావు ధర్మపత్ని శ్రీమతి శ్రీనిత. ఈ దంపతులకు ఓ కుమారుడు చిరంజీవి ఆర్తి శ్రీమాన్. ఓ కుమార్తె వైష్ణవి. శ్రీ హరీష్ రావు కొద్ది రోజులు యువజన శాఖ మంత్రి పదవి చేపట్టి యువజనుల సమస్యలను పరిష్కరించారు. నియోజకవర్గ ప్రజలకు మార్గదర్శకంగా, ఆశాదీపంగా, సమస్యలను పరిష్కరించే వ్యక్తిగా అందరి మన్ననలను పొందుతూ, తన పార్టీ కార్యకలాపాలపై ఓ దృష్టి ఉంచుతూ ఎప్పుడూ ఏ సమస్యలు వచ్చినా పరిష్కరిస్తూ, శాసనసభలో విషయాలను వివరంగా వివరిస్తూ అందరి అభిమానం చురగొంటూ ప్రగతిపథాన పయనిస్తున్న శ్రీ హరీష్ రావు అభినందనీయులు. వీరు మన వెలమ జాతికి, వెలమ కీర్తికి, వెలమల మంచితనానికి మచ్చుతునకగా వ్యవహరిస్తూ వస్తున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికలలో కూడా అందరికంటే అధికంగా 93354 ఓట్ల మెజారిటీ సంపాదించి తన విజయ బావుటా ఎగురవేశారు. 2014లో జూన్ 2వ తేదీన నీటి పారుదల, శాసన సభా వ్యవహారాల శాఖల మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

భారీనీటిపారుదల శాఖామంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మిషన్ కాకతీయ పథకం ద్వారా దాదాపు 45 వేల చెరువు కుంటలకు జలకళ తెచ్చారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్లా నీరు ఇవ్వాలన్నది వారి సంకల్పం. వీటితో పాటు కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని కోరుతూనే ఉన్నారు. ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధియే లక్ష్యంగా గత నాలుగున్నరేళ్ళ కాలం నుండి శ్రీ తన్నీరు హరీష్ రావు శ్రమిస్తున్నారు.

తిరిగి 2018లో 6వసారి దేశంలోనే అత్యధిక మెజార్టీతో సిద్ధిపేట నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా విజయం సాధించారు.



# శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు

'దయన్న' పరిచయం అక్కర్లేని నేత, జనహృదయ నేతగా... ఓటమి ఎరుగని ప్రజానాయకుడిగా పేరుంది. పార్టీ ఏదైనా.. ప్రాంతం ఎక్కడైనా పోటీ చేస్తే గెలుపే వరిస్తోంది. ఆయనే ఎర్రబెల్లి దయాకర్ రావు. ఎంఎల్ఏగా ఆరోసారి గెలిచి డబుల్ హ్యాట్రిక్ సాధించారు. టిఆర్ ఎస్ నుండి మొదటిసారి పోటీచేసి పాలకుర్తి నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొందారు.

వీరు వరంగల్ జిల్లా మేతకరాజు పల్లి గ్రామస్థులు. వీరి తల్లిదండ్రులు శ్రీమతి ఆదిలక్ష్మి, జగన్నాథ రావులు. బి.కామ్ వరకు చదివిన శ్రీ దయాకర్ రావు కరీంనగర్ జిల్లా జొన్నల మాల్యాల గ్రామానికి చెందిన కీ॥శే॥ మురళీధర్ రావు సావిత్రి దంపతుల చిన్న కుమార్తె శ్రీమతి ఉషారాణిని వివాహ మాడినారు. ఈ దంపతులకు ఒక కుమార్తె శ్రీమతి ప్రతిమ వీరి భర్త శ్రీ మదన్‌మోహన్ రావు. శ్రీ దయాకర్ రావు కుమారుడు శ్రీ ప్రేమ్ చందర్‌రావు ఇంజనీరింగ్ చేసి అమెరికా లో ఉద్యోగం చేస్తున్నారు. వీరి శ్రీమతి మన సంఘ మాజీ ఉపాధ్యక్షులు శ్రీ జువ్వాడి దేవీప్రసాద్ కుమార్తె శ్రీమతి మహతి.

1982 లో ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో క్రియాశీల కార్యకర్తగా చేరారు. 1987లో సొసైటీ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికై వరంగల్ బ్యాంక్ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. 1994లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా తొలిసారిగా గెలుపొందారు. అనతికాలంలోనే నియోజకవర్గంలో 50 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎన్నో సమస్యలను శ్రీ దయాకర్ రావు పరిష్కరించారు. 1997లో తెలుగు దేశం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జిల్లా తెలుగు దేశం పార్టీ ఉత్తమ అధ్యక్షునిగా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పురస్కారాన్నందుకున్నారు. 1998లో పార్టీ ప్రతిష్ట పెంచే కమిటీ కన్వీనర్‌గా నియామకమయ్యారు. 1999లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండవసారి 11,584 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అదే సంవత్సరం రెండవసారి జిల్లా తెలుగు దేశం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంవత్సరంలోనే శాసనసభ మొదటి సమావేశంలోనే ప్రభుత్వ విప్‌గా పని చేశారు. 2000 సంవత్సరంలో వరంగల్లో జరిగిన మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో మిత్రపక్షమైన బిజెపి మేయర్ అభ్యర్థిని ప్రత్యక్ష ఎన్నికల ద్వారా గెలిపించడంలో ఎంతో కృషి చేశారు. 2001లో వరుసగా మూడవసారి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే యేడు విశాఖపట్నంలో జరిగిన మహానాడులో రాష్ట్రంలో కెల్లా ఉత్తమ జిల్లా అధ్యక్షునిగా ప్రశంసలు అందుకున్నారు. 2003లో జిల్లా పార్టీ అడ్హాక్ కమిటీ కన్వీనర్‌గా 4వసారి ఎన్నికైనారు. ఇదే సంవత్సరంలో రాష్ట్రంలో సాధారణ సభ్యత్వ నమోదు రెండవ స్థానం రావడానికి విశేష కృషి చేశారు.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు తన తండ్రి స్వర్గీయ జగన్నాథరావు పేర చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించి నాలుగు మండల కేంద్రాలలో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించి 61 వేల మందికి వైద్య సేవలు అందించారు. 2004లో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి వరుసగా మూడవ సారి ఎమ్మెల్యేగా 25 వేల మెజార్టీతో గెలుపొందారు. 2005లో పొలిట్‌బ్యూరో సభ్యునిగా నియామకం, 2007లో వరుసగా రెండవసారి పొలిట్‌బ్యూరో సభ్యునిగా నియామకమయ్యారు. ఇదే ఏటా బాబ్లీ సహా 11 అక్రమ ప్రాజెక్టులు నిర్మాణాలకు వ్యతిరేకంగా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా లేఖను స్పీకర్‌కు అందించారు. 2008లో వరంగల్ పార్లమెంట్ ఉప ఎన్నికలలో పార్లమెంట్ సభ్యుడిగా ఘన విజయం సాధించారు. ఇదే సంవత్సరంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద ప్రజల సామాజిక ఆర్థిక అభివృద్ధికి విశేష కృషిచేశారు. 2009లో డీలిమిటేషన్‌లో భాగంగా వరుసగా నాలుగోసారి పాలకుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ నియోజకవర్గంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 65 మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి పేద ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించారు. అనంతరం 2014లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఐదవసారి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. అనంతరం 2018 జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలబడి ప్రత్యర్థిపై 54 వేల పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీతో ఆరవసారి విజయ బావుటా ఎగురవేసి డబుల్ హ్యాట్రిక్ సాదించారు.



## శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

శ్రీ కలువకుంట్ల విద్యాసాగర్ రావు టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి ఎమ్మెల్యేగా విజయ దుంధుభి మ్రోగించారు. 2009లో కూడా విజయలక్ష్మి వీరినే వరించింది. హేమాహేమీలకు తన పని తనాన్ని నియోజకవర్గంలో తన పరపతిని, పట్టును, ప్రజలకు తనపై ఉన్న విశ్వాసాన్ని ఋజువు చేసుకున్నారు. ప్రజాసేవ చేయాలన్న పట్టుదల, నాయకత్వ లక్షణాలు గల వీరు జిల్లా పరిషత్తు ఫ్లోర్ లీడర్‌గా, కరీంనగర్ ఆర్‌టిసి జోనల్ ఛైర్మెన్‌గా అందరికీ అభిమాన పాత్రుడైనారు. 2008లో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరిన శ్రీ విద్యాసాగర్ రావు 2009లో సాధారణ ఎన్నికలలో మహా కూటమి తరపున తెలంగాణ రాష్ట్ర సమితి ద్వారా పోటీచేసి గెలుపొందారు. ప్రజలతో వీరికున్న సంబంధం ప్రజల సమస్యల ఎడల వీరు తీసుకుంటున్న బాధ్యత అంకితభావం వీరిని 2014న జరిగిన ఎన్నికలలో కీర్తి కిరీటము వరించి మరలా ఎమ్మెల్యేగా విజయం పొందారు.

శ్రీ విద్యాసాగర్ రావు శ్రీమతి సరోజ. ఈ దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఇద్దరూ ఉన్నత విద్యావంతులే. కుమారుడు డా॥ సంజయ్ ఆర్థోపెడిక్ సర్జన్‌గా పనిచేస్తున్నారు. వీరి శ్రీమతి శ్రీ దీప్తి ఇంజనీరింగ్ చేశారు. శ్రీ విద్యాసాగర్ రావు కుమార్తె డా॥సుమతి ఎమ్‌డి గైనకాలజీ చేశారు. వీరి శ్రీవారు డా॥ రాఘవ రావు ఆర్థోపెడిక్ సర్జన్. ఈ ఇద్దరు డాక్టర్ దంపతులు అమెరికాలో స్థిరపడినారు.

తిరిగి 2018 ముందస్థు శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గం నుండి శాసన సభ్యులుగా విజయ బావుటా ఎగురవేసిన శ్రీ కల్వకుంట్ల విద్యసాగర్ రావుకు ఐవా కార్యవర్గం అభినందనలు తెలుపుతుంది.



## శ్రీ మాధవరం కృష్ణా రావు

రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లిలో శ్రీ మాధవరం నారాయణ రావు, శ్రీమతి సక్కుబాయి దంపతులకు 1967 ఫిబ్రవరి 19న జన్మించిన శ్రీ మాధవరం కృష్ణారావు శామీర్‌పేట మండల కేంద్రానికి సమీపంలోని సింగాయిపల్లికి చెందిన లక్ష్మిబాయిని వివాహమాడారు. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు సందీప్ ఇంజనీరింగ్ చేశారు. కూతురుకు అల్వాల్ వాస్తవ్యులు శ్రీ పొన్నాల రత్నాకర్‌రావు కుమారుడు విదుత్ రావుతో వివాహమైనది.

సెకండరీ విద్య పూర్తిచేసిన శ్రీ మాధవరం కృష్ణారావు 1983లో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి క్రియాశీల రాజకీయాలలో తనదైన ముద్ర వేశారు. సీమాంధ్రులు అధికంగా ఉన్న కూకట్‌పల్లి ప్రాంతంలో ప్రాంతీయ విభేదాలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకొనిపోతూ ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకొన్నారు. మితభాషి, సౌమ్యుడు, నిజాయితీగా ప్రజాసేవకు అంకితమైన శ్రీ మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి జిహెచ్ఎంసి వైస్ ఛైర్మెన్‌గా పనిచేశారు. 46 ఏళ్ళ వయస్సులో 2014లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కూకట్‌పల్లి నుండి పోటీచేసి శాసనసభకు ఎన్నికయ్యారు.

తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేస్తున్న అభివృద్ధి, అమలు పరిచిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 2015 మే 30న టిడిపికి రాజీనామా చేసి టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకొన్నారు. ఐవా మాజీ అధ్యక్షులు స్వర్గీయ వద్దేపల్లి నర్సింగ రావుకు సన్నిహిత సహచరుడైన వీరు అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో నడుపబడుతున్న విఎన్ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోం నిర్వహణకు తన సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు.

2018లో టిఆర్ఎస్ అభ్యర్థిగా ముందస్తు శాసనసభ ఎన్నికలలో పోటీ చేసి అఖండ విజయం సాధించారు. 'ఐవా' చేపట్టిన వివిధ కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ 'ఐవా' పురోభివృద్ధికి సహకరిస్తున్నారు. వీరి విజయం పట్ల 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి హర్షం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో వీరు రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదిగి ఉన్నత పదవులను చేపట్టాలని 'ఐవా' ఆకాంక్షిస్తుంది.



## శ్రీ నడిపెల్లి దివాకర్ రావు

ఆదిలాబాద్ జిల్లా పాత మంచిర్యాలకు చెందిన శ్రీమతి రమాదేవి శ్రీ లక్ష్మణ రావు దంపతుల కుమారుడు శ్రీ నడిపల్లి దివాకర్ రావు. గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ మంచిర్యాలలో డిగ్రీ పూర్తి చేశారు. మొదటి నుండి వీరు ప్రజాసేవకై పరితపించేవారు. 15-8-1952 స్వాతంత్ర్య దినోత్సవం నాడు జన్మించిన శ్రీ దివాకర్ రావుకు దేశభక్తి మెండు. వీరి శ్రీమతి రాజకుమారి. ఈ దంపతులకు ఇద్దరు సంతానం పెద్దబాబు వివాహితుడు వీరి పేరు శ్రీ రంజిత్ కుమార్ వీరికి ఇద్దరు కుమారులు శీతల్, సాయి. శ్రీ దివాకర్ రావు రెండవ కుమారుడు శ్రీ విజిత్ వీరికి ఒక కుమారుడు నిర్వాణ్.

1999లో లక్షెట్టిపేట నియోజకవర్గం నుండి గెలుపొందారు. 2014లో టిఆర్ ఎస్ పార్టీ నుండి ఎన్నికలలో నిలబడి గెలిచారు. 'సింపుల్ లివింగ్ హై థింకిం గ్'కు మారుపేరు శ్రీ దివాకర్ రావు. మృధు భాషి, ఎప్పుడు నియోజకవర్గ ప్రజల ప్రయోజనాలకై పరితపించే శ్రీ దివాకర్ రావు మంచి స్నేహశీలి. మంచిర్యాల పట్టణం ఒక అపురూప పట్టణం. ఎందరో మనవారు వివిధ జిల్లాల నుండి వచ్చి అక్కడే ఉండి పోయారు. మంచిర్యాల వ్యాపార పట్టణం. అలాంటి ప్రదేశంలో మన శ్రీ దివాకర్ రావు మంచితనంతో నెగ్గుకు వస్తున్నారు. వీరికి మనవారంటే మక్కువ ఎక్కువ.

తిరిగి 2018 ముందస్తు శాసన సభ ఎన్నికల్లో మంచిర్యాల నియోజక వర్గం నుండి శాసన సభ్యులుగా విజయ బావుటా ఎగురవేసిన శ్రీ నడిపెల్లి దివాకర్ రావుకు ఐవా కార్యవర్గం అభినందనలు తెలుపుతుంది. రాబోయే కాలంలో వారు తమ నియోజకవర్గంతో పాటు మన సమాజానికి ఇతోధికంగా సహాయకారులుగా ఉండాలని 'వెలమ వైజయంతి' ఆకాంక్ష.



## శ్రీ చెన్నమనేని రమేష్ బాబు

కరీంనగర్ జిల్లా వేములవాడ దగ్గర లోనున్న మారుపాక గ్రామస్తులు శ్రీ చెన్నమనేని వారు. శ్రీ రమేష్‌బాబు నాన్న గారు సుదీర్ఘకాలం కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి పలు పర్యాయాలు వేములవాడ శాసనసభకు ఎన్నికై అసెంబ్లీలో తన వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో ఉత్తమ ఎమ్మెల్యేగా వెలుగొందారు.

శ్రీ రమేష్‌బాబు విద్యనభ్యసించుటకై జర్మనీ దేశము వెళ్ళి అక్కడి అమ్మాయినే పెళ్ళి చేసు కొని అక్కడ ప్రజోపయోగకరమైన పనులు చేపట్టి జర్మనీవాసుల ప్రేమకు పాత్రుడై ఆ దేశంనుండి నిధులు తెచ్చి తన ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి పనులకు కారణభూతుడైన మహామేధావి. కాకతాళీయంగా 2009లో కొత్తగా ఏర్పడిన వేములవాడ నియోజకవర్గం నుండి పోటీచేసి తెలుగుదేశం శాసన సభ్యుడిగా ఎన్నికైనారు. ఆ తర్వాత 2014 ఏప్రిల్ 30న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అదే నియోజకవర్గం నుండి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

తిరిగి 2018 ముందస్తు శాసన సభ ఎన్నికల్లో వేములవాడ నియోజక వర్గం నుండి శాసన సభ్యులుగా విజయ బావుటా ఎగురవేసిన శ్రీ చెన్నమనేని రమేష్ బాబుకు ఐవా కార్యవర్గం అభినందనలు తెలుపుతుంది.



## డా॥ మాకునూరు సంజయ్ కుమార్

2018 డిసెంబర్‌లో జరిగిన శాసన సభ ముందస్తు ఎన్నికలలో జగిత్యాల నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంఛార్జీ డా॥ మకునూరు సంజయ్ కుమార్ టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి తన సమీప ప్రత్యర్థి పై ఘన విజయం సాధించారు.

శ్రీ సంజయ్‌కుమార్ 1962 జులై 6న జగిత్యాల మండల పరిధిలోని అంతర్గాం గ్రామంలో శ్రీ హన్మంత రావు శ్రీమతి వత్సల దంపతులకు జన్మించారు. 1993 నుండి వైద్యవృత్తిలో స్థిరపడిన డా॥ మకునూరు సంజయ్ కుమార్ ఇప్పటి వరకు పదివేల ఉచిత ఆపరేషన్లు చేసి జగిత్యాల

ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకొన్నారు. జగిత్యాల నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధాలున్నాయి. టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, ప్రభుత్వానికి మధ్య సంధానకర్తగా పార్టీ క్యాడర్‌పై గట్టి పట్టు సాధించుకొన్నారు. 2014లో తొలిసారి శాసన సభకు పోటీచేసే అవకాశాన్ని టిఆర్ఎస్ పార్టీ కల్పించినా స్వల్పతేడాతో ఓటమి పాలయ్యారు. 2014 నుండి నియోజకవర్గ ఇంఛార్జీగా కొనసాగుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళారు. 1989లో శ్రీమతి రాధికతో వారి వివాహం జరిగింది. డా॥ సంజయ్ కుమార్‌కు ఒక కూతురు హార్ధిక, సోదరుడు సందీప్, సోదరి రజితలున్నారు.

కూతురు హార్ధికకు రాజీవ్‌తో వివాహమైనది. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి దాదాపు 60 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిన డా॥ మకునూరు సంజయ్ కుమార్‌ను 'ఐవా' కార్యవర్గంతో పాటు 'వెలమ వైజయంతి' అభినందిస్తుంది.



# మైనంపల్లి హన్మంత రావు

హైదరాబాద్‌లో శ్రీ కిషన్‌రావు శ్రీమతి సరోజినీ దేవి దంపతులకు 1966 జనవరి 10న జన్మించిన శ్రీ మైనంపల్లి హన్మంత రావు బొల్లారంలోని వెలేరియన్ గ్రామర్ స్కూల్‌లో విద్యనభ్యసించారు. అమెరికాలోని అల్బమా విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేశారు.

క్రియాశీల రాజకీయాలలో ప్రవేశించిన వీరు తొలుత 2004 నుండి 2013 వరకు మెదక్ జిల్లా టిడిపి అధ్యక్షునిగా పనిచేశారు. 2014లో మల్కాజిగిరి లోకసభ నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేశారు. అంతకుముందు వీరు 2008లో రామాయంపేట నియోజకవర్గం, 2009లో మెదక్ నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు.

2017లో మార్చి 5న శాసన సభ్యుల కోటా నుండి శాసన మండలికి ఎన్నికయ్యారు. 2018లో జరిగిన ముందస్తు ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థిగా మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీచేసి 74 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. శాసనసభకు ఎన్నిక కాగానే 2018 డిసెంబర్ 12న శాసన మండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు.

2014లో గ్రేటర్ హైదరాబాద్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా పని చేశారు. 2016లో టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.

వీరికి సహధర్మచారిణి శ్రీమతి మైనంపల్లి వాణి, కుమారులు రోహిత్, శశాంక్‌లున్నారు. శ్రీ హన్మంత రావు ఘన విజయం పట్ల 'ఐవా' కార్యవర్గం శుభాభినందనలు తెలిపింది. ●







## దేశంలో గుణాత్మక మార్పు కోసం...

# తూర్పు దిశగా తొలి అడుగు



**పద్మనాయక వెలమలు పౌరుషం, పోరాట పటిమ, దానగుణం, దయాగుణానికి ప్రతీకలు. చేయి విదిల్చడమే తప్ప చేయిచాపని జాతి వెలమ జాతి. తాండ్ర పాపారాయుడు, పల్నాటి బ్రహ్మనాయుడు వారసత్వాన్ని పుణికి పుచ్చుకొన్న వెలమ సామాజిక వర్గం నుండి తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన స్వర్గీయ జలగం వెంగళ రావు రాష్ట్ర ప్రగతి పై చెరగని ముద్ర వేయగా, ఓటమెరుగని ధీరుడు, మడమ తిప్పని పోరాట యోధుడు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక తెలంగాణ సాధన కొరకు 13 ఏళ్ళు సుధీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టారు. భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావానికి కారకులై నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. 2014 సమైక్య రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికలు, 2018 ముందస్తు ఎన్నికలలో తన సత్తా చాటిన శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు భవిష్యత్‌లో జాతీయ రాజకీయాలను ప్రభావితం చేయగలరన్నది నిర్వివాదాంశం.**

**రెండవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ ముద్దుబిడ్డ, పోరు తల్లి పులి బిడ్డను అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం అభినందిస్తున్నది.**

తెలంగాణ రాష్ర ఆవిర్భావం తర్వాత శాసనసభకు మలిదశ జరిగిన ముందస్తు ఎన్నికలలో శ్రీ కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర సమితి చారిత్రక విజయాన్ని సాధించింది. 119 అసెంబ్లీ స్థానాలకు 88 స్థానాలను కైవసం చేసుకొన్న టిఆర్ఎస్ ఈ విజయాన్ని ప్రజావిజయంగా అభివర్ణించింది. గత నాలుగున్నరేళ్ళ కాలంలో సాగునీటి, తాగునీటి, విద్యుత్, ఐటి రంగాలలో సాధించిన పురోగతి, తాడిత, పీడిత, బలహీన, బడుగు వర్గాలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు అన్నదాతను అక్కున చేర్చుకొన్న కెసిఆర్ ప్రజాహిత పరిపాలనకు ప్రజలు రెండవసారి ఆమోదముద్ర వేశారు. ప్రతిపక్షాలకు చెందిన నాయకులు తెరాస ఓటమి కోసం ఎంత ప్రచారం చేసినా ఒకే ఒక్కడు అన్ని తానై పార్టీని ఏక తాటిపై నడిపించటమే కాకుండా రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు, వివిధ ప్రచార సాధనాల సర్వేలను తారుమారు చేస్తూ తెరాసకు అఖండ విజయాన్ని చేకూర్చి పెట్టారు. తండ్రికి తగ్గ తనయుడు శ్రీ కెటిఆర్, మేనల్లుడు శ్రీ తన్నీరు హరీష్ రావులు తెరాస అభ్యర్థుల విజయానికి కాలుకు బట్ట కట్టకుండా తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జనం గుండెల్లో చెరగని ముద్ర వేసిన శ్రీ కెసిఆర్ నాయకత్వానికే తెలంగాణ ప్రజలు బాసటగా నిలవటం విశేషం.

తెలంగాణ సారథిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన





వెంటనే శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలకు ప్రత్యామ్నాయంగా ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు దిశగా పావులు కదిపారు. తనదైన వ్యూహంతో దేశంలో గుణాత్మక మార్పుకు శ్రీకారం చుట్టాలనే తపనతో తూర్పు దిశగా తొలి అడుగు వేశారు. విశాఖ పట్నంలోని శారదాపీఠం అధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందస్వాముల వారిని దర్శించి వారి ఆశీర్వచనం పొందారు. అనంతరం ఒడిస్సా ముఖ్యమంత్రి శ్రీ నవీన్ పట్నాయక్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీలతో సమావేశమై ఫెడరల్ ఫ్రంట్ ఆవశ్యకతను వివరించారు.

### ప్రజల మదిలో నిలిచిన ఎన్నికల ప్రణాళిక:

2018 ముందస్తు ఎన్నికలలో తెరాసను విజయపథం వైపు నడిపించడానికి ఆ పార్టీ రూపొందించిన ఎన్నికల ప్రణాళికే ముఖ్య కారణం. ఉద్యోగస్తుల పదవీ విరమణ వయస్సును 3 ఏళ్ళు పొడిగించడంతో పాటు ఉద్యోగ నియామకాల వయోపరిమితిని కూడా మూడేళ్ళు పొడిగించడం, రైతాంగానికి పెట్టుబడి సాయంగా ఇచ్చే 8వేల రూపాయలను 10వేల రూపాయలకు పెంచడం, 1లక్ష రూపాయల వరకు పంట రుణాలను మాఫీ చేయడం, గ్రామీణ ప్రాంతాలలో స్వంత నివేశ స్థలం ఉంటే డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మాణానికి 5 లక్షల నుండి 6 లక్షల వరకు ప్రభుత్వ పరంగా ఆర్థిక చేయూతనందించే అంశాలు ఓటర్లను తీవ్రంగా ప్రభావితం చేశాయన్నది నిర్వివాదాంశం. టిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళిక పట్ల సంపూర్ణ విశ్వాసంతోనే ఓటర్లు తెరాస అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును అక్కున చేర్చుకున్నారు.

తెలంగాణ జెండా, ఎజెండా, ఫిలాసఫీ అదే శ్వాస ఆ జెండాలోంచి పుట్టుకొచ్చినదే ఇప్పటి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం. సిద్ధిపేటలో పేదింటి ఆడ బిడ్డ పెండ్లికి తల్లిదండ్రులు పడిన అవస్థ. దానిని తొలగించడానికి ఊళ్ళో షావుకార్లు ఇతర పెద్దల సహకారం తీసుకొని జరిపించిన సామూహిక వివాహాలు కళ్యాణలక్ష్మి పథకానికి స్ఫూర్తి. నంగునూరు మండలంలో ఒక వాగు పునరుద్ధరణ విశ్వరూపమే ఇప్పటి మిషన్ కాకతీయ. ఎప్పుడో 1985-1989 మధ్య కాలంలో శ్రీ కెసిఆర్ ఆలోచించి ఆచరణలో పెట్టిన తాగునీటి పథకాన్ని రాష్ట్ర వ్యాప్తం చేస్తే అదే మిషన్ భగీరథ. ఇలా ఎన్నో కార్యక్రమాలు అన్నీ క్షేత్రస్థాయి ఇబ్బందులను పరిశీలించి, పరిష్కారాలు ఆలోచించినవే సమిష్టి తత్వానికి నిలువెత్తు నిదర్శనం. శ్రీ కెసిఆర్ సిద్ధిపేటలో సలాంద్రి గ్రామం అందుకు సాక్షి.



ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు టిఆర్ఎస్ పార్టీ విజయానికి దోహదం చేశాయనడంలో సందేహం లేదు.

రాష్ట్రంలో పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసే దిశలో ఇకముందు కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ కెటిఆర్ దృష్టి సారించనున్నారు.

భావసారూప్యత కలిగిన పార్టీలతో జతకట్టి తృతీయ ప్రత్యామ్నాయం దిశగా శ్రీ కెసిఆర్ చేస్తున్న ప్రయత్నం సఫలమవుతుందనే ఆశిద్దాం. ●

## చెదరని ఆత్మ విశ్వాసం - తరగని ఉత్సాహం

# టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కెటిఆర్



అరమరికలు లేని ఆప్యాయత, కరకుదనంలేని చురుకుదనం, పటిష్ట వ్యూహాలు రూపొందించే రాజకీయ చతురత, ఆంగ్ల, హిందీ, ఉర్దూ భాషలలో అనర్గళంగా మాట్లాడే వాక్చాతుర్యం అన్నింటికి మించి చెదరని ఆత్మవిశ్వాసం ఈ లక్షణాలన్నీ పుణికిపుచ్చుకొన్న యువ నాయకుడు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు. 2006లో ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో చేరి తెలంగాణ ఉద్యమ సారథి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు బాసటగా నిలిచారు. ఉద్యమ సందర్భంగా రాజకీయ, పోరాటపటిమ మెళకువలు నేర్చుకొన్నారు. గత నాలుగున్నరేళ్ళ కాలంలో ఐ.టి. పురపాలక జౌళీ, ఎన్ఆర్ఐ ఎఫేర్స్ మంత్రిగా సత్తాచాటిన శ్రీ కెటిఆర్ జిహెచ్ఎంసి ఎన్నికలలో తనదైన వ్యూహంతో బల్దియా పై గులాబి జెండాను రెపరెపలాడించారు. తన రాజకీయ యుక్తి, టిఆర్ఎస్ శక్తిని జోడించి తరగని ఉత్సాహంతో 2018 అసెంబ్లీ ముందస్తు ఎన్నికల్లో టిఆర్ఎస్ అఖండ విజయాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషించారు. ఇందుకు నజరానాగా టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని దక్కించుకొన్నారు. శ్రీ కల్వకుంట్ల తారక రామారావు రాజకీయ ప్రస్థానంపై సంక్షిప్త సమాచారం మీకోసం...

సిద్దిపేట జిల్లా చింతమడక గ్రామంలో శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, శ్రీమతి శోభారావు దంపతులకు 1976 జులై 24న జన్మించిన శ్రీ కల్వకుంట్ల తారక రామారావు రెండేళ్ళపాటు కరీంనగర్‌లో విద్యనభ్యసించారు. అనంతరం హైదరాబాద్‌లో పాఠశాల విద్య పూర్తి చేశారు. గుంటూరు విజ్ఞాన్ కళాశాల నుండి ఇంటర్మీడియెట్ పూర్తి చేసి మెడికల్ ఎంట్రెన్స్ వ్రాశారు. కర్నాటకలోని ఒక మెడికల్ కళాశాలలో సీటు వచ్చినప్పటికి వైద్యవిద్యపట్ల అంతగా ఆసక్తి లేని శ్రీ కెటిఆర్ నిజాం కళాశాల నుండి మైక్రోబయాలజీలో డిగ్రీ పూర్తి చేశారు. మహారాష్ట్రలోని పూణె విశ్వవిద్యాలయం నుండి బయోటెక్నాలజీలో ఎమ్మెస్సీ పూర్తిచేశారు. అమెరికాలోని న్యూయార్క్ సిటి విశ్వవిద్యాలయం నుండి మేనేజ్‌మెంట్ కామర్స్‌లో ఎంబిఏ పట్టా పుచ్చుకున్నారు. ఆ తర్వాత అమెరికాలో ఇంట్రా సంస్థ ప్రాజెక్టు మేనేజర్‌గా దాదాపు ఐదేళ్ళు పనిచేశారు. 2006లో ఉద్యోగానికి రాజీనామాచేసి తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో తండ్రికి తోడుగా నిలిచారు.

2009లో మొట్టమొదటిసారి సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యారు. 2010 లోను 2014లోను సిరిసిల్ల అసెంబ్లీ





నియోజకవర్గం నుండి శాసన సభకు ఎన్నికైన శ్రీ కె.టి. రామారావు టిఆర్ఎస్ తొలి ప్రభుత్వంలో మొదటగా పంచాయతీరాజ్ శాఖామంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తరువాత ఐటి పుర పాలక, ఎన్నారై ఎఫైర్స్ జౌళీ శాఖా మంత్రిగా సమర్థవంతమైన బాధ్యతలు నిర్వర్తించారు.

ఐటి పురోగతి: 2014లో దుబాయ్‌కి చెందిన లులు గ్రూప్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. దుబాయిలో పర్యటించిన శ్రీ కెటిఆర్ అక్కడి 20 వేల మంది తెలంగాణ కార్మికులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. మే 2015న ఐటి శాఖకు చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధి వర్గంతో రెండు వారాల పర్యటన కోసం అమెరికా వెళ్ళారు. దీని ప్రధాన ఉద్దేశం తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం మొదటిది కాగా అక్కడి ప్రతిష్ఠాత్మక కంపెనీల భాగస్వామ్యాన్ని ఆశించే ప్రక్రియ రెండవది. ఈ సందర్భంగా శ్రీ కెటిఆర్ ప్రతిష్ఠాత్మక 30 కంపెనీలతో చర్చించారు. ఇందులో జాన్ చాంబర్స్ ఆఫ్ సిస్కో, మార్క్ హార్డ్ ఆఫ్ ఒరాకిల్‌లున్నాయి. మైక్రోసాఫ్ట్ సిఇఓ సత్య నాదెళ్ళ అమెజాన్ ఎగ్జిక్యూటివ్‌ల తోను వీరు సమావేశమై తెలంగాణ నూతన పారిశ్రామిక విధానంపై చర్చించారు. సీటెల్‌లో ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు.

హైదరాబాద్‌ను గ్లోబల్ సిటిగా మార్చాలన్నది శ్రీ కెటిఆర్ సంకల్పం. ఇందుకు తగ్గరీతిలో వారు వివిధ దేశాలలో పర్యటించారు. తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలలోను ఐటి హబ్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఐటి రంగంలో విప్లవాత్మక ప్రగతి సాధించాలన్నదే ధ్యేయంగా ముందడుగు వేశారు. గూగుల్ సంస్థ హైదరాబాద్ కేంద్రంగా మరింత విస్తరించేందుకు వేయికోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది.

అమెజాన్ సంస్థ తెలంగాణలో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు ముందుకు వచ్చేలా శ్రీ కెటిఆర్ ఒప్పించ గలిగారు. ఇందుకు సంబంధించి అమెజాన్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకొంది. ఊబర్ సంస్థ హైదరాబాద్‌లో 50 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం విశేషం.

2015 జూన్ 4న హాంకాంగ్‌లో పర్యటించిన శ్రీ కెటిఆర్ ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ ఉత్పత్తిదారులతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వారిని ఆహ్వానించారు. ఈ దేశ పర్యటనలో భాగంగా దాదాపు 50 మంది వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు.

జూన్ 8న తైవాన్‌లో పర్యటించిన శ్రీ కెటిఆర్ ఫాక్స్‌కాన్ టెక్నాలజీస్, ఎఫ్ ఐహెచ్ మొబైల్స్, టెక్నో ఎలక్ట్రిక్ మిషనరీ కంపెనీ ప్రతినిధులను తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించారు. వీరందరికీ తెలంగాణ రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానాన్ని వివరించారు. 2015 నవంబర్ 5న 70 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 40 కోట్ల అంచనా వ్యయంతో గచ్చిబౌలిలో ఐటిహబ్‌ను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు. 2016 మార్చి 19న కేంద్ర ఐటి శాఖ





మంత్రి శ్రీ రవిశంకర్ ప్రసాద్‌ను కలిసి టి.హబ్ రెండవ దశకు వందకోట్ల రూపాయలు మంజూరి చేయాలని కోరారు. ఐటి రంగ అభివృద్ధికి 3 వేల కోట్లు అవసరమని చెప్పారు.

సింగిల్ విండో క్లియరెన్స్‌ల ద్వారా దాదాపు వెయ్యి సంస్థలకు అనుమతులు మంజూరు చేశారు. 2015 జులై ఆగష్టు మాసాల మధ్య ఈ అనుమతులిచ్చారు. 25 వేల కోట్ల పెట్టుబడులతో 70 వేల కొత్త ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడింది. నిరుద్యోగులలో వృత్తిపరమైన మెళకువలు పెంపొందించేందుకు టాస్క్‌ను ఏర్పాటు చేశారు. సైబర్ క్రైంల నియంత్రణకు సంబంధించి రెండు అవగాహన ఒప్పందాలను కుదుర్చుకున్నారు.

**పంచాయితీరాజ్ శాఖామంత్రిగా:** 2015 జనవరి 19న వివిధ శాఖలకు చెందిన 29 మంది ప్రభుత్వ ఉద్యోగులు సర్పంచ్‌ల నేతృత్వంలో పనిచేసేలా చట్టాన్ని రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. దీని వల్ల గ్రామ పంచాయితీలు బలోపేతం కాగలవన్నది శ్రీ కెటిఆర్ విశ్వాసం. తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన 150 మండలాలలో పల్లె ప్రగతి క్రింద 2020 నాటికి 642కోట్లు ఖర్చు చేయాలన్న ప్రతిపాదనలున్నట్లు ప్రకటించారు.

2015 జూన్‌లో కేంద్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీ నిహాల్ చంద్‌ను కలిసి 13వ ఆర్థిక సంఘం నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ నిధులతో మా గ్రామం, మా ప్రగతి నినాదంగా హరితహారం, డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణాలకు ఈ నిధులు ఖర్చు పెట్టవచ్చన్నది శ్రీ కెటిఆర్ ఉద్దేశం. గ్రామజ్యోతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేపట్టేందుకు కేబినెట్ సబ్ కమిటి ఏర్పాటైంది. 2015 ఆగష్టు 15న గ్రామజ్యోతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ముఖ్యంగా తాగునీటి సమస్యపరిష్కారం, ఆరోగ్యం, విద్య, విద్యుత్, సానిటేషన్, రహదారుల నిర్మాణాలకు ఈ కార్యక్రమం క్రింద నిధులు విడుదల చేసే అవకాశం లభించనుంది. తెలంగాణ పల్లె ప్రగతి, కళ్యాణ లక్ష్మి, బీమా సురక్ష, స్వయం సహాయక సంఘాలను పటిష్టం చేయడం లాంటి కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చారు. ఈ కార్యక్రమాల అమలు కోసం గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించేవారు.

**జిహెచ్‌ఎంసి ఎన్నికలలో...** జిహెచ్‌ఎంసి ఎన్నికలలో టిఆర్‌ఎస్‌ను విజేతగా నిలిపే గురుతర బాధ్యతను ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శ్రీ కెటిఆర్‌కు అప్పగించారు. నగరంలోని 150 వార్డులలో కేవలం వారం రోజుల వ్యవధిలో విస్తృతంగా పర్యటించి వంద సమావేశాలలో పాల్గొని క్యాడర్‌కు దిశానిర్దేశం చేయడమే కాకుండా టిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి ప్రజా దీవెనలను అర్థించారు. సీమాంధ్రుల విశ్వాసం చూరగొనేలా తన వాగ్ధాటితో ప్రచార పర్వంలో దూసుకెళ్ళారు. బస్తీ లీడర్లను కలుపుకొని ఉదయం 6 గంటల నుండి రాత్రి పొద్దుపోయే వరకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. శ్రీ కెటిఆర్ పడ్డ శ్రమకు తగ్గ ఫలితం దక్కింది.150 వార్డులలో 99 వార్డులను టిఆర్‌ఎస్ దక్కించుకొంది. బల్దియాపై గులాబి జెండా రెపరెపలాడటంలో శ్రీ కెటిఆర్ కృషి అనిర్వచనీయం. పురపాలక శాఖామంత్రిగా విశ్వనగరం కలల సాకారానికి విప్లవాత్మక నిర్ణయాలు గైకొన్నారు.

గత నాలుగున్నరేళ్ళ కాలంలో పరిపక్వత చెందిన నేతగా ఎదిగిన శ్రీ కెటిఆర్ 2018 ముందస్తు శాసనసభ ఎన్నికలలోను ప్రచార పర్వంలో ముఖ్య భూమిక పోషించారు. తత్ఫలితంగా వీరిని కార్య నిర్వాహక అధ్యక్ష పదవి వరించింది.

తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శ్రీ కల్వకుంట్ల తారక రామారావుకు అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం శుభాభినందనలు తెలియజేసింది. ●



## మాస్ లీడర్ - స్ట్రాంగ్ క్యాడర్ ...

# జనహృదయ నేత తన్నీరు హరీష్ రావు



పెదాలపై చెరగని చిరునవ్వు, సాటి మనిషికి సాయపడాలనే తపన, అన్ని వర్గాలను కలుపుకొని పోగల మనస్తత్వం ఆయన సొంతం. వారు కారు దిగితేనే చాలు తండోపతండాలుగా తరలివచ్చే జనం. అందరిని ఆప్యాయంగా పలుకరించి వారి యోగక్షేమాలు తెలుసుకొనే వ్యక్తిత్వం ఈ లక్షణాలన్నీ మూర్తీభవించిన జన హృదయనేత శ్రీ తన్నీరు హరీష్ రావు. చిన్న వయస్సులోనే తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో తన ఉనికిని చాటి ఉద్యమనేత టిఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీస్సులందుకున్నారు. ఓటమెరుగని ధీరుడు, మడమ తిప్పని యోధునిగా తెలంగాణ సాధన ఉద్యమంలో తనదైన ముద్ర వేసుకొన్నారు. భారీ నీటి పారుదల, మార్కెటింగ్, శాసనసభా వ్యవహారాల శాఖామంత్రిగా గత నాల్గున్నరేళ్ళ కాలంలో సమర్ధవంతమైన సేవలందించారు. 'ఐవా' కార్యక్రమాలను సైతం సహృదయంతో ప్రోత్సహించారు. మాస్ లీడర్, స్ట్రాంగ్ క్యాడర్ కలిగిన శ్రీ తన్నీరు హరీష్ రావు 2018 అసెంబ్లీకి జరిగిన ముందస్తు ఎన్నికలలో దేశ చరిత్రలోనే అరుదైన రికార్డు సాధించారు. 1 లక్షా 20 వేల 650 ఓట్ల ఆధిక్యతతో 6వ సారి శాసన సభకు ఎన్నికైన సందర్భంగా వారి పరిచయం మీకోసం...

కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన శ్రీ తన్నీరు సత్యనారాయణ రావు శ్రీమతి లక్ష్మీబాయి దంపతులకు 1972 జూన్ 3న జన్మించిన శ్రీ తన్నీరు హరీష్ రావు కరీంనగర్‌లోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు వాణినికేతన్‌లో చదువుకొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పట్టా పుచ్చుకొన్నారు. హైదరాబాద్‌లోని మసాబ్‌ట్యాంక్ జెఎన్‌టియులో పాలిటెక్నిక్ విద్యనభ్యసించారు.

తెలంగాణ సాధన ఉద్యమంలో తెలంగాణ ఉద్యమ సారథి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు బాసటగా నిలిచారు. ఉద్యమ సారథి శ్రీ కెసిఆర్‌కు స్వయాన మేనల్లుడైన శ్రీ హరీష్ రావు చిన్న వయస్సులోనే అలవర్చుకొన్న నాయకత్వ లక్షణాలు, పోరాట పటిమను గుర్తించిన శ్రీ కెసిఆర్ శ్రీ హరీష్ రావును రాజకీయంగా, ఉద్యమపరంగా ప్రోత్సహించారు.

2004లో తెలంగాణ ఉద్యమ సారథి శ్రీ కెసిఆర్ సిద్ధిపేట శాసన సభ్యుడిగా, కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక కావడం, ఆ తర్వాత శ్రీ కెసిఆర్ సిద్ధిపేట శాసన సభ్యత్వానికి రాజీనామా చేయడం జరిగింది. దీంతో





సిద్ధిపేట అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో శ్రీ తన్నీరు హరీష్ రావును టిఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దింపారు. అప్పుడు ఆయన వయస్సు 32 ఏళ్ళు. 2004 ఉప ఎన్నికలలో శ్రీ హరీష్ రావు 24 వేల 829 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

మొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికైన శ్రీ హరీష్ రావు శాసనసభలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలపై తీవ్రస్థాయిలో గళమెత్తారు. టిఆర్ఎస్ పార్టీలో కీలకనేతగా మారారు. 2008లో జరిగిన ఉప ఎన్నికలలోను వీరు 58 వేల 935 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 2009లో అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికలలో సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి 64 వేల 677 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. శాసనసభలో వీరు శాసనసభా పక్షనేతగా ఎంపికయ్యారు. ప్రత్యేక తెలంగాణ విషయంలో కేంద్ర ప్రభుత్వంలోని యూపిఏ సర్కారు డిసెంబర్ 9న చేసిన ప్రకటనను వెనుకకు తీసుకొన్న నేపథ్యంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. తత్ఫలితంగా 2010లో జరిగిన ఉపఎన్నికలలో 95 వేల 878 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 2009లో అప్పటి ముఖ్యమంత్రి డా॥ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పులివెందుల అసెంబ్లీ స్థానంలో సాధించిన 68,681 ఓట్ల రికార్డును శ్రీ తన్నీరు హరీష్ రావు అధిగమించారు.

తెలంగాణసాధన ఉద్యమంలో కాలుకు బట్ట కట్టకుండా ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ, తూర్పు, పశ్చిమ తెలంగాణ జిల్లాలలో విస్తృతంగా పర్యటించి టిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఉత్తేజపరచడంలో విశేష కృషి చేశారు. వాస్తవానికి తెలంగాణ ఉద్యమ ఆత్మ శ్రీ కెసిఆర్ అయితే ఆ ఉద్యమానికి గుండెకాయలాంటి శ్రీ తన్నీరు హరీష్ రావు పరిపక్వత చెందిన పోరాట యోధునిగా ఎదిగారు. పాల పళ్ళూడని పసివాడి నుండి కాటికి కాళ్ళు చాపే ముసలివాళ్ళలో సైతం ఉద్యమ వేడిని రగిలించిన పోరాట యోధుడు శ్రీ హరీష్ రావు.

తెలంగాణ సాధన ఉద్యమంలో కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలలో నూతనోత్సాహం రగిలించి ఉద్యమానికి ఊపిరిలూదిన శ్రీ తన్నీరు హరీష్ రావుకు తెలంగాణ సాధనలో ఒక ప్రత్యేక పాత్ర ఉందనడంలో సందేహం లేదు.

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వం 2014లో దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేందుకు వీలుగా పార్లమెంటు ఉభయ సభలు తెలంగాణ బిల్లును ఆమోదించాయి. అప్పటి సమైక్య రాష్ట్రంలోనే అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలోను శ్రీ హరీష్ రావు 93,328 ఓట్ల మెజార్టీతో సిద్ధిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా ఏర్పాటైన శాసనసభలో శ్రీ తన్నీరు హరీష్ రావు భారీ నీటి పారుదల శాఖామంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. భారీ నీటిపారుదల శాఖామాత్యులుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చెరువు కుంటలకు జలకళ తెచ్చేందుకు వీలుగా 2015 మార్చి





12 న మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా సత్ఫలితాలిచ్చింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం వల్ల దాదాపు 45 వేల చెరువు కుంటలకు జలకళ వచ్చేసింది.

**కాళేశ్వరం ప్రాజెక్టు:** తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులలో కీలకమైన కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని శ్రీ తన్నీరు హరీష్ రావు మొదటి నుండి డిమాండ్ చేస్తున్నారు. ప్రాణహిత, చేవెళ్ళ ప్రాజెక్టును రీడిజైనింగ్ చేసి కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేశారు. ప్రాణహిత, చేవెళ్ళ ప్రాజెక్టు ద్వారా ఆశించిన నీటి నిలువ సామర్థ్యం లేకపోవడం, పర్యావరణ సమస్యలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టువల్ల కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, మెదక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలలోని మెట్ట ప్రాంతాలలో దాదాపు 7 లక్షల 38 వేల 851 హెక్టార్లకు సాగునీటి సౌకర్యం కల్పించే అవకాశం కలుగుతుంది. సాగునీటి, తాగునీటి రంగాలలో విప్లవాత్మక ప్రగతి సాధించడంలో శ్రీ తన్నీరు హరీష్ రావు చేసిన కృషి ప్రశంసనీయం.

మార్కెటింగ్ శాఖామంత్రిగా రైతు బజార్లను ఏర్పాటు చేయడం, రైతాంగ సంక్షేమానికి అనేక నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ఆయన అన్నదాతకు కూడా ఆప్తులయ్యారు. శాసనసభ వ్యవహారాల మంత్రిగా గత నాలుగున్నరేళ్ళ కాలంలో శ్రీ హరీష్ రావు నిర్వహించిన పాత్ర అనిర్వచనీయం. 2018 అసెంబ్లీ ముందస్తు ఎన్నికలలో 6వసారి సిద్దిపేట అసెంబ్లీ నియోజక వర్గం నుండి దేశ చరిత్రలోనే మొదటి సారిగా 1లక్షా 20వేల 650 ఓట్ల భారీ ఆధిక్యతతో ఘన విజయం సాధించి రికార్డు సృష్టించారు. •

## రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్‌గా ఎంపికైన పొన్నమనేని అభినయ్ రావు



ప్రతిష్ఠాత్మక భారతీయ రిజర్వు బ్యాంకులో మేనేజర్‌గా శ్రీ అభినయ్ రావు పొన్నమనేని ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన మూడంచెల పరీక్షలో మన రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక యువకుడు అభినయ్ రావు పొన్నమనేని. శ్రీ శ్రీనివాస రావు, శ్రీమతి విజయలక్ష్మి దంపతులకు 15 ఆగష్టు 1991లో మంచిర్యాలలో జన్మించారు. పాఠశాల విద్యాభ్యాసం మొత్తం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో పూర్తి చేశారు. శ్రీ అభినయ్ రావు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదివేటప్పుడు కేవలం విద్యలోనే కాకుండా అన్ని రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియెట్ శ్రీ చైతన్య కళాశాలలో పూర్తి చేసిన తరువాత, ప్రతిష్ఠాత్మక బిట్స్ ఫిలాని, హైదరాబాద్ క్యాంపస్‌లో బి.టెక్ ఇసిఇలో సీటు సాధించారు. బిట్స్‌లో విద్యార్థి సంఘానికి సెక్రటరీగా ఎంపికై బిటెక్ చదివే సమయంలో విద్యార్థులలో అత్యంత ఆదరణ గల విద్యార్థిగా గుర్తింపు పొందారు. బిటెక్ పూర్తి చేసిన తరువాత సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతూ భారతీయ రిజర్వు బ్యాంకు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీ పరీక్షలో ప్రతిభ కనబరచి మేనేజర్‌గా ఎంపికై ప్రస్తుతం భారతీయ రిజర్వు బ్యాంకు బెంగళూరులో పని చేస్తున్నారు. వీరి తండ్రి శ్రీ శ్రీనివాస రావు ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో కార్య నిర్వాహక ఇంజనీర్‌గా చేస్తున్నారు. శ్రీ అభినయ్ సోదరి డా॥ అనూషరావు అపోలో ఆసుపత్రిలో గైనకాలజి విభాగంలో చేస్తున్నారు. బావ డా॥ గౌతం రావు ఒమెగా ఆసుపత్రి అంకాలజీ విభాగంలో చేస్తున్నారు. •



తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి. మన సామాజిక వర్గం నుండి 10 మంది అసెంబ్లీకి ఎన్నిక కావడం అత్యంత సంతోషమైన మరియు ప్రతిష్టాత్మకమైన అంశం. జనాభాలో కేవలం ఒక శాతంతో సుమారు 8 శాతానికి పైగా అసెంబ్లీ సీట్లను గెలుచుకోవడం అపూర్వమైన విషయం. ఇది ప్రజాస్వామ్యంలో తెలంగాణ సామాజిక రాజకీయ రంగాలలో మన ప్రత్యేకతకు నిదర్శనం. ప్రజాభిమానానికి గీటురాయి. ప్రతి ఎన్నికల తర్వాత చాలా మంది నాయకులు తమ వైఫల్యాలకు అలా జరిగిపోయి ఉండకపోతే... అలా జరిగి ఉంటే... అని చెప్పుకుంటారు. కాని అలా జరగకుండా ఇలాగే జరగాలని నిర్దేశిస్తూ ముందుకుపోతూ, రాజకీయాలతో నిమిత్తం లేకుండా ప్రజలతో మమేకమవుతూ విజయానికి చేరుకోవడం గెలుపు నాయకుల ప్రత్యేకత.

## వరుసగా (డబుల్ హ్యాట్రిక్) 6వ సారి శాసనసభకు ఎన్నికైన...

# ఎర్రబెల్లి అప్రతిహత విజయ పరంపర రహస్యం

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి. మన సామాజిక వర్గం నుండి 10 మంది అసెంబ్లీకి ఎన్నిక కావడం అత్యంత సంతోషమైన మరియు ప్రతిష్టాత్మకమైన అంశం. జనాభాలో కేవలం ఒక శాతంతో సుమారు 8 శాతానికి పైగా అసెంబ్లీ సీట్లను గెలుచుకోవడం అపూర్వమైన విషయం. ఇది ప్రజాస్వామ్యంలో తెలంగాణ సామాజిక రాజకీయ రంగాలలో మన ప్రత్యేకతకు నిదర్శనం. ప్రజాభిమానానికి గీటురాయి. ప్రతి ఎన్నికల తర్వాత చాలా మంది నాయకులు తమ వైఫల్యాలకు అలా జరిగిపోయి ఉండకపోతే.. అలా జరిగి ఉంటే.. అని చెప్పుకుంటారు. కాని అలా జరగకుండా ఇలాగే జరగాలని నిర్దేశిస్తూ ముందుకుపోతూ, రాజకీయాలతో నిమిత్తం లేకుండా ప్రజలతో మమేకమవుతూ విజయానికి చేరుకోవడం గెలుపు నాయకుల ప్రత్యేకత.

ఈ నేపథ్యంలో వరుసగా రెండు హాట్రిక్స్‌గా గెలిచిన శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు విజయం ఒక ప్రత్యేకత. ప్రస్తుత అసెంబ్లీలో వరుసగా ఆరుసార్లు శాసన సభకు గెలిచిన ఏకైక వ్యక్తి శ్రీ దయాకర్ రావు.ఒకసారి అతని రాజకీయ ప్రయాణం, వ్యక్తిత్వంలోకి తొంగి చూస్తే... తెలుగు రాష్ట్రాల్లో అవినీతి మచ్చలేని, వివాద రహిత, అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు. అతను గత మూడు దశాబ్దలుగా ఏ ఎన్నికల్లోనైనా, ఏ నియోజకవర్గంలోనైనా ఓడిపోకుండా ప్రజాదరణ కాపాడుకోవడంలో రహస్యమేమిటి? కుటుంబ నేపథ్యం వ్యవసాయమే అయినప్పటికీ శ్రీ దయాకర్ రావు చిన్నప్పటి నుండీ రాజకీయాల పట్ల అమితమైన ఆసక్తి ఉండటమే కాకుండా నాయకుడిగా ఉండాలని బలమైన కోరిక ఉండేది. స్వర్గీయ





ఎన్టీఆర్ తెలుగుదేశం స్థాపించినప్పటి నుండి పార్టీకి అంకితభావంతో పనిచేస్తు న్నప్పటికీ 80వ దశకంలో పొత్తుల కారణంగా అతనికి ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం దొరకలేదు. పార్టీని బలోపేతం చేస్తూ మొదట డిసిసిబి ఛైర్మెన్‌గా ఎంపికై ప్రజలకు సేవలందించారు. 1994లో వర్ధన్నపేట నుండి మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుండి అతని విజయ పరంపరలకు తిరుగులేదు. అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా ఎదిగి వర్ధన్నపేటలో హాట్రిక్ విజయం సాధించినప్పటికీ శ్రీ దయాకర్ రావుకు తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి పదవి అందలేదు. దానికి కారణం ఆనాటి సామాజిక, ప్రాంతీయ, జిల్లా రాజకీయ సమీకరణాలే. తెలంగాణ మలిదశ ఉద్యమంలో 2008 లో తెరాస ఎంపిల రాజీనామా కారణంగా వచ్చిన ఉపఎన్నికలలో వరంగల్ స్థానానికి పోటీచేయడానికి ఎవరూ ముందుకు రాని తరుణంలో శ్రీ చంద్రబాబు నాయుడు బలవంతంగా శ్రీ దయాకర్ రావును తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో నిలిపారు. దీన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకుని అహర్నిశలు కష్టపడి, అనూహ్యంగా తెరాస, కాంగ్రెస్‌లపై విజయం సాధించి మొదటిసారి పార్లమెంట్‌కు ఎన్నికైనారు.

ఈ గెలుపు తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో పునఃర్జీవనం ఇచ్చింది. ఈ ఎన్నికల్లో గెలవడంతో అతనికి అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రజాధరణ కలిగిన నాయకుడిగా గుర్తింపు వచ్చింది. ఆ సమయంలో తెలంగాణ భూములు బీడు పడకుండా ఉండటానికి శ్రీ దయాకర్ రావు చేసిన బాబ్లీ పోరాటం అతనికి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చింది. అంతేకాకుండా ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ ప్రజల బలమైన కాంక్ష అని తెలుసుకుని పొలిట్‌బ్యూరో సభ్యుడిగా తెలుగుదేశం నాయకత్వాన్ని ఒప్పించి పార్టీతో ప్రత్యేక తెలంగాణ తీర్మాణం చేయించి కేంద్రానికి లేఖ ఇవ్వడంలో అత్యంత ప్రముఖపాత్ర పోషించారు.

2009లో నియోజకవర్గాల పునర్విభజన కారణంగా వర్ధన్నపేట రిజర్వుడ్ కావడంతో శ్రీ దయాకర్ రావు పాలకుర్తికి మారవలసి వచ్చింది. నిజానికి ఈ రోజుల్లో నియోజక వర్గం మారి ఎన్నికల్లో నిలవడం అత్యంత సాహసోపేత నిర్ణయం. కావాలంటే శ్రీ దయాకర్ రావుకు ఏ రాజ్యసభ సభ్యత్వమో, ఏ ఎమ్మెల్సీ పదవో సులభంగా వచ్చేది. కాని ప్రజాక్షేత్రంలో ఉండి విజయాలను సాధించడం అతనికి వెన్నతో పెట్టిన విద్య అని తెలుసుకుని శ్రీ చంద్రబాబునాయుడు కూడా అతన్ని పాలకుర్తిలో ఎమ్మెల్యేగా నిలబడాలని బలవంతం చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమం ఉధృతం కావడం అమరవీరుల త్యాగాలు, దాదాపు అన్ని పార్టీల మద్ధతుతో 2014లో తెలంగాణ రాష్ట్రం సాకారమైన నేపథ్యంలో అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఆ రోజుల్లో తెరాస అధ్యక్షులు శ్రీ కేసిఆర్ కూడా శ్రీ దయాకర్ రావును తమ పార్టీలోకి రావాలని ఒత్తిడి చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభంజనం ఉన్నా ఆనాటి సామాజిక రాజకీయ వ్యూహాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మళ్ళీ అనూహ్యంగా ఎమ్మెల్యేగా గెలిచారు. తెలంగాణలో మారుతున్న రాజకీయ సమీకరణ నేపథ్యంలో శ్రీ చంద్రబాబు తెలంగాణ ప్రజా






సమస్యలపై ఎలాంటి శ్రద్ధ చూపించడం లేదని సతమతమవుతున్న సమయంలో ఓటుకు నోటు స్కాం, జిహెచ్ఎంసి ఎన్నికలు వచ్చాయి. ఈ రెండు విషయాల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, తెలుగుదేశం శాసన సభ పక్ష నాయకుడిగా తన సూచనలకు ఏ మాత్రం విలువ ఇవ్వడం లేదని విభేదించి జూనియర్లకు విలువ ఇస్తున్నారని తెలిసి కూడా తెలంగాణలో పార్టీని నిలబెట్టుకునే ప్రయత్నం చేశారు. కానీ నూతనంగా ఏర్పడిన తెలంగాణలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర పురోగతికి ప్రజల సంక్షేమానికి శ్రీ కేసిఆర్ చేస్తున్న వినూత్న కార్యక్రమాల నేపథ్యంలో తెలుగుదేశం శాసనసభ పక్షాన్ని తెరాసలో విలీనం చేశారు. నిజానికి ఈ సాహసోపేత నిర్ణయానికి శ్రీ కేసిఆర్ మంత్రి పదవి ఇస్తానన్నా సున్నితంగా తిరస్కరించి నియోజక వర్గ అభివృద్ధిపై దృష్టి సారించారు.

ప్రతిసారి ఎన్నికలలో గెలవడం శ్రీ దయాకర్ రావుకు మామూలే అయినా ఈసారి సుమారు 54 వేల మెజార్టీతో గెలవడానికి కెసిఆర్‌పై గల అభిమానం, పార్టీతో పాటు అతని శ్రమ, నిజాయితీ, వ్యూహాలు చాలా దోహదం చేశాయి. దాదాపు 400 మంది అతని చిన్ననాటి స్నేహితులు, బంధువులు, మిత్రులు గత మూడు నెలలుగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో ఉంటూ అన్ని గ్రామాలలో మెజార్టీ సాధించడానికి స్వచ్ఛందంగా కృషి చేయడం అతని ప్రత్యేక వ్యక్తిత్వానికి నిదర్శనం. పార్లమెంటుకిగాని, అసెంబ్లీకి గాని ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా శ్రీ దయాకర్ రావు నిరంతరంగా గెలుస్తూ వస్తున్నారంటే దానికి ఎన్నో కారణాలున్నాయి. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషి, ఖర్చుకు వెనకాడకుండా నియోజకవర్గ ప్రజలకే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు చేస్తున్న సహాయం, అహర్నిశలు ప్రజలకు అందుబాటులో ఉండటం అతని ప్రత్యేకతలు. అందుకే తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అతన్ని లక్షల మంది అభిమానిస్తారు. ఓటరు నుండి కార్యకర్త వరకూ ఎవరు టెలిఫోన్ చేసినా ఎత్తకుండా ఉండరు. ఎన్నోసార్లు తన దగ్గరకు వచ్చిన వారికి పనిచేయడం అతని పరిధికాదని, సాధ్యం కాదని తెలిసి కూడా సహాయం చేసే ప్రయత్నం చేయడం అతని మానవీయతకు గొప్ప నిదర్శనం. ఏ విషయంపై అశ్రద్ధ చూపక నియోజకవర్గ పనులైతేనేమీ, ప్రజలకు సహాయం అందించడంలోనైతేనేమీ, ఎన్నికల్లోనైతేనేమీ తన వ్యక్తిత్వాన్ని నమ్ముకుని ఒక క్రమంలో సాగుతూ, ఒకటికి రెండుసార్లు చూసుకుంటూ, ఒకే పనిని ఇద్దరికీ పురమాయిస్తూ విజయ తీరాల వైపు దూసుకుపోవడం, చేరుకోవడం శ్రీ దయాకర్ రావు లక్షణం. అదే అతని అప్రతిహత విజయ పరంపర రహస్యం.

ప్రముఖ ఆంగ్ల రచయిత బెర్నార్డ్ షా చెప్పినట్లు 'జీవితం కొద్ది కాలంలో ఆరిపోయే కొవ్వొత్తి కాదు. అదొక అద్భుతమైన టార్చిలైట్. నేను దీన్ని పట్టుకుని నా తర్వాత తరానికి అందజేసేలోపు దాని వెలుగుని దేదీప్యమానంగా ప్రకాశింప చేయాలనేదే నా కోరిక' అనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మే వ్యక్తి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు. రాజకీయాల్లోకి రావడం గొప్పకాదు. కలకాలం ప్రజాదరణ నిలబెట్టుకోవడం లోనే ఉంది గొప్పతనం అంతా. అది ప్రజల గుండెలోతుల్లో చిరస్థాయిగా నిలువగలిగే పనులు చేసినప్పుడే సాధ్యపడుతుంది. అది శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి కొందరి నాయకులకే సాధ్యం.

– శ్రీ అనంత మహాదేవి



### వ్యాపార జగత్తులో మకుటం లేని మహారాజు, దాతృత్వం మూర్తీభవించిన ...

# రామడుగు రాందేవ్ రావు

*వ్యాపార జగత్తులో ఆయన మకుటం లేని మహారాజు, క్షణం తీరికలేని వ్యాపార రంగంలో ఉన్నా వారి దయాగుణం, దానగుణం అభినందించతగింది. యూనియన్ ఇన్‌ఫ్లాటెబుల్స్ లిమిటెడ్, యునిక్ ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రీన్ కింగ్‌డమ్ బొటానికల్ గార్డెన్స్ ప్రైవేట్ లిమిటెడ్, యూనిక్ అస్థెటిక్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూచర్ ఇన్‌ఫ్రా ఇండియా లిమిటెడ్, యూనిక్ విల్లాస్ ప్రైవేట్ లిమిటెడ్‌లకు డైరెక్టర్‌గా శ్రీ రామడుగు రాందేవ్ రావు వ్యవహరిస్తున్నారు. వీరు మోయినా బాద్ మెయిన్ రోడ్డులో ఎకరంన్నర భూమిని అఖిల భారత వెలమ సంఘానికి విరాళంగా ఇచ్చి వారి దాతృత్వాన్ని చాటుకొన్నారు. ఈ భూమి విలువ దాదాపు 4 కోట్ల రూపాయల విలువ ఉంటుంది. దాత శ్రీ రామడుగు రాందేవ్ రావును 'ఐవా' కార్యవర్గం అభినందిస్తున్నది.*



రంగారెడ్డి జిల్లా చిలుకూరు తంగెడ పల్లిలోని ప్రగతి రిసార్ట్స్ సమీపంలోని ప్రొద్దుటూరు గ్రామంలో నెలకొల్పిన యూనిక్ ట్రీస్ సంస్థ అతి పెద్ద నర్సరీని నిర్వహిస్తున్నది. మొక్కలు, చెట్లను దిగుమతి చేసుకోవడం, అవసరమైన సంస్థలు, ప్రభుత్వానికి మొక్కలు, చెట్లు సరఫరా చేయడం ఈ సంస్థ ప్రధాన కార్యకలాపాలు.

దాదాపు 18 దేశాల నుండి వివిధ రకాలైన మొక్కలు, చెట్లను దిగుమతి చేసుకొంటుంది. స్పెయిన్, ఇటలీ, ఆస్ట్రేలియా,వియత్నాం,మెడగాస్కర్, ఉరుగ్వే, మెక్సికో, అమెరికాలాంటి దేశాల నుండి మొక్కలు, చెట్లను దిగుమతి చేసుకొంటున్న ఈ సంస్థ అవసరమున్న వారికి సరఫరా చేస్తుంది. విదేశాల నుండి దిగుమతి చేసుకొన్న ఈ మొక్కలు,చెట్లు భారత దేశ వాతావరణంలో చక్కగా పెరుగుతాయని సంస్థ ప్రతినిధి తెలిపారు.

ఈ మొక్కల పెంపకంపై ఎలాంటి ప్రత్యేక శ్రద్ధ తీసుకోనక్కర్లేదని, సాధారణ మొక్కల లాగానే ప్రతి రోజు నీళ్ళు పోస్తే సరి పోతుందన్నారు. మొక్కలు, చెట్లు పెద్ద సంఖ్యలో అవసరమైన వారు 2,3 నెలల ముందు ఆర్డరిస్తే ఎలాంటి మొక్కలు, చెట్లనైనా దిగుమతి చేసుకొని సరఫరా చేస్తామన్నారు. మొక్కలు, చెట్ల ధరలు వాటి టైపు, సైజు, వయస్సు ఆధారంగా నిర్ణయించడం జరుగుతుందన్నారు.ఏ ఆర్డర్ అయినా వందశాతం అడ్వాన్స్‌గా చెల్లిస్తేనే మొక్కలు సరఫరా చేస్తామన్నారు. లోడింగ్ ట్రాన్స్‌పోర్టేషన్ చార్జీలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు.



మొక్కలు, చెట్లు అవసరమైన వ్యక్తులు, సంస్థలు ఎవరైనా స్వయంగా యూనిక్ ట్రీస్ నర్సరీని సందర్శించి మొక్కలు, చెట్లను ఎంపిక చేసుకోవాలన్నారు.

శ్రీ రామడుగు రాందేవ్ రావు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న మరో సంస్థ యూనిక్ ఇన్‌ఫ్లాటేబుల్స్. ఈ సంస్థ మాస్ కమ్యూనికేషన్, అడ్వర్టైజింగ్ రంగంతో పాటు వివిధ ఈవెంట్లకు,వారికి సంబంధించిన ప్రొడెక్షన్స్‌ను సరఫరా చేస్తారు. ఇది కూడా వారు నిర్వహిస్తున్నారు. వీటితో పాటు అతి పెద్ద సంస్థ గ్రీన్ కింగ్‌డమ్ బొటానికల్ గార్డెన్స్ ప్రైవేట్ లిమిటెడ్, యూనిక్ అస్థెటిక్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూచర్ ఇన్‌ఫ్రా ఇండియా లిమిటెడ్, యూనిక్ విల్లాస్ ప్రైవేట్ లిమిటెడ్‌లకు డైరెక్టర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. •



ప్రసిద్ధ శైవక్షేత్రం, జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి వార్ల సన్నిధానంలోని తాండ్ర పాపారాయ వెలమ చౌల్ట్రీ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మల్లమ్మ బ్లాక్-2, వివిఐపి సూట్స్ పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు పూర్తి చేసుకొని భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి వచ్చింది. తత్ఫలితంగా శ్రీశైలం చౌల్ట్రీ ద్వారా దాదాపు ఐదు లక్షల రూపాయల అదనపు ఆదాయం సమకూరిందని ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్నూరు శ్రీకాంత్ రావు తెలిపారు.



## క్రికెట్ మ్యాచ్‌లో అద్భుత ప్రతిభ కనపర్చిన అవినాష్

విజయనగరంలో ప్రారంభమైన హైదరాబాద్ గోవా 14 ఏళ్ళ లోపు బాలుర క్రికెట్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు భారీస్కోరు దిశగా పయణించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్‌లో 90 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 115 పరుగులు సాధించారు. 146 బంతుల్లో 13 ఫోర్‌లు, ఒక్క సిక్స్ కొట్టి తన ప్రతిభను చాటారు. అండర్ 14 క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన అవినాష్‌ను ఐవా కార్యవర్గం అభినందించింది.





హకీంపేట దేవరయాంజాల్ గ్రామ పరిధిలోని జూపల్లి బాలమ్మ కళ్యాణ మండప ప్రాంగణంలో నిర్మిస్తున్న టిఆర్ఆర్ కల్చరల్ సెంటర్ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. నెల రోజుల వ్యవధిలో పెండింగ్ పనులన్నింటిని పూర్తి చేసి సభ్యులకు అందుబాటులోకి తెచ్చేందుకు కార్యవర్గం పట్టుదలతో ముందుడుగు వేస్తుందని ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేదన్నారు.

## అంగరంగ వైభవంగా అమెరికాలో బతుకమ్మ సంబురాలు





తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవానికి ప్రతీక అయిన బతుకమ్మ పూలపండుగను గత ఐదేళ్ళ నుండి అమెరికాలోని నార్త్ కరోలినాలోని క్యారీలో అంగరంగ వైభవంగా జరుపుకొంటున్నామని శ్రీమతి వెంకన్నగారి భారతి తెలిపారు. 9 రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలలో 80 నుండి 90 మంది మహిళలు పాల్గొంటారని చెప్పారు. మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించే దిశగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేడుకలలో పొల్సాని విజయ, సీలం మంజుల, గూడ సరిత, కృష్ణమనేని దీప్తి, జువ్వాడి ఆరతి, అర్పిత, అన్నుగు సుష్మిత, గంగ్ర రాధిక, బింధు, లావణ్య, చెన్నమనేని గౌతిక, గన్నమనేని మానస, గన్నమనేని సౌజన్య, గుంటి యశ్వంతి, కడారి శ్రీదేవి, గోన వినోదిని, శైలజ బియ్యాల, వేనేపల్లి జ్యోతిలు పాల్గొన్నారని అతిథ్యం ఇచ్చిన శ్రీమతి భారతి తెలిపారు.



దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధానంలో నూతనంగా నిర్మిస్తున్న పాలెపు ఆండాళమ్మ, రాజేశ్వర్‌రావుల స్మారక వెలమ చౌల్ట్రీ పెండింగ్ పనులను వేగవంతం చేశామని శాసన మండలి సభ్యులు, 'ఐవా' అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు తెలిపారు. కార్యవర్గ అంచనాల ప్రకారం నెల రోజుల వ్యవధిలో ఈ చౌల్ట్రీ నిర్మాణ పనులన్ని పూర్తి చేసి భక్తుల సౌకర్యార్థం చౌల్ట్రీ అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నదే కార్యవర్గం పట్టుదల అని వారు స్పష్టం చేశారు. ఇటీవల చౌల్ట్రీ నిర్మాణ పనులను పరిశీలించడానికి వెళ్ళిన బృందంలో ఐవా అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపురావు, కార్యవర్గ సభ్యులు శ్రీ చీటి అశోక్ రావు, శ్రీ బల్మూరి ఆనంద్ రావులతో పాటు స్థానిక నేతలున్నారు. •



# శుభాభినందనలు



సేవా భావమే ఊపిరిగా, నైతిక విలువల
పునాదులపై ఎదిగి, సమాజహితమే పరమార్థంగా,
వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల
దీవెనలందుకొంటు ముందడుగు వేస్తున్న
**గౌ॥ శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు** గారు
జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శిగా
ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారికి
మా హార్థిక శుభాకాంక్షలతో ...

**శ్రీ బోయినిపల్లి ఆనంద్ రావు** గారు
ప్రధాన కార్యదర్శి, జగిత్యాల వెలమ సంక్షేమ మండలి





వొద్దినేని చంద్రహాస్ రావు



వొద్దినేని వెంకటేశ్వర్ రావు



వొద్దినేని భరత్ రావు



వొద్దినేని ప్రతాప్ రావు

# స్మృత్యాంజలి



## స్వర్గీయ కాసుగంటి విజయ రామారావు

జననం: 15-08-1948　　　మరణం : 01-02-2001

నిజామాబాద్ జిల్లా, బాద్గున వాస్తవ్యులు...

---

**భార్య : కాసుగంటి సువర్ణ**

**కొడుకు-కోడలు**

కాసుగంటి కళ్యాణ్ రావు - లక్ష్మి

**కూతుళ్లు - అల్లుళ్లు**

మెసినేని లత - శ్రీనివాస రావు

చెప్యాల లావణ్య - రాధాకిషన్ రావు

**మనవల్లు & మనవరాళ్లు :** కాసుగంటి గ్రీష్మ, కాసుగంటి అర్జున్ విజయ రామారావు, మెసినేని కీర్తన, మెసినేని ధర్శన, చెప్యాల వేద, చెప్యాల వరుణ్...


తాండ్ర
మరియు
రంగినేని వారి
కళ్యాణ మహోత్సవం
శ్రీమతి & శ్రీ తాండ్ర పద్మ - వేణుగోపాల్ రావు దంపతుల కనిష్ఠ పుత్రుడు
చి|| డా|| అభిషేక్, USA
వివాహం
శ్రీమతి & శ్రీ రంగినేని సుమతి -విజయమోహన్ రావు దంపతుల ఏకైక పుత్రిక
చి||ల||సౌ|| డా|| నిర్మల తో...
తేది 26 - 12 - 2018, బుధవారము
ఉ|| గం|| 8 : 55 ని||లకు















నందెల్ల
మరియు
యెల్లేని వారి
కళ్యాణ మహోత్సవం
చి॥ అభినందన్
వివాహం
చి॥ల॥సౌ॥ శశిమిత తో...
తేది 27-12-2018, గురువారం
ఉదయం గం॥ 10 : 22 ని॥ లకు
స్థలం : ఆర్.డి. కన్వెన్షన్స్, కొంపల్లి, హైదరాబాద్












పావన గోదావరి నదీ తీరాన ఉన్న జ్ఞాన సరస్వతీ మాత సన్నిధానం బాసరలో శ్రీ వోని ధర్మయ్య వెలమ చౌల్ట్రీ నిర్మాణ పనులు శరవేగంతో నడుస్తున్నాయి. ఈ చౌల్ట్రీని కూడా త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులో ఉంచేందుకు కార్యవర్గం కృషి చేస్తుందని ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు తెలిపారు. •

## మరునేని శ్రీ చరణ్‌కు ఎస్.ఎ.ఎస్.ఇ. లీడర్ షిప్ అవార్డు



ఎలక్ట్రిక్ పవర్ ట్రేన్ సాఫ్ట్‌వేర్ ఇంటి గ్రేషన్ మేనేజర్‌గా పని చేస్తున్న శ్రీ మరునేని శ్రీ చరణ్‌రావుకు ఎంప్లాయి రిసోర్స్ గ్రూప్ లీడర్‌షిప్ అవార్డును సొసైటి ఆఫ్ ఏషియన్ సైంటిస్ట్స్ ఇంజనీర్స్ వారు ప్రధానం చేశారు. ఎఫ్‌సిఏలో అత్యంత పెద్దదైన ఉద్యోగ,వ్యాపార రిసోర్స్ గ్రూఫ్ అయిన ఏషియన్స్ గ్రూప్‌కు శ్రీ చరణ్ అధ్యక్షులుగా ఉన్నారు. వీరు నిర్వహిస్తున్న ఈవెంట్స్‌కి మంచి ఆదరణ ఉంది. •

## పాఠకులకు మనవి...

అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో ద్వైమాసిక పత్రికగా మల్టీ కలర్ ఆఫ్‌సెట్ ముద్రణలో ఆకర్షణీయంగా రూపుదిద్దుకొని సకాలంలో క్రమం తప్పకుండా వెలువడుతున్న వెలమ వైజయంతిలో మీ వ్యాపార, వాణిజ్య, వివాహ తదితర ప్రకటనలు ఇచ్చి పత్రిక పురోభివృద్ధికి సహకరించాలని సవినయంగా కోరుకుంటున్నాము.

ప్రతి సభ్యుని ఇంటి గడపతడుతున్న ఈ పత్రిక ద్వారా విస్తృత ప్రచారం పొందండి.

# మీరూ సక్సెస్ సాధించగలరు!

– డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు




**మీరూ సక్సెస్ సాధించగలరు!**

**రచయిత:**
డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు

**పబ్లికేషన్ :** ఎమెస్కో

**వెల :** రూ. 50



'సైకాలజీ' అంటే మానసిక సమస్యలున్న వారి కోసమేనని భావిస్తారు అంతా. ఇందుకు ప్రధాన కారణం 'క్లినికల్ సైకాలజిస్టులు' కేవలం వివిధ రకాల మానసిక సమస్యలను గుర్తించటం, వాటికి చికిత్స చేయటం పైనే దృష్టి పెట్టటం. అయితే మనిషిలోని బలహీనతలు, మానసిక సమస్యలతో పాటు బలాలపై కూడా దృష్టి పెట్టాలనే విషయానికి ఇటీవలి కాలంలో ప్రాముఖ్యత పెరిగింది. ఇదే 'పాజిటివ్ సైకాలజీ'గా ప్రాచుర్యంలోకి వచ్చింది. వ్యక్తులకు ఎదురయ్యే రకరకాల మానసిక సమస్యలకు చికిత్స చేసేటప్పుడు లోపాలేమిటనేది మొదట గుర్తించటం జరుగుతుంది. ఈ లోపాలను అధిగమించటంపై దృష్టి పెడతారు. అయితే వ్యక్తిలో ఉండే బలాలను గుర్తించటం, వాటికి మెరుగులద్దటం ద్వారా వ్యక్తిని మరింత సమర్థవంతునిగా తీర్చిదిద్దవచ్చని సంతోషాన్ని పెంచవచ్చని పాజిటివ్ సైకాలజిస్టులు గుర్తించి, ఆ దిశగా కృషిచేస్తున్నారు. పాజిటివ్ సైకాలజీలోని ఈ విషయాలను మీకు అందించాలనే లక్ష్యంతో రూపుదిద్దుకున్నదే ఈ పుస్తకం.

పాజిటివ్ సైకాలజీలోని శక్తిమంతమైన సూత్రాల ఆధారంగా రూపొందించిన ఈ పుస్తకంలో సంతోషదాయకమైన జీవితం గడపడం కోసం, జీవితంలో సమున్నత విజయాలు సాధించటం కోసం అవసరమైన అనేక అంశాలు ఉన్నాయి. జీవితంలో ప్రతీ క్షణాన్ని ఆనందంగా గడపటానికి ఉపయోగపడే మైండ్‌ఫుల్ మెడిటేషన్ గురించి, టెన్షన్, స్ట్రెస్ వంటి ప్రతికూల అంశాలను ఎదుర్కోవటానికి ఉపయోగపడే 'రిలాక్సేషన్' టెక్నిక్స్ గురించి పలు విషయాలు చర్చించటం జరిగింది. వ్యక్తులు తమ టాలెంట్‌ను గుర్తించటం, దానికి మెరుగులద్దుకోవటం వల్ల విజేతలుగా ఎదగవచ్చు. చేసే పనిలో ఆనందం, తృప్తి లభించినప్పుడు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చు. సరైన కమ్యూనికేషన్ వల్ల ఇతరులతో బలమైన సాంఘిక సంబంధాలను నెలకొల్పుకోవచ్చు. ప్రశాంత మనసుతో, ఆత్మగౌరవంతో జీవించటానికి కావాల్సిన పద్ధతుల గురించి తెలుసుకోవటం, ఆచరణలో పెట్టటం వల్ల అనునిత్యం ఆత్మసంతృప్తి కలుగుతుంది. జీవితంలో ఆటుపోట్లు సహజం. ప్రతికూల సమయాల్లోనూ చెక్కుచెదరని ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్ళినవారే విజయం సాధిస్తారు. అలాంటి లక్షణాలను ఎలా స్వంతం చేసుకోవాలన్నది వివరంగా చర్చించటం జరిగింది.

పాజిటివ్ సైకాలజిస్టులు చేసిన పరిశోధనల ఆధారంగా రూపొందించిన ఈ విషయాలు అనునిత్యం మీరు సంతోషంగా ఉండటానికి, జీవితంలో గొప్ప విజయాలు సాధించటానికి ప్రేరణనిస్తూ మిమ్మల్ని అన్నింటా విజేతలుగా నిలుపుతాయనటంలో సందేహం లేదు.

డా॥ దేశినేని వెంకటేశ్వర్ రావు 'స్మార్ట్ మైండ్స్' పేరుతో హైదరాబాద్‌లో కౌన్సిలింగ్ మరియు ట్రైనింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్, స్టడీస్కిల్స్, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెంచుకోవటం, టైం మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ ఇంటర్వ్యూ స్కిల్స్‌తోపాటు అన్ని రకాల సైకలాజికల్ సమస్యల పరిష్కారం కోసం 99123 80754 ఫోన్ నెంబర్‌పై సంప్రదించవచ్చు.

ఎంసెట్, ఐఐటి, నీట్, సివిల్స్, గ్రూప్స్, బ్యాంకింగ్, రైల్వే తదితర పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే వెలమ కమ్యూనిటీ విద్యార్థులకు "ఉచిత కన్సల్టేషన్" అందిస్తున్నారు.

# మనీ మేనేజ్‌మెంట్



రేమద్దుల దివాకర్‌రావు
ఫోన్: 9391372407

"ధనమేరా.. అన్నిటికీ మూలం.ఆ ధనము విలువ తెలుసుకొనుట మానవ ధర్మం"... అన్నాడు ఓ సినీగేయ రచయిత. దాని విలువ తెలుసుకోవడం అంటే సంపాదించడం, ఖర్చు పెట్టడంలోని విదివిధానాలు తెలుసుకోవడమన్న మాట. కొన్ని శతాబ్దాల క్రితం 'భూ మేరా అన్నిటికీ మూలం' అని నమ్మే వారు. దాన్ని నమ్ముకునే రైతులుగా, శ్రామికులుగా జన జీవనం సాగేది. అప్పుడు బ్రతకడానికన్నట్టు ధాన్యాన్ని కూడబెట్టుకునే వారు. ఇప్పుడు డబ్బును మాత్రమే కూడబెడుతున్నారు. ఆనాడు మనిషి బ్రతకడానికి సరిపోవు డబ్బును సంపాదించడానికి శ్రమించేవాడు. ప్రస్తుతం అలా కాకుండా సంపాదించడానికే మనిషి బ్రతుకుతున్నాడనిపిస్తున్నది.

ఇప్పుడు "ధనమ్ మూలం ఇదం జగత్" అంటున్నారు. ధనమే (డబ్బు) ఈ జగత్తును నడిపించేది శాసించేదయ్యిందని నమ్మేవాళ్లు ఉన్నారు. అటువంటి వాళ్లు డబ్బే జీవిత పరమావధి అనుకోవడం తప్పు, జీవితంలో ఏదైనా సాధించడం అంటే అది కేవలం డబ్బు సంపాదించడమే అన్నట్టుగా మనుగడ సాగిస్తే అది అనర్థదాయకమవుతుంది. కుటుంబ అవసరాలకు సరిపడు డబ్బు సంపాదన అవసరమే. కానీ తమ తర్వాత కూడా తరతరాలకు సరిపోవునంత కూడబెట్టి పోవాలనుకునే వాళ్లూ ఉన్నారు. సమాజంలో తమ స్థానాన్ని, హోదాను పెంచుకోవడానికి క్షణం తీరిక దొరికినా సంపాదన కొరకు ఆత్రుత పడుతూనే ఉంటారు. ఉన్న ఆస్తులు రెండింతలు చేయాలన్న ఆశతో ఎప్పుడు చూసినా డబ్బు ఆలోచనతో తన, మన సంబంధాల్ని త్యజించి ఆర్థిక సంబంధాలతో సతమతమవుతూ గడపడంలో ఆందోళన ఎక్కువ, ఆనందం తక్కువ అనుభవిస్తున్నారు. సమాజంలో ఎంత డబ్బున్నా మనిషి మనుగడను అర్థవంతం చేసే ప్రేమ అభిమానం, అనుబంధాలు లేకపోతే పలుకరించే మనుషులు దూరమై పరిస్థితి దయనీయంగా ఉంటుంది. కలిమిలో ఉన్నా, లేమిలో ఉన్నా కష్ట సుఖాలు పంచుకొంటూ ఇతరులతో గడపడమే సరైన జీవితం అనబడుతుంది.

"పైసా పైసా నువ్వేం చేస్తావంటే..? కుటుంబాల్లో నున్న ప్రేమను దూరం చేస్తా, ఆలుమగల కాపురంలో చిచ్చు పెడ్తా, మనుషుల మధ్య వైరాలు సృష్టిస్తా, అందరూ నన్నే తలుచుకునేట్టు చేస్తా" అన్నదట. ఇది కట్టు కథలా ఉన్నా అనుభవంతో చెప్పినట్టుగా ఉంది. అందుకే అన్నారు 'పైసా మే పరమాత్మ హై' అని డబ్బును సంపాదించడం ఖర్చు పెట్టడమంతా తేలికైన విషయం కాదు. డబ్బు ఎలా వచ్చిందన్నా దానికంటే, దాన్ని ఎలా ఉపయోగించాలన్నది ముఖ్యం.

మన డబ్బును మనం అదుపు చేసుకున్నంత కాలమే మనం ధనవంతులం. అనుకోకుండా ఆయాచితంగా వచ్చిన డబ్బు మీద అదుపు ఉండదు. వెనుకా ముందు ఆలోచించకుండా విచ్చల విడిగా ఖర్చు చేయడం, విలాసాలకు, ఆడంబరాలకు లోనుకావడం వలన అది మిగులకపోవడమే కాకుండా అప్పులకు గురి కావాల్సి వస్తుంది. అందుకొరకు ఆర్థిక అంశాలపై అవగాహన కావాలి. ఫైనాన్సియల్ ప్లానింగ్ అనేది ఉండాలి. ముఖ్యంగా చిన్నప్పటి నుండి పిల్లలకు డబ్బు గురించి 'అదుపు పొదుపు భవిష్యత్తు' అన్న పాఠాలు చెప్పాలి. ఆర్థిక అక్షరాస్యత అవసరం. అది లేనివాళ్ళే అధిక అప్పులు వడ్డీలతో అధోగతి పాలవుతున్నారు.'మ్యాన్ మేడ్ మనీ, మనీ మేడ్ మ్యాన్ మ్యాడ్' అన్నట్టవుతుంది.అందుకొరకు ఎప్పటికప్పుడు ఖర్చులు వ్రాసుకునే అలవాటు చేసుకుంటే ఆచి తూచి ఆడుగు వేసే క్రమశిక్షణ అలవడుతుంది. అప్పులు చేసే అవసరం రాదు.అందుకే అప్పు లేని వాడు అధిక సంపన్నుడు అంటారు. డబ్బుకు ఇష్టాన్ని వ్యామోహంగాను, అలవాటును వ్యసనంగాను మార్చే శక్తి ఉంటుంది. ఔన్నత్యం నుంచి పతనానికి దారి తీయిస్తుంది. సంపాదించిన ధనంలో కొంతైనా అప్పుడప్పుడు ఆధ్యాత్మికంగానో, ధార్మికంగానో లేదా సమాజ శ్రేయస్సుకు గాని ఉపయోగిస్తే మనస్సుకు తృప్తితో పాటు ప్రశాంతత లభిస్తుంది. దాన ధర్మాలకు పాటుపడిన వ్యక్తిగా గుర్తింపు లభిస్తుంది. కాబట్టి ఎదుటివారి క్షేమాన్ని కోరే తత్వం అలవర్చుకోవాలి.

*"కారే రాజులు రాజ్యముల్ గలగదే గర్వోన్నతిం బొందరే*
*వారేరీ సిరి మూటగట్టుకొని పోవం జాలరే భూమిపై.."*

మనిషికి ఎన్ని రాజ్యాలున్నా ఎన్ని సిరి సంపదలున్నా అవేవీ వెంటరావన్న సంగతి తెలుసుకోవాలని పోతన కవి చెప్పినట్టు ఏది శాశ్వతం, ఏది అశాశ్వతం అన్నదాన్ని తెలుసుకుంటే మనిషిలో స్వార్థం నశించి మంచిని కోరే మనుషులుగా గుర్తింపబడి ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు.

*"సర్వే జనాః సుఖినో భవంతు"*

# తన్నీరు మురళీధర్ రావు ఇకలేరు



అఖిల భారత వెలమ సంఘంతో విడదీయరాని బంధం, అనుబంధం ఉన్న 'ఐవా' మాజీ కార్యవర్గ సభ్యులు శ్రీ తన్నీరు మురళీధర్ రావు 2018 నవంబర్ 7న గుండెపోటుతో మరణించారు.

రాజన్న సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామానికి చెందిన స్వర్గీయ మురళీధర్ రావు నాన్ మెడికల్ అసిస్టెంట్ ఉద్యోగంలో పదవీ విరమణ చేశారు. స్వర్గీయ తన్నీరు తిరుపతి రావు, స్వర్గీయ సునంద దంపతుల కుమారుడైన మురళీధర్ రావు 1997 నుండి 1999, 1999 నుండి 2001, 2001 నుండి 2003 వరకు సంఘ కార్యవర్గాలలో కార్యవర్గ సభ్యునిగా ఉన్నారు. నాటి ఆంధ్రప్రదేశ్ వెలమ సంఘం అధ్యక్షులు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు అధ్యక్షతన పనిచేసిన కార్యవర్గంలో వీరు సంఘ పురోభివృద్ధికి, వెలమ సామాజిక వర్గ సంక్షేమానికి విశేష కృషి చేశారు. కుత్బుల్లాపూర్ మండలం బౌరంపేట గ్రామపరిధిలో నిర్మించిన వివిఎన్ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోంలో వీరిపాత్ర చాలా కీలకమైనది.

రాజకీయ చతురత, సేవాభావమే ఊపిరిగా స్వర్గీయ మురళీధర్ రావు నాటి ఏపి వెలమ సంఘం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించారు. నాటి అధ్యక్షులు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగరావుకు సన్నిహిత సహచరులైన వీరు వెలమ సామాజిక వర్గ సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారు.

వీరికి సహధర్మచారిణి నీరజ, కుమారుడు శ్రీ తన్నీరు రాంగోపాల్ రావుతో పాటు తమ్ముడు శ్రీ తన్నీరు గౌతంరావు, సోదరి శ్రీమతి చీటి విజయలున్నారు.

స్వర్గీయ తన్నీరు మురళీధర్ రావు మరణం సంఘానికి తీరని లోటని వారు వెలమ సామాజిక వర్గానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పోతుగల్ గ్రామ ప్రాథమిక సహకార సంఘం ఛైర్మెన్, 'ఐవా' కోశాధికారి శ్రీ తన్నీరు బాపురావు తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

స్వర్గీయ తన్నీరు మురళీధర్ రావు మరణం పట్ల 'ఐవా' కార్యవర్గం ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేసింది.


## అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంటనే కావలెను

పరిపాలనా రంగం, అకౌంట్స్ విభాగంలో మంచి అనుభవం కల్గిన రిటైర్డ్ ఉద్యోగులు కానీ ఉత్సాహం కలిగిన యువతీ, యువకులు గాని అఖిల భారత వెలమ సంఘ కార్యాలయంలో **అడ్మినిస్ట్రేటివ్ అధికారి**గా పని చేయుటకు వెంటనే కావలెను. తెలుగు, ఆంగ్ల భాషలలో మంచి పరిజ్ఞానం కల్గి సేవాభావంతో పని చేయుటకు ఆసక్తి కలిగినవారు ఐవా కార్యాలయంలో తమ బయోడెటాలతో సంప్రదించగలరు. వెములవాడ, బాసరలోని వెలమ చౌల్ట్రీలలో పని చేయుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాతో సంఘ కార్యలయంలో సంప్రదించగలరు.

**అఖిల భారత వెలమ సంఘం**
3-6-432, హిమాయత్‌నగర్, హైదరాబాద్ -500029
ఫోన్ నెం. 040-27637694
E_mail : allindiavelamaassociation@gmail.com

- పుస్కూరు శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి, ఐవా

### ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ ప్రోగ్రాం డైరెక్టర్ ...

# కల్వకుంట్ల జీవన్ రావు పదవీ విరమణ



ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం డైరెక్టర్ శ్రీ కల్వకుంట్ల జీవన్ రావు 2018 డిసెంబర్ 31న పదవీ విరమణ చేశారు.

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సిర్పూర్ గ్రామంలో శ్రీ కల్వకుంట్ల అనంత లక్ష్మీకాంతా రావు, శ్రీమతి సరోజినిదేవి దంపతులకు 5 డిసెంబర్ 1958లో జన్మించారు. వీరి తండ్రి అవినీతి నిరోదక శాఖలో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్‌గా అప్పడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సర్వీసులో పని చేసి పదవీ విరమణ పొందారు.

శ్రీ కె. జీవన్ రావు 1980 మహారాష్ట్రలోని అకోలా పికెవి కళాశాలలో అగ్రికల్చరల్ బిఎస్సీలో డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణత సాధించారు. అదే కళాశాల నుండి 1982లో ఎమ్మెస్సీ చేశారు. 1993 ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డి చేశారు. 1995లో బెల్జియంలోని జెంట్ విశ్వవిద్యాలయం నుండి పిజి టిఇపి చేశారు. హైదరాబాద్ కేంద్రియ విశ్వవిద్యాలయం నుండి పిజి డిఇఎం చేశారు.

నేలలు, నీరు కాలుష్యం, సాయిల్ కెమిస్ట్రీ, పర్టిలిటి, సేంద్రియ వ్యర్థాలను రిసైక్లింగ్ చేయడంలో స్పెషలైజేషన్ చేశారు. 90 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. 26 సమీక్షలు నిర్వహించారు. పిహెచ్‌డి చేసిన మూడేళ్ళ కాలాన్ని మినహాయిస్తే 33న్నరేళ్ళు వివిధ హోదాలలో విధులు నిర్వర్తించారు. ఆరున్నరేళ్ళపాటు పరిశోధనా రంగంలోను 22 ఏళ్ళు బోధనా రంగంలోను, ఐదేళ్ళపాటు పరిపాలనా రంగంలోను శ్రీ కె. జీవన్ రావు సేవలందించారు.

**అదనపు బాధ్యతలు:**

ఎస్ఎస్ఏసి (నేల) విభాగాధిపతిగా రాజేంద్రనగర్‌లో 2011,2014 నుండి 2017 వరకు పనిచేశారు. 2014-2017 వరకు ఇఎస్‌టి (ఫాక్) విభాగాధిపతిగా, 2014-2017 బయోకెమిస్ట్రీ (ఫాక్) విభాగాధిపతిగా నాలుగేళ్ళు పని చేశారు. ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సెల్ ఛైర్మెన్‌గా ఐదేళ్ళు





బాధ్యతలు నిర్వర్తించారు. రాజేంద్రనగర్ కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఇంఛార్జిగా 3 ఏళ్ళు పనిచేశారు. వీరు నిర్వహించిన ఈ బాధ్యతలన్ని అదనపు బాధ్యతలే.

**అవార్డులు-గుర్తింపు:** 1979లో రామన్ ప్రైజు, 1980లో విద్యాప్రకాశన్ రజిత పతకం, 1980లో వసంతరావు నాయక్ మెమోరియల్ ప్రైజు, 1983-85లో భార తీయ వ్యవసాయ పరిశోధనా మండలి సీనియర్ ఫెలోషిప్ అందుకున్నారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ సాయిల్ సైన్స్ న్యూఢిల్లీ వారు పిహెచ్‌డిలో ఉత్తమ పరి శోధనా వ్యాసం సమర్పించినందుకు జోనల్ అవార్డును బహుకరించారు. బెల్జి యంలో 1995లో బిఎడిసి స్కాలర్‌షిప్ అందుకున్నారు. 1995లో అకాడమీ ఆఫ్ ఇన్విరాన్‌మెంటల్ బయోలాజీ బెస్ట్ ప్రజెంటేషన్ సర్టిఫికెట్ అందుకున్నారు. 1996లో హైదరాబాద్ కేంద్రియ విశ్వ విద్యాలయం నుండి ఇన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్‌లో పిజి డిప్లొమా చేసి మెరి టోరియస్ టీచర్ అవార్డునందుకొన్నారు. 2003లో ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్‌లో గౌరవ ఫెలోషిప్, ఫెలో ఆఫ్ ఇండియన్ అసోసియేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ మేనే జ్‌మెంట్, 2005లో లక్నోలో ఫెలో ఆఫ్ అకాడమీ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ బయో లాజీ, న్యూఢిల్లీలోని ఐఐఎఫ్ఎస్ నుండి శిక్షా రత్తన్, 2009లో డా॥ పి.జి. కృష్ణ స్మారక బంగారు పతకం, 2010లో సేట్ మెరిటోరియస్ అవార్డులందుకొన్నారు. 2011,2012లలో న్యూఢిల్లీలోని ఇండి యన్ సొసైటీ సాయిల్ సైన్స్‌లో ఉపాధ్యక్షు లుగా ఉన్నారు. 2011లో గ్రీన్ లీఫ్ అవార్డు, 2011లో ఆంధ్రప్రదేశ్ సైంటిస్ట్ అవార్డు, 2011లో లైఫ్ టైమ్ అచివ్ మెంట్ అవార్డు, 2011లో ఎమినెంట్ ఎద్యుకేషనిస్టు అవార్డునందుకొన్నారు. 2012-2013లో అన్నామలై విశ్వవిద్యా లయంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్‌గా ఉన్నారు. 2014 -2015లో లయోలా అకాడమీ బోర్డు ఆఫ్ స్టడీస్ మెంబర్‌గా ఉన్నారు. 2015-2017,2018-2020 లో ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ స్టేట్ అకాడమి ఆఫ్ సైన్సెస్ మెంబర్‌గా, హైదరాబాద్ చాప్టర్ ఆఫ్ ఇండియన్ సొసైటి ఆఫ్ సాయిల్ సైన్స్ అధ్యక్షునిగా 2015-2018 వరకు ఉన్నారు.

శ్రీ కల్వకుంట్ల జీవన్ రావు 1995లో బెల్జియం, 1997లో అమెరికా, 1998లో ఫ్రాన్స్, 2007లో అమెరికా దేశాలను సంద ర్శించారు. 35 మంది పిజి విద్యార్థులకు ఛైర్మెన్‌గా గైడ్ చేశారు. 75 కాన్ఫరెన్స్ సింపోసియా సెమినార్స్‌లో పాల్గొన్నారు.

**ఇంటర్నేషనల్ ప్రోగ్రాం డైరెక్టర్‌గా:**

2017 నుండి 2018 డిసెంబర్ 31 వరకు అచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ ప్రోగ్రాం డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన సమ యంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న పర్యావరణ మార్పులపై స్పందించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం అంతర్గత, విదేశీ వ్యవహారాలను అనుసంధానం చేశారు. బోధనా సిబ్బంది, పరిపాలనా సిబ్బంది, విద్యార్థులకు విదేశీ సంబంధ వ్యవహారాలపై తగిన సహకారం అందిం చారు. దీనివల్ల విదేశీ విశ్వవిద్యాలయా లకు సంబంధించిన పరిజ్ఞానాన్ని అందించే దిశగా కృషి చేశారు.

విదేశీ వ్యవసాయ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో అనేక పరిశోధన, విస్త రణ కార్యక్రమాలు చేపట్టడంలో ముఖ్య భూమిక పోషించారు. •



## పద్మనాయక స్పెషలిస్టు యువ డాక్టర్ల ...

# ద్వితీయ వార్షికోత్సవ సమ్మేళనం

*కార్పోరేట్ వైద్యం ఖరీదైనా ప్రజలంతా ఈ వైద్యంపైన ఎక్కువ మక్కువ చూపిస్తున్నారు. నేటి యాంత్రిక జీవనంలో సగటు మనిషి తన ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాడు. సామాన్యుడికి మెరుగైన వైద్య చికిత్సలు అందించి ప్రాణదానం చేస్తున్న వైద్యులలో ఆ నారాయణున్ని దర్శిస్తున్నారు. వైద్యరంగంలో వివిధ విభాగాలలో నిష్ణాతులైన పద్మనాయక వెలమ డాక్టర్లు ఈ విశ్వనగరం భాగ్యనగరంలో ఎందరో ఉన్నారు. వారంతా మానవతా దృక్పథంతో వెలమ సామాజిక వర్గంలోని నిరుపేద, మధ్య తరగతి వారికి చేయూతనందించాలనే సంకల్పంతో ముందుకు రావడం అభినందనీయం. ఈ దిశగా వారు చేస్తున్న కృషి ప్రశంసనీయం. వివిధ రంగాలలో నిష్ణాతులైన వైద్యులంతా కలిసి ఏర్పాటు చేసుకొన్న ఇష్టాగోష్టి సమాచారం వెలమ బంధువుల కోసం ప్రత్యేకం...*

కూకట్‌పల్లి వాస్తవ్యులైన శ్రీ నాయినేని వెంకట్రావు, శ్రీమతి సుశీలమ్మ దంపతుల కుమారుడు డా॥ నాయినేని ప్రవీణ్ కుమార్ వీరి సహధర్మ చారిణి రోహిణిల ఆధ్వర్యంలో 2018 నవంబర్ 18న ఎస్‌కెఎన్‌ఆర్ గార్డెన్స్‌లో యువ డాక్టర్ల ద్వితీయ వార్షిక సమావేశం జరిగింది. నగరంలోని దాదాపు 120 మంది పద్మనాయక వెలమ వైద్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ముఖ్యంగా ఈ సమావేశంలో పద్మనాయక వెలమలకు ఏ విధంగా వైద్య సహకారం అందించాలనే విషయంపై చర్చించారు. డాక్టర్ చెన్నమనేని సునీల్ రావు, డా॥ బొంగు విపిన్ పర్యవేక్షణలో సమాజసేవకు ఎలా పాటుపడాలని, పేద విద్యార్థులకు ఎలా చేయూతనందించాలనే విషయంపై చర్చ జరిగింది. పద్మనాయక వెలమ బంధువులకు వైద్యపరంగా ఎలాంటి సహాయ, సహకారాలు, సలహాలు, సూచనలు అందివ్వడానికి వీలుగా వివిధ రంగాలలో నిష్ణాతులైన డాక్టర్ల వివరాలు, ఫోను నంబర్లతో కూడిన డైరెక్టరీని రూపొందించారు. ఈ డైరెక్టరీలో సమగ్ర సమాచారాన్ని పొందుపరిచారు.




పద్మనాయక వెలమ బంధువులకు వైద్య సేవలకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహాయం అందించాలన్నదే ఈ వార్షిక సమావేశ ముఖ్యోద్దేశమని డా॥ నాయినేని ప్రవీణ్ కుమార్, డా॥ రోహిణిలు తెలిపారు.

పద్మనాయక వెలమ బంధువులకు తలెత్తె, ఆరోగ్యపరమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న డాక్టరందరికీ 'ఐవా' హృదయపూర్వక ధన్యవాదాలు

డాక్టర్ శ్రీ సాగి రాధాకృష్ణ రావు గారు పద్మనాయక యువ డాక్టర్ల డైరెక్టరీని ఎంతో శ్రద్ధతో శ్రమకోర్చి రూపొందించారు వారికి ధన్యవాదాలు

**Padmanayaka Doctor's Directory (Hyd)**
Form responses 1 Timesta...
docs.google.com

https://docs.google.com/spreadsheets/d/1jmayWohOG160Aw2sQOZ12Uzzn1Mf6sj9sZdby77NhTc/edit?usp=sharing

తెలుపుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే వారికి వైద్యపరంగా ఏ డాక్టరును సంప్రదించాలన్న విషయంలో సరైన అవగాహన లేకపోవడంతో ఎన్నో ఆర్థికపరమైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. రోగనిర్ధారణకు సంబంధించిన విషయంలోను అనేక సమస్యలున్నాయి. వీటన్నింటికి చక్కటి పరిష్కార మార్గాన్ని చూపేందుకు పద్మనాయక వెలమ డాక్టర్లంతా మానవతాదృక్పథంతో ముందుంటారని డాక్టర్ చెన్నమనేని సునీల్ రావు డా॥ బొంగు విపిన్‌లు తెలిపారు. •







2018 నవంబర్ 18న ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్స్‌లో యువ డాక్టర్ల ద్వితీయ వార్షిక సమావేశంలో పాల్గొన్న నగరంలోని దాదాపు 120 మంది పద్మనాయక వెలమ వైద్యులు

## అంగరంగ వైభవంగా ...

# మంజుల జువెల్స్ షోరూం ప్రారంభోత్సవం



హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ఓల్డ్ అల్మండ్ హౌజ్ రోడ్, రోడ్ నెం. 3, లో మంజుల జువెల్లర్స్ షో రూంను టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటి అధ్యక్షులు, సిరిసిల్ల నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు డిసెంబర్ 30 ఆదివారం రోజున ప్రారంభించారు. డైమండ్ జిమాలజీలో పట్టభద్రురాలైన శ్రీమతి తానిపర్తి మంజులా రావు నిర్వహిస్తున్న అతిపెద్ద రెండవ షోరూంగా ప్రారంభమైనది.

కోనుగోలుదారులకు నాణ్యమైన అభరణాలపై ఆకర్షణీమైన డిస్కొంట్లు ఇవ్వనున్నట్లు శ్రీమతి తానిపర్తి మంజులా రావు తెలిపారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసన మండలిలో విప్ శ్రీ బి. వెంకటేశ్వర్లు, చెన్నూరు శాసన సభ్యులు శ్రీ బాల్క సుమన్, కూకట్‌పల్లి శాసనసభ్యులు శ్రీ మాధవరం కృష్ణారావు, శ్రీ భూపాల్ రెడ్డి, శ్రీ ప్రభాకర్‌రావులతో పాటు అఖిల భారత వెలమ సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ చల్మెడ లక్ష్మినర్సింహా రావు, ఐవా ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు, కోశాధికారి శ్రీ తన్నీరు బాపు రావు, సంఘ మాజీ ఉపాధ్యక్షులు శ్రీ సంకినేని జగన్‌మోహన్ రావు, గత కమిటి, ప్రస్తు కమిటీ కార్యవర్గ సభ్యులు, వెలమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. •

## లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డునందుకొన్న...

# పెన్నారు గ్రూఫ్ అధినేత జోగినిపల్లి నృపేందర్ రావు



పెన్నారు గ్రూఫ్ అధినేత శ్రీ జోగినిపల్లి నృపేందర్ రావుకు హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 2017లో ప్రకటించిన లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును కెఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జస్టిస్ చల్లా కోదండ రామ్ ప్రధానం చేశారు.

కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. 73 ఏళ్ళ శ్రీ నృపేందర్ రావు ఖరగ్‌పూర్ ఐఐటి విద్యార్థి అమెరికాలోని పుర్డే విశ్వవిద్యాలయంలో ఆపరేషన్స్ రీసెర్చ్ అండ్ ఇండస్ట్రీయల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రి చేశారు. వివిధ సంస్థలలో 40 ఏళ్ళ అనుభవం గడించారు. వీటిలో ప్రతిష్టాత్మకమైనవి అమెరికాలోని నేషనల్ క్యాష్ రిజిస్టర్, యూనియన్ కార్బైడ్ ఆఫ్ ఇండియా, నాగార్జున స్టీల్స్ లిమిటెడ్, పెన్నార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఉన్నాయి.

శ్రీ జోగినిపల్లి నృపేందర్ రావుకు లైఫ్ టైమ్ అవార్డు ప్రధానం చేసిన సందర్భంగా 'ఐవా' కార్యవర్గం, వెలమ వైజయంతి వారికి శుభాభినందనలు తెలిపింది. •

## సింగరేణి సంస్థలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ...

# పదవీ విరమణ పొందిన యాచమనేని కాశీరావు



తెలంగాణకే తలమానికంగా నిలిచిన సింగరేణి సంస్థలో శ్రీ యాచమనేని కాశీరావు 1979 ఫిబ్రవరి 30న సిసిసి ప్లాంట్‌లో జూనియర్ ఆపరేటర్‌గా ఉద్యోగంలో చేరారు. మిషినరీ ఆపరేటర్‌గా, సూపర్‌వైజర్‌గా ఐదేళ్లు సిసిసి ప్లాంట్‌లో విధులు నిర్వహించి 1984లో సంస్థ పరంగా జరిగిన ఇంటర్నల్ పరీక్షల్లో విజయం పొంది క్లర్క్‌గా ఆర్కె-6 మైన్‌లో నియమితులయ్యారు. మ్యాన్ వే క్లర్క్, స్పోర్ట్స్ క్లర్క్‌గా, మార్జిన్‌లో ఇలా వివిధ విభాగాలలో క్లర్క్‌గా విధులు నిర్వహించిన శ్రీ కాశీరావు 2011లో ఇదే మైన్‌లో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొందారు. వృత్తిలో ఎంతో క్రమశిక్షణతో పనిచేస్తూ అటు అధికారులతో, ఇటు కార్మికులతో సత్సంబంధాలను కలిగి ఉన్న శ్రీ కాశీరావుకు 2018 మే 1న రాష్ట్ర ప్రభుత్వం చేత శ్రమశక్తి అవార్డును కూడా అందుకున్నారు. అప్పటి కార్మికమంత్రి శ్రీ నాయిని నర్సింహా రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును శ్రీ కాశీరావు స్వీకరించారు.

దాదాపు 40 సంవత్సరాలు సింగరేణి సంస్థలో విధులు నిర్వహించిన శ్రీ కాశీరావు డిప్యూటీ సూపరింటెండెంట్ హోదాలో 2018 నవంబర్ 30న పదవీ విరమణ పొందారు. కాగా శ్రీ కాశీరావు ఐఎన్‌టి యుసి - కాంగ్రెస్‌లలో వివిధ హోదాల్లో పని చేశారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా శ్రీ కాశీరావు ఐదేళ్ళు పనిచేశారు. ఐఎన్‌టియుసి వెంకట్రావు అనుచరుడిగా ఉన్న శ్రీ కాశీరావు ఐఎన్‌టి యుసి ఏరియా సెక్రటరీగా కూడా విధులు నిర్వహించారు.

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో జన్మించిన శ్రీ కాశీరావు బికాం డిగ్రీ పూర్తి చేశారు. కాగా పదవీవిరమణ సందర్భంగా సంస్థ అధికారులు, సహచర ఉద్యోగులు శ్రీ కాశీరావును శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. •






సీతాఫలాల సీజన్ వచ్చేసింది. ఇంతకీ సీతాఫలం మనకు ఎలాంటి ఫలాన్ని ఇస్తుందో తెలుసుకుందాం. తిన్న వెంటనే శక్తినిచ్చే ఫలం సీతాఫలం. కండరాలకు బలాన్ని ఇస్తుంది. విటమిన్ సి పుష్కలంగా ఉండే ఈ పండు వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. లివర్ కాన్సర్, మెదడులో ట్యూమర్స్, బ్రెస్ట్ కాన్సర్ రాకుండా చేసే గుణం సీతాఫలానికుంది. ఈ పండ్లలో బి6 విటమిన్ అధికంగా ఉంటుంది. ఐరన్ అధికంగా ఉండే సీతాఫలాలు తినడం వల్ల అనిమియా రాదు. ఈ ఫలం కళ్ళకు కూడా ఆరోగ్య ప్రదాయినే. జీర్ణక్రియ, చర్మం, వెంట్రుకల ఆరోగ్యానికి ఇది సహకరిస్తుంది. - అంతర్జాలం నుండి...

### హైదరాబాద్ ఈస్ట్ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

# కార్తీక వనభోజన సమారాధన



హైదారాబాద్ఈస్ట్ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18న శ్రీనిధిస్ ఇంపీరియల్ పార్కులో కార్తీక వనభోజన సమారాధన కార్యక్రమాన్ని వెలమ బంధువుల సమక్షంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ వన భోజన కార్యక్రమానికి సద్గురువు శ్రీ షిరిడి సాయినాధుని దివ్యధామం ఆధ్యాత్మిక చింతనా పరిమళాలు తోడు కావడం విశేషం.

కార్యక్రమానికి ముందు శాసనమండలి సభ్యులు, 'ఐవా' అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు,ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు వీరికి శేష వస్త్రాలు బహుకరించి ఆశీర్వదించారు.

వెలమ సంక్షేమ సంఘం హైదరాబాద్ ఈస్ట్ అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాసన మండలి సభ్యులు, 'ఐవా' అధ్యక్షులు శ్రీ తానిపర్తి భాను ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావులు ముఖ్య అతిథులుగా పాల్గొనగా హైదరాబాద్ ఈస్ట్ సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీ పుల్లూరి సత్యనారాయణ రావు, శ్రీ పూస్కూరు శైలేందర్ రావు, శ్రీ ముత్తినేని నవీన్ కుమార్, శ్రీ జోగినిపెల్లి రాజేందర్‌రావు, కార్యనిర్వాహక కార్యదర్శి డా॥ ఎరబెల్లి శ్రీనివాస్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ కటికనేని విద్యాపతి రావు, శ్రీ బచ్చు సురేందర్ రావు, శ్రీ పూస్కూరు శరత్ రావు, శ్రీ ధీకొండ సుధాకర్ రావు, శ్రీ సంకినేని భాస్కర్ రావు, శ్రీ వాల ప్రేం సాగర్ రావు, డిఎస్‌పి శ్రీ నీలగిరి దివ్య చరణ్ రావు, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీ కనపర్తి ప్రదీప్ రావు, ఎస్.ఇ. శ్రీ గోవింద రావు తదితరులు పాల్గొన్నారు.

సంఘ అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు స్వాగతోపన్యాసం చేస్తూ తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న 'ఐవా' అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావులకు, తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన వెలమ ప్రముఖులు, గౌరవ సభ్యులు, బంధు మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమానికి చక్కటి ఆహ్లాదకర వాతావరణంలోని స్థలాన్ని ఎంపిక చేసిన శ్రీ పోలినేని మురళీరావు, శ్రీ బచ్చు సురేందర్ రావులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్తీక వనభోజన సమారాధన కార్యక్రమానికి స్పందించిన దాతలు శ్రీ కడారి నవీన్ రావు, శ్రీ పానుగంటి నరసింహా రావు, శ్రీ వంగపల్లి రామేష్ రావు,శ్రీ మూట ప్రభాకర్ రావు, శ్రీ కనపర్తి ప్రదీప్ రావు, శ్రీ ఎం. సంపత్ రావు, డా॥ఎన్నమనేని విజయ కుమార్, శ్రీ నాగవరపు భుజంగ రావులకు కృతజ్ఞతలు తెలిపారు.





తమ సంఘంలో సభ్యత్వ నమోదును 500 మందిగా నిర్ధేశించుకొన్నామని, ఇప్పటికీ 350 మందికి సభ్యత్వ అవకాశం కల్పించామన్నారు. సంఘ ఆర్థిక లావాదేవీలకు సంబంధించి 3 లక్షల 53 వేల 958 రూపాయలు బ్యాంకులో నిలువగా ఉన్నాయన్నారు. వెలమ సామాజిక వర్గ సమైక్యత కోసం ప్రాంతీయ పరిచయ సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. 2018 జులై 1 నుండి ప్రారంభమైన వెలమ వివాహ వేదికను కోశాధికారి శ్రీ మాదాడి కిషన్ రావు నేతృత్వంలో కొనసాగిస్తున్నామన్నారు.

భవిష్యత్‌లో సంఘ పురోభివృద్ధి కోసం, వివిధ సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించడంతోపాటు కొంత స్థలాన్ని సేకరించటానికి 'ఐవా' సహకారాన్ని ఆయన ఆర్థించారు. సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పుల్లూరి సత్యనారాయణ రావు మాట్లాడుతూ తమ సంఘ పురోభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్న 'ఐవా' అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావులకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీ శ్రీకాంత్ రావును అజాత శత్రువుగా ఆయన అభివర్ణించారు.

'ఐవా' ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీకాంత్ రావు మాట్లాడుతూ హైదరాబాద్ ఈస్ట్ వెలమ సంక్షేమ సంఘం స్థల సేకరణ కోసం తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కార్తీక వనభోజన సమారాధన కార్యక్రమ నిర్వాహకులను వారు అభినందించారు.

ఈ కార్యక్రమానికి డా॥ ఎరబెల్లి శ్రీనివాస్ రావు వాఖ్యాతగా వ్యవహరించారు. దాదాపు 380 మంది వెలమ కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాల మధ్య ఈ వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

తంబోల, మ్యూజికల్ ఛైర్ లాంటి సాంస్కృతిక ఆటలలో పాల్గొని విజేతలైన వారికి సంఘ అధ్యక్షులు శ్రీ జకిలేటి గోపాల్ రావు బహుమతులను ప్రధానం చేశారు. •


**B. Muralidhar Rao**
President (TS)

**B. Arjun Rao** (Secretary)
All India Marriage Bureaus
Welfare Association.
(Reg. No: 47/2010)



Off: 96 18 90 89 89
90 32 90 89 89
90 32 34 90 90
90 32 42 90 90
90 30 92 90 90





Velama's
Free Registration
**Balaji Matrimony**
**బాలాజి మ్యారేజ్ బ్యూరో**
... జన్మ జన్మల బంధం

Velama వెలమ

# రైతు నేస్తం అవార్డు నందుకొన్న ప్రొఫెసర్ శరత్ చంద్ర



ప్రొఫెసర్ అమరవాది శరత్ చంద్ర శ్రీమతి రత్నమాల శ్రీ లక్ష్మణ్ రావు దంపతులకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించినారు. ప్రాథమిక విద్యాభ్యాసం నిజామాబాద్ మరియు హైదరాబాద్‌లో ముగించుకొని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి బివిఎస్సీ పట్టా పుచ్చుకొన్నారు. ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం నుండి ఎంవిఎస్‌సి పట్టా ప్రథమ శ్రేణిలో అందుకొన్నారు. కొంత కాలం పశుసంవర్థక శాఖలో పశు వైద్యాధికారిగా సేవలందించిన తర్వాత 2001లో ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికయ్యారు.

నిజామాబాద్ ఏరువాక కేంద్రంలో విస్తరణ శాస్త్రవేత్తగా పశు పోషణకు సంబంధించిన వివిధ సాంకేతిక అంశాలను, సూచనలను రైతులకు చేరవేయడంలో విశేష కృషి చేసినారు. రైతులకు ఉపయోగపడే విధంగా కొన్ని వందల రైతు శిక్షణా శిబిరాలను నిర్వహించడమే కాకుండా ఎన్నో రేడియో ప్రసంగాలు, టీవీ షోలు, మరియు వ్యవసాయ పత్రికలలో వ్యాసాలు ప్రచురించడం జరిగింది. వారి కృషిని గుర్తించి రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. పదోన్నతి పై వరంగల్ పశు సంవర్ధక పాలిటెక్నిక్ ప్రిన్సిపల్‌గా నియమితులై, పాలిటెక్నిక్ కళాశాల, బాలుర మరియు బాలికల స్వంత భవనాల నిర్మాణం జరిగి ప్రారంభం కాబడినవి. పదోన్నతి పై వారు రాజేంద్రనగర్, హైదరాబాద్ పశు వైద్య కళాశాల లోని, పశు ఉత్పత్తి యాజమాన్య విభాగంలో ప్రొఫెసర్ అండ్ హెడ్‌గా నియమింపబడ్డారు. వారి గైడెన్స్‌లో పలువురు ఎంవిఎస్‌సి మరియు పి.హెచ్‌డి రిసెర్చ్ స్కాలర్లు పని చేస్తున్నారు. శాస్త్రవేత్తలు, విద్యార్థులు మరియు రైతుల ఉపయోగార్థం వారు ప్రముఖ జాతీయ మరియు అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధనా వ్యాసాలూ ప్రచురించినారు. NAARM, NIRD, MANAGE, EEI వంటి ప్రముఖ జాతీయ సంస్థలలో వారు గెస్ట్ ప్రసంగాలు ఇచ్చినారు. ఫ్రాన్స్ దేశంలో NIRS ఉపయోగంపై శిక్షణ పొందినారు. ఫ్రాన్స్ మరియు భారత సంయుక్త పరిశోధన ప్రాజెక్ట్‌లో ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్‌గా పరిశోధనా ప్రాజెక్ట్ సాధించినారు. ప్రస్తుతం పివీ నరసింహా రావు పశువైద్య విశ్వ విద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్, హైదరాబాద్ పశు వైద్య కళాశాల, పశు ఉత్పత్తి యాజమాన్య విభాగ ప్రొఫెసర్ & హెడ్‌గా పని చేస్తున్నారు. పశు పోషణ రంగంలో, రైతుల మరియు విద్యార్థుల సేవలో వారు చేసిన విశేష సేవను గుర్తించి, రైతు నేస్తం ఫౌండేషన్ మరియు ముప్పవరపు ఫౌండేషన్ రైతునేస్తం అవార్డుతో సత్కరించింది.

ఈ అవార్డును వారు భారత గౌరవ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారి చేతుల మీదుగా అందుకొన్నారు. శ్రీ శరత్ చంద్ర మున్ముందు మరిన్ని అవార్డులు అందుకోవాలని వారి సన్నిహితులు ఆకాంక్షించారు.

ప్రొఫెసర్ అమరవాది శరత్ చంద్ర రైతునేస్తం అవార్డు నందుకొన్న సందర్భంగా వారికి అఖిల భారత వెలమ సంఘ కార్యవర్గం మరియు 'వెలమ వైజయంతి' హార్థిక శుభాభినందనలు తెలియజేసింది. ●



# కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం కార్యక్రమాలు

### భూసమస్యకు పరిష్కారం



కరీంనగర్ సమీపంలో రాజీవ్ రహదారి ప్రక్కన ఉన్న సత్యహరిశ్చంద్ర స్మశానవాటిక భూ సమస్యకు సంబంధించి కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం చక్కటి పరిష్కారం కనుగొన్నది. వివాదస్పద పద్దెనిమిదిన్నర గుంటల భూమిని కొనుగోలు చేయడానికి కమిటి నిర్ణయించి సమస్యను సానుకూలంగా పరిష్కరించిందని సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బల్మూరి ప్రసాద్‌రావు తెలిపారు.

ఇరుకుల్లలోని వృద్ధాశ్రమము, బాలుర వసతి గృహానికి ఉన్న లో వోల్టేజీ సమస్యను పరిష్కరించవలసిందిగా విద్యుత్ శాఖ ఎఇ, డిఇ, ఎస్ఇ లకు విజ్ఞప్తి చేయగా వారు సానుకూలంగా స్పందించి ఒక వారం లోపలే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగించడంతో సమస్య తీరిపోయిందని శ్రీ ప్రసాద్ రావు తెలిపారు.

### గంద్ర రాజేందర్ రావు కుటుంబానికి ఆర్థిక సహాయం

రహదారి ప్రమాదంలో మరణించిన గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ గంద్ర రాజేందర్ రావు కుటుంబానికి డిసెంబర్ 18న పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం పక్షాన 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు శ్రీ బల్మూరి ప్రసాద్ రావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు శ్రీ బుద్ధినేని నర్సింగ రావు, సంయుక్త కార్యదర్శి శ్రీ గంద్ర కమలాకర్ రావు, కోశాధికారి శ్రీ బుద్ధినేని గోపాల్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ గంద్ర రఘునాథ రావు, శ్రీ పీచర నరేందర్ రావు, శ్రీ బోయినిపల్లి అశోక్ రావు, శ్రీ పొల్సాని జగదీశ్వర్ రావు, శ్రీ సుంకిశాల గోపాల్ రావు, శ్రీ సాగి సతీష్ రావు, శ్రీ ఆలూరి ఆనంద్ రావు, శ్రీ వంగపెల్లి వెంకట నారాయణ రావు, శ్రీ బోయినిపల్లి సూర్య కుమార్,శ్రీ గంద్ర భాస్కర్ రావు, శ్రీమతి బోయినిపల్లి గీత, శ్రీమతి చెన్నమనేని శ్రీలతలు పాల్గొన్నారని తెలిపారు.

### వివాహ పరిచయ వేదిక :

కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో వెలమ వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేశారు. ఆసక్తి గల వెలమ బంధువులు తమ పిల్లల వివరాలను ఇచ్చి సభ్యులుగా నమోదు చేయించుకోవాలని సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బల్మూరు ప్రసాద రావు తెలిపారు. ఈ వేదిక ద్వారా ఒక వివాహ బంధాన్ని కుదర్చడం జరిగిందని మ్యారేజ్ బ్యూరో కన్వీనర్ శ్రీ సుంకిశాల గోపాల్ రావు తెలిపారు. వివాహ పరిచయ వేదిక గురించి తెలుసుకునేందుకు 8790104547 నంబరును సంప్రదించాలన్నారు.



### ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

# అంగరంగ వైభవంగా కార్తీక వన సమారాధన



ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2 డిసెంబర్ 2018న వనభోజన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వెలమ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కార్తీకమాస వన సమారాధనలో భాగంగా ఉదయం 9.30 నిమిషాలకు ఉసిరి, తులసి మొక్కల దగ్గర సంఘ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు- అరుణ దంపతులు, శ్రీ పేరాల సత్య నారాయణ రావు- రాణి మరియు శ్రీ చెలికాని శ్రీనివాస రావు - విమల దంపతులు శ్రీ శర్మగారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజానంతరం సోదరీమణులంతా సామూహికంగా విష్ణు సహస్రనామాలు రాగయుక్తంగా ఆలపించారు.

స్వాగత వచనాలలో భాగంగా శ్రీ చెలికాని హనుమంత రావు మాట్లాడుతూ కార్తీక వనసామారాధనలో భాగంగా వనభోజనాలు చేసినట్లయితే వనంలోని ఫలవృక్షాలతో పాటు ఉసిరివృక్షం క్రింద వంట చేసుకొని శివునికి పూజాధికాలు నిర్వహించి బంధువులు, స్నేహితులతో కలిసి భోజనం చేసినట్లయితే ఆరోగ్యంతో పాటు, ఐశ్వర్యం సమకూరుతుందని పురాణాలు తెలియజేస్తున్నాయని, వీటి వలన మనందరిలో ఐక్యతాభావం పెంపొందుతుందని తెలిపారు. వన భోజనాలలో అంతా కలిసి ప్రకృతిని ఆస్వాదిస్తూ, ఆరాధిస్తూ అమృతతుల్యమైన ఆహారాన్ని సేవించడమే వీటి ప్రత్యేకత అని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు, గౌరవ అతిథులుగా పశ్చిమ గోదావరి వెలమ సంఘ అధ్యక్షులు శ్రీ దామెర రంగారావు, వరంగల్ జిల్లా వెలమ సంఘ అధ్యక్షులు శ్రీ పేరాల మధుసూదన్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ పల్లెపాటి విద్యాసాగర్ రావు, సత్తుపల్లి సంఘం అధ్యక్షులు శ్రీ దామెర రమేష్, ఖమ్మం జిల్లా వెలమ సంఘం ప్రధాన కార్యదర్శి, 'ఐవా' కార్యవర్గ సభ్యులు శ్రీ రామడుగు సీతారామారావు,ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోన శ్రీలత, ఖమ్మం వెలమ సంఘం కోశాధికారి శ్రీ పగిడిమర్రి వెంకటేశ్వర్ రావు, ఖమ్మం వెలమ సంఘ మాజీ అధ్యక్షులు శ్రీ పులిగుండ్ల సురేష్ బాబు, శ్రీ వాడపల్లి వీరేందర్ రావు, రిటైర్డ్ ఎంఆర్ఓ శ్రీ రామడుగు రవీందర్ రావులను వేదిక మీదకు ఆహ్వానించారు.

స్వర్గీయ జలగం వెంగళ రావు చిత్రపటానికి అధ్యక్షులతో పాటు గౌరవ అతిథులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.

సభాధ్యక్షులు శ్రీ సాగి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ఖమ్మంలో గత 8 ఏళ్ళ క్రితం ఏడుగురు సభ్యులతో సంఘం స్థాపించటం జరిగినదని తదుపరి సంఘ





సభ్యులను అధిక సంఖ్యలో చేర్చామని తెలుపుతూ స్థాపించిన నాటి నుండి ప్రతి సంవత్సరం కార్తీక వన భోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, నూతనోత్సాహంతో ఈ కార్యక్రమానికి వెలమ బంధువులంతా తరలి రావడం ఆనందదాయకమన్నారు.'ఐవా' షెడ్యుల్ ప్రకారం ఖమ్మం సంఘం ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలు చక్కగా నిర్వహించుకొంటున్నామని తెలిపారు. ఉన్నత చదువులు చదువుతున్న పేద వెలమ విద్యార్థులకు ఐవా, కెప్టెన్ జలగం రామారావు సతీమణి స్వర్గీయ శిరీష మెమోరియల్ ద్వారా ఉపకార వేతనాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. కళ్యాణ మంటప స్థల సేకరణకు చేసిన ఋణాలను తీర్చాడానికి సభ్యులు ఆర్థికంగా సహకరించాలని కోరారు. అలాగే గత అధ్యక్షులు సంఘానికి అందించిన సేవలను కొనియాడారు.

అనంతరం గౌరవ అతిథులు శ్రీ దామెర రంగారావు, శ్రీ పేరాల మధుసూదన్ రావు, శ్రీ దామెర రమేష్, శ్రీ పులిగుండ్ల సురేష్ బాబు, శ్రీ వాడపల్లి వీరేందర్ రావు, శ్రీ తక్కళ్ళపల్లి శేషగిరి రావు, శ్రీమతి పులిగుండ్ల స్వర్ణలతలు ప్రసంగిస్తూ ఖమ్మం వెలమ సంఘం అన్ని కార్యక్రమాలు చక్కగా నిర్వహిస్తుందని, వెలమ సామాజికవర్గానికి ఇతోధిక సేవలందించడంలో అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు.

ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీ రామడుగు సీతారామా రావు మాట్లాడుతూ సభ్యుల సహాయ సహకారాలతోనే అనతి కాలంలోనే మన సంఘానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇప్పించడంతో పాటు, అడాప్ట్ ది స్టూడెంట్ క్రింద వెంకటేశ్వర్ రావుకు అవకాశం కల్పించి ఐవా ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందించుట జరుగుతున్నదని సంఘ పురోభివృద్ధికి పెద్దల, దాతల దాతృత్వం చాలా ప్రధానమని తెలిపారు.

ఐవా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గోనె స్వర్ణలత మాట్లాడుతూ వెలమ సామాజిక వర్గంలో జన్మించడం పూర్వజన్మలలో చేసుకొన్న పుణ్యఫలమని, అవసరమైన వారికి మనమంతా సహాయ పడే విధంగా సంఘాల ద్వారా లేక వ్యక్తిగతంగా సహాయపడి సామాజిక వర్గ పేద పిల్లలకు సహకరించాలని కోరారు.

తదుపరి వేదికను అలంకరించిన పెద్దలంతా కలిసి 2019 క్యాలెండర్‌ను ఆవిష్కరించుట జరిగినది. క్యాలెండర్ ప్రింటు చేయుటకు ఆర్థిక సహాయం అందించిన వారందరికీ అధ్యక్షులు ధన్యవాదాలు తెలియజేశారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం గౌరవ అతిథులను శాలువాలతో సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి విరాళాలందించిన దాతలు శ్రీ రాంపెల్లి రంగారావు, శ్రీ రామడుగు రవీందర్ రావు, శ్రీ జూపల్లి కమలామనోహర్ రావులకు, కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

సన్మాన కార్యక్రమానంతరం షడ్రషోపేతమైన వనభోజనాలను ఆరగించారు. అనంతరం ఆటపాటలతో పాటు తంబోలా మరియు కొన్ని సాంస్కృతిక పరమైన ఆటలతో కోలాహలంగా సాగింది.

శ్రీమతి చింతల ఉదయశ్రీ వందన సమర్పణతో కార్తీక వనసమారాధన కార్యక్రమం ముగిసింది.



# తాంద్ర మరియు రంగినేని వారి వివాహ విందు



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగెళ్ళపల్లి మండల పరిధిలోని నేరెళ్ళ గ్రామానికి చెందిన శ్రీ తాంద్ర సూర్యారావు, శ్రీమతి సుశీల దంపతుల కనిష్ట పుత్రుడు డా॥ అభిషేక్ వివాహం నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు గ్రామానికి చెందిన శ్రీ రంగినేని విజయమోహన్ రావు శ్రీమతి సుమతి దంపతుల ఏకైక కుమార్తె డా॥ నిర్మలతో 2018 డిసెంబర్ 26న హైదరాబాద్‌లోని ఫోర్డ్ గ్రాండ్ (శంషాబాద్)లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రముఖ రాజకీయ వేత్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

తాంద్ర మరియు రంగినేనివారి వివాహ విందు కార్యక్రమానికి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారు హాజరై డా॥ అభిషేక్ (నేరెళ్ళ గ్రామం) దంపతులను ఆశీర్వదించారు. శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారు ఈ విందులో పాల్గొన్న బంధుమిత్రులను పేరుపేరున పలుకరించి ఫోటోలు దిగారు.

ఇంకా ఈ వివాహ విందులో చెన్నూరు నియోజక వర్గ శాసనసభ్యులు శ్రీ బాల్క సుమన్, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలు నవ వధూవరులను ఆశీర్వదించారు.

JD Rao
9989781888

(FREE SERVICE ONLY)

GAAYATHREE
Velama Marriage Bureau

'Iam not a Creator just Introducer'

# 10-3, Plot No. 14, East Maredpally, Mahendra Hills, Sec-bad.
E-mail: gaayathreemarriagebureau@gmail.com

### జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో...

# 2019 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో పద్మనాయక కళ్యాణ మండపంలో 2019 కాలమాని (క్యాలెండర్) ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసన సభ్యులు డా॥ మకునూరు సంజయ్ కుమార్ ప్రసంగిస్తూ ఉన్నత విద్యలను అభ్యసించాలని ఆసక్తి ఉన్నా కుటుంబ ఆర్థిక నేపథ్యం వల్ల చాలా మంది అగ్ర వర్ణ యువకులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. అలాంటి యువతకు సంఘాలు చేయూతనివ్వాలని వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలన్నారు. వెలమ కుల పేద విద్యార్థులతో పాటుగా ఇతర కుల పేదవిద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు కూడా ఉపకార వేతనాలు అందించాలని వారు కోరారు. ఈ నూతన సంవత్సరం అందరికీ శుభం చేకూర్చాలని, ఆయురారోగ్యాలతో పాటు సిరిసంపదలు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బోయినిపల్లి ఆనందరావు, కోశాధికారి శ్రీ ఐల్నేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీ రవికుమార్, శ్రీ రామారావు, సంఘటిత కార్యదర్శులు శ్రీ దివాకర్ రావు, శ్రీ శ్రీధర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీ ఎం. శ్రీనివాస రావు, శ్రీ వి. శ్రీనివాస రావు, శ్రీ హరిక్రిష్ణా రావు, శ్రీ కరుణాకర్ రావు, శ్రీ రాజేందర్‌రావు, శ్రీ రవికుమార్ రావు, శ్రీమతి వినీత, శ్రీమతి మంజుల, మాజీ అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు, శ్రీ రాజేశ్వర్ రావు, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ నరేందర్ రావు, శ్రీ సుధాకర్ రావు, శ్రీమతి జలజ, శ్రీమతి పద్మ తదితరులు పాల్గొన్నారు. •

### జగిత్యాల వెలమ సంక్షేమ మండలి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ...

# వొద్దినేని పురుషోత్తం రావు, బోయినిపల్లి ఆనంద్ రావు



జగిత్యాల వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులుగా శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బోయిని పల్లి ఆనంద్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సేవాభావమే ఊపిరిగా గత ఎన్నో ఏళ్ళుగా జగిత్యాల వెలమ సంఘానికి, వెలమ బంధువులకు సేవలందిస్తున్న వీరికి 'ఐవా' కార్యకలాపాలతో పత్యక్ష అనుబంధం ఉంది. శ్రీ పురుషోత్తమ రావు ఐవా సీనియర్ మెంబర్. అలాగే శ్రీ ఆనంద్ రావు 'వెలమ వైజయంతి' ద్వైమాసిక పత్రికకు సమాచారం అందివ్వడమే కాకుండా పత్రిక పురోభివృద్ధికోసం ప్రకటనలను సేకరించి 'వెలమ వైజయంతి' ఆర్థిక పరిపుష్టికి దోహదపడుతున్నారు. సంఘ సేవే పరమావధిగా భావించే శ్రీ పురుషోత్తమ రావు అధ్యక్షులుగా, సదా వెలమ సామాజికవర్గ సేవలో తరించే శ్రీ ఆనంద రావు ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల జగిత్యాల వెలమ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. జగిత్యాల వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని 'ఐవా' కార్యవర్గం అభినందించింది. •

### జగిత్యాల వెలమ సంక్షేమ మండలికి ఏకగ్రీవంగా ఎన్నికైన ...

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



తేది 28 డిసెంబర్ 2018న వెలమ సంక్షేమ మండలి నూతన కార్యవర్గం (2018-20) ప్రమాణ స్వీకారం స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగినది. ఇట్టి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన స్థానిక జగిత్యాల శాసన సభ్యులు డా॥ మకునూరు సంజయ్ కుమార్, శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు పాల్గొన్నారు.

జగిత్యాల నియోజకవర్గ శాసన సభ్యులు డా॥ సంజయ్‌కుమార్ ప్రసంగిస్తూ వెలమలు సమాజసేవలో ముందుండాలని, ఇతర కులస్థులకు ఆదర్శంగా ఉండి అందరిని కలుపుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కొరకు సంఘం కృషి చేయాలని వారు కోరారు. వృద్ధాశ్రమ నిర్మాణంలో తమవంతు కృషి ఉంటుందని తెలిపారు.

మరో అతిథి కోరుట్ల శాసనసభ్యులు శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రసంగిస్తూ గత నాలుగు పర్యాయాలు నన్ను గెలిపించడంలో అందరితోపాటు వెలమ కులస్థులు కూడా భాగం పంచుకున్నారని తెలియజేస్తూ వృద్ధాశ్రమ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని, నిర్మాణం త్వరగా మొదలుపెట్టాలని కోరుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఎంపి శ్రీమతి కవిత గార్ల సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

నూతన కార్యవర్గం చేత ఎన్నికల అధికారి శ్రీ కొలుగూరి దామోదర్‌రావు, శ్రీ వెంకటేశ్వర్ రావు, శ్రీ రామకృష్ణా రావులు ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా శ్రీ వొద్దినేని పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బోయినపల్లి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులుగా శ్రీ సాగి రామారావు, శ్రీ చిట్నేని రవికుమార్, కోశాధికారిగా శ్రీ అయిల్నేని రవీందర్ రావు, సంఘటిత కార్యదర్శులుగా శ్రీ సాగి శ్రీధర్ రావు, శ్రీ బండారి దివాకర్ రావు, కార్యవర్గ సభ్యులుగా శ్రీ మెన్నేని శ్రీనివాస్ రావు, శ్రీ వక్రాల శ్రీనివాస్ రావు, శ్రీ అల్లాల హరికృష్ణ రావు, శ్రీ అయిల్నేని కరుణాకర్ రావు, శ్రీ మిట్టపెల్లి రాజేందర్ రావు, శ్రీ చిట్నేని రవికుమార్, శ్రీమతి కొండపల్కుల వినీత, శ్రీమతి మెన్నేని మంజుల ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణ స్వీకారం అనంతరం ముఖ్య అతిథులు, శాసన సభ్యులు డా॥ మకునూరు సంజయ్‌కుమార్, కోరుట్ల శాసన సభ్యులు శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావులను శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించడం జరిగింది.

తర్వాత 2016-18 కార్యవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సలహా కమిటీ సభ్యులు శ్రీ గంద్ర రాఘవేందర్ రావు, శ్రీ ఎన్నమనేని రాజేశ్వర్ రావు, శ్రీ ముప్పాల రాంచందర్ రావు, వెలమ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల పద్మనాయక వెలమ సంఘం నూతన కార్యవర్గం



సిరిసిల్ల పద్మనాయక వెలమ సంఘం నూతన కార్యవర్గ అధ్యక్షులుగా శ్రీ చిక్కాల రామారావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ జూపల్లి మల్లారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ చిక్కాల రామారావు తంగెళ్ళపల్లి మండలం కట్కూరు గ్రామంలో స్వర్గీయ చంద్రశేఖర్‌రావు శ్రీమతి మధురమ్మ దంపతలుకు 1963 మార్చి 5న జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం కందుకూరు గ్రామంలో పూర్తిచేయగా సెకండరీ, ఇంటర్మీడియెట్ సిరిసిల్లలో పూర్తి చేశారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ న్యూ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో బిఏ డిగ్రీ చేశారు. 1995 నుండి 2003 వరకు కట్కూరు సింగిల్ విండో ఛైర్మెన్‌గా రైతాంగానికి సేవలందించారు. 2001 వరకు తెలుగుదేశం పార్టీలో ఉన్న శ్రీ రామారావు టిఆర్‌ఎస్ ఆవిర్భావం నుండి ఆ పార్టీలో ఉంటున్నారు. 2002 నుండి 2007 వరకు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 2007 జనవరి 20 నుండి 2010 అక్టోబర్ 10వరకు సిరిసిల్లా 'సెస్' ఛైర్మెన్‌గా వ్యవహరించారు. 2009లో సిరిసిల్లా టిఆర్ ఎస్ టిక్కెట్టును ఆశించారు. శ్రీ కెటిఆర్ సిరిసిల్ల నుండి పోటీ చేస్తాననడంతో ఆయనకు మద్దతుగా తన ప్రయత్నాన్ని విరమించుకొన్నారు. వీరికి సహధర్మచారిణి శ్రీమతి శోభ ఒక కుమారుడు అశ్విన్ కుమార్, కూతురు హారిణిలున్నారు.

ప్రధానకార్యదర్శి శ్రీ జూపల్లి మల్లారావు 1948 అక్టోబర్ 13న తంగెళ్ళపల్లి మండలం కస్బెకట్కూరు గ్రామంలో శ్రీ జూపల్లి రామారావు శ్రీమతి జూపల్లి పాపమ్మలకు జన్మించారు. బికాం పట్టభద్రులైన వీరు 1981 నుండి 1986 వరకు గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. 1987 నుండి 2008 వరకు హైదరాబాద్‌లో జీవిత భీమాసంస్థలో డెవలప్‌మెంట్ అధికారిగా పనిచేశారు. 'ఐవా'తో అనుబంధం ఉన్న వీరికి సహధర్మచారిణి శ్రీమతి జూపల్లి ఇందిర, ఒక కుమారుడు జూపల్లి అనిల్ కుమార్, ఇద్దరు కూతుళ్ళు సునీత, స్వప్నలున్నారు.

**నూతన కార్యవర్గం:** అధ్యక్షులుగా శ్రీ చిక్కాల రామారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ దశరథ రావు, శ్రీ ఎం. శ్రీనివాస రావు, శ్రీమతి బి. మేఘమాల, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. మాల్లా రావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ సిహెచ్ రాఘువేందర్ రావు, శ్రీ వి. రామారావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా శ్రీ జె. అమరేందర్ రావు, కోశాధికారిగా టి. బుచ్చారావులతో పాటు కార్యవర్గ సభ్యులుగా శ్రీ కె. వెంకట్రావు, శ్రీ ఎం. భూపతి రావు, శ్రీ జె. విష్ణుకుమార్ రావు, శ్రీ ఎస్. సుందర్ రావు, శ్రీమతి జె. పద్మాదేవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.





## ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థ ప్రవేశం పొందిన వీరమనేని జితేంద్ర

హైదరాబాద్‌లో నివాసమున్న నల్గొండ జిల్లా దేవరకొండ ప్రాంతములోని పెండ్లి పాకలకు చెందిన జితేంద్ర వీరమనేనికి ఫ్రాన్స్ ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థ, డాటా సైన్స్ & బిజినెస్ అనలేటిక్స్‌లో ప్రపంచంలోనే 4వ స్థానములో ఉన్న ఎస్సేక్ అనలేటిక్స్‌కి ఉన్నత విద్యను అభ్యసించడానికి సీటు రావడం జరిగింది. రాబోవు రోజులలో డాటా సైన్స్ & బిజినెస్ అనలేటిక్స్‌కి ప్రపంచంలో మంచి అవకాశాలు ఉండచ్చని అత్యధికుల భావన. జితేంద్ర తల్లి శ్రీమతి గీత వీరమనేని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు, తండ్రి ప్రపంచ ప్రఖ్యాత వాస్తు & జ్యోతిష శాస్త్రవేత్త ఆచార్య డా. వీరమనేని వేణుగోపాల్ రావు. సహోదరి చి. చైత్ర వైద్య విద్యను అభ్యసిస్తున్నది.

# అంగరంగ వైభవంగా వనభోజన సమారాధన



పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లి గూడెం మండల పరిధిలోని చిన తాడేపల్లి మేయిన్ రోడ్డులో ఉన్న తాంద్ర పాపారాయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొట్లపల్లి కళ్యాణ మండపం నందు 2018 నవంబర్ 11న 19వ వార్షికోత్సవ కార్తీక వనభోజన సమారాధన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు జిల్లాలోని పద్మనాయక వెలమ సోదర, సోదరీమణులు సకుటుంబ సమేతంగా హాజరయ్యారు. కార్తీక వనభోజన సమారాధన కార్యక్రమం అనంతరం పిల్లలకు, పెద్దలకు ఆటల, పాటల పోటీలు నిర్వహించారు. వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేసి ఆహుతులందరినీ అలరించారు.

'కలహ భోజనాలు మానుకొందాం. అందరం కలిసి భోజనం చేద్దాం' అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ హృద్రోగ నిపుణులు డా॥ దామెర శేషగిరి రావు విశిష్ట అతిథిగా ద్వారకా తిరుమల దేవస్థానం ఛైర్మెన్, వంశ పారంపర్య ధర్మకర్త, మైలవరం జమీందార్ శ్రీ ఎస్.వి. సుధాకర్ రావు, గౌరవ అతిథిగా ఖమ్మం జిల్లా పద్మనాయక వెలమ సంఘం ప్రధాన కార్యదర్శి, 'ఐవా' కార్యవర్గ సభ్యులు శ్రీ రామడుగు సీతారామారావులు హాజరయ్యారు.

వనభోజన కార్యక్రమం సందర్భంగా ఉదయం 9 గం॥ల నుండి 10 గం॥ల వరకు అల్పాహారం, పది నుండి పదిన్నర గంటల వరకు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. 10.30 నిమిషాల నుండి 11.30 నిమిషాల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. 11.30 నుండి 1.30 నిమిషాల వరకు వక్తల ప్రసంగాలు, పేద విద్యార్థినీ విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం జరిగింది.

కార్తీక వనభోజన ఆర్గనైజింగ్ కమిటి చేసిన ఏర్పాట్లు ఆహుతులకు ఎంతో సంతృప్తి నిచ్చాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగిస్తూ పద్మనాయక వెలమలు ఎంతో కీర్తి ప్రతిష్టలను గడించారన్నారు. పద్మంలోని పసిడి రేకుల్లా కలిసి జీవించాలని పిలుపునిచ్చారు. కార్తీక వనభోజన సమారాధన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మన సామాజికవర్గ సమైక్యత, సంఘటిత శక్తి బయటి కొస్తుందన్నారు. పరిచయాలు పెరగడానికి దోహదపడే ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమని, ఈ విషయంలో కార్తీక వనభోజన ఆర్గనైజింగ్ కమిటిని ముఖ్య అతిథి డా॥ శేషగిరిరావు ప్రసంశలతో ముంచెత్తారు.

ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి 'ఐవా' మాజీకార్యవర్గ సభ్యురాలు శ్రీమతి పొనుగోటి భవానితో పాటు స్థానిక వెలమ బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. •



## న్యాయవాద వృత్తిలో తనదైన ముద్ర వేస్తోన్న ...

# శ్రీ బల్గూరి మురళీధర్ రావు

సవాళ్ళతో కూడుకున్న న్యాయవాద వృత్తిలో ఈ మధ్యకాలంలో రాణిస్తున్న అతికొద్ది మంది ప్రముఖ న్యాయవాదుల్లో చెప్పుకోదగ్గ పేరు శ్రీ బల్గూరి మురళీధర్ రావు మరియు ఆయన స్థాపించిన BMR Law Offices సంస్థది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఈ సంస్థను స్థాపించిన అనతి కాలంలోనే జాతీయ, అంతర్జాతీయ స్థాయి లా ఫర్మ్‌లకు ధీటుగా ఉండే విధంగా BMR సంస్థను ఆయన తీర్చిదిద్దారు. తాను చిన్నతనం నుంచి అలవర్చుకున్న దాతృత్వ మనస్తత్వం ఉండడంవల్ల, న్యాయం పొందడం ప్రజలందరి జన్మహక్కు, వివక్ష లేకుండా ప్రతి మారుమూల గ్రామాలకు న్యాయమందాలనే దృఢమైన కోరిక తనలో బలంగా నాటుకు పోవడంవల్ల ఇది సాధ్యపడింది.

న్యాయవాద వృత్తిలో కఠినమైన, సంక్లిష్టమైన రంగాలుగా పేరుగాంచిన రెవెన్యూ లా, కన్‌స్ట్రక్షన్ లా, కార్పోరేట్ లా, కమర్షియల్ లిటిగేషన్, ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిసోల్యూషన్ (ADR), సైబర్ అండ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ (IPR) రంగాల్లో ఆయనకు అపారమైన అనుభవం ఉంది. హైదరాబాద్‌లోని అనేక సాఫ్ట్‌వేర్ మరియు రియల్ ఎస్టేట్ కంపెనీలకు సంబంధించిన న్యాయ సమస్యలను పరిష్కరించడంద్వారా BMR Law Offices కార్పోరేట్ రంగంపై అనతి కాలంలోనే తనదైన ముద్రను వేసింది. కొన్నిసార్లు చిన్న తప్పిదాల మూలంగా సమస్యల్లో అన్యాయంగా ఇరుక్కుపోయిన ఆమాయకులను ఇలాంటి సమస్యల నుంచి చాకచక్యంగా తప్పించి వారి మొఖాల్లో చిరునవ్వు చూసేవరకు BMR Law Offices టీం సభ్యులు కంటి మీద నిద్రలేకుండా శ్రమిస్తారు. ప్రతి కేసును పరిష్కరించడంలో ఈ సంస్థ పాటించే మెళకువలు, సంస్థలోని సభ్యుల బృందం పడే శ్రమ, ఎంతో మంది క్లయింట్‌లకు ఊరటనిస్తోంది.

నేను ఒక్కడినే బాగుండాలి అని అనుకునే ప్రస్తుత కాలంలో తన తోటి యువ అడ్వకేట్లకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటూ మెళకువలు నేర్పుతూ వారు వృత్తిలో స్వాతంత్రంగా రాణించేవిధంగా శ్రీ మురళీధర్ రావు ప్రోత్సహిస్తున్నారు. అనతి కాలంలోనే ఎంతో అనుభవమున్న ఒక తరం న్యాయవాదులకు ధీటుగా పనిచేస్తూ అన్యాయాన్ని తన మనోధైర్యం, తెలివి తేటలతో ఎదుర్కొనే సత్తాగల సభ్యులున్న సంస్థ BMR Law Offices.

న్యాయవాద వృత్తితోనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపడం సాధ్యమవుతుందని బలంగా నమ్మే శ్రీ మురళీధర్ రావు జీవిత ఏకైక లక్ష్యం తన న్యాయసేవా సంస్థ ద్వారా నాణ్యమైన సేవలను సామాన్యుడికి అందుబాటులోకి తేవడం. దేశంలోని న్యాయ వ్యవస్థ, న్యాయసేవలను గురించి ప్రతి వ్యక్తికీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఉండే వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన బలంగా నమ్ముతారు. ఈ లక్ష్యంతోనే సామాన్యులకు, పేదవారికి సంబంధించిన ఎన్నో కేసులను సత్వరంగా మురళీధర్ రావు తన సంస్థ BMR Law Offices ఆధ్వర్యంలో పరిష్కరించారు. BMR



Law Offices కు న్యాయ సహాయం కోసం వచ్చే ప్రతి వ్యక్తికైనా, కంపెనీకైనా ‘మాకు న్యాయం లభించే మొదటి, ఆఖరి మెట్టు ఇదే’ అనే విశ్వాసాన్ని ఆయా వ్యక్తులు, సంస్థలలో కల్పించడంలో ఈ సంస్థ విజయం సాధించింది. ఇందుకు నిదర్శనం ఈ సంస్థకున్న అనుభవం, ఈ సంస్థ అందించిన సేవలతో పరిష్కరించబడిన ఎన్నో కేసులు ఉండడమే.

శ్రీ బల్గూరి మురళీధర్ రావు వరంగల్ జిల్లా రంగాపూర్ గ్రామానికి చెందిన బుచ్చి రామారావు, సుగుణా దేవి దంపతులకు మార్చి 6, 1978వ సంవత్సరంలో జన్మించారు. వీరి సతీమణి పేరు అర్చన బల్గూరి. ఈమె ప్రస్తుతం ఒక ప్రముఖ ఐటీ కంపెనీలో ఉన్నత పదవిలో పని చేస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మొదటి కూతురు అమ్రిత రావు, రెండో కుతురు ఆశ్రిత రావు.

న్యాయవాద వృత్తిలోకి రాకముందు శ్రీ మురళీధర్ రావు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఈ సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా.. జరిగిన రాష్ట్రవ్యాప్త ఆందో

ఉనలో చురుకుగా పాల్గొనడమే కాకుండా తనవెంటా అనేక మంది నడిచేలా చేసి, రాష్ట్ర సాధనలో తనవంతు పాత్రను ఆయన పోషించారు. అంతకు ముందు ఆయన సాఫ్ట్‌వేర్ రంగ నిపుణునిగా 10 ఏళ్ళ పాటు అనేక ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలలో పని చేశారు. ఈ కంపెనీల ప్రతినిధిగా ప్రపంచంలోని అనేక దేశాలలో కూడా మురళీధర్ రావు వృత్తి బాధ్యతలు నిర్వహించారు. ఈ కంపెనీలలో ఒక సాఫ్ట్‌వేర్ రంగ నిపుణునిగా తాను సంపాదించిన అనుభవంతో పాటు తన LLB, MBA డిగ్రీలు, Cyber and IPR రంగంలో చేసిన పిజీ కోర్సు ఆ తర్వాత కాలంలో ఆయనను ఒక మంచి న్యాయవాదిగా పేరును తేవడమే కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయి కంపెనీలకు లీగల్ కన్సలెంట్‌గా, లీగల్ అడ్వైజర్‌గా కూడా మార్చింది. తాను చేస్తోన్న సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వం శ్రీ బల్లూరిని తన సంస్థ అయిన ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాలోని సలహా సంఘం సభ్యునిగా నియమించింది. శ్రీ మురళీధర్ రావు వెలమ సంఘానికి సంబంధించిన ప్రతి ఒక్క కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా సంఘం మరింత అభివృద్ధి చెందడానికి తనవంతు సహకారాన్ని అందిస్తున్నారు. అంతేకాకుండా తన దగ్గరకు సాయం అర్థిస్తూ వచ్చే అన్నివర్గాలలోని పేదవారికి తనకు తోచిన సాయాన్ని చేయడంలో కూడా ఆయన ఎప్పుడూ ముందుంటారు.

www.bmrlawoffices.com

### రెండవసారి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన...

# దాదన్నగారి మధుసూదన్ రావు



శ్రీ దాదన్నగారి మధుసూదన్ రావు రెండవ సారి నిజామాబాద్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నిజామాబాద్ జిల్లా, మక్లూర్‌లోని, వెంకటాపూర్ గ్రామానికి చెందిన శ్రీ దాదన్నగారి హన్మంత రావు, శ్రీమతి కళావతి దంపతుల ప్రథమ పుత్రుడైన శ్రీ దాదన్నగారి మధుసూదన్ రావు సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన వీరి ప్రాథమిక విద్యాభ్యాసం ఆంధ్ర నగర్‌లో పూర్తి చేసి నిజామాబాద్‌లో ఇంటర్మీడియెట్, నిజామాబాద్ గిరిరాజ్ కాలేజ్ లో డిగ్రీ పట్టా పొందారు. నిజామాబాద్ లా కాలేజీ నుండి ఎల్ఎల్‌బి పూర్తి చేసి 1998లో నిజామాబాద్ జిల్లా కోర్టులో న్యాయవాద వృత్తి ప్రారంభించారు.

వీరు నిజామాబాద్ జిల్లా బార్ అసోసియేషన్‌కు జాయింట్ సెక్రటరి, వైస్ ప్రెసిడెంట్‌గా సేవలందించారు. నిజామాబాద్ జిల్లా వెలమ సంఘం లీగల్ అడ్వైజర్‌గా కొనసాగుతున్నారు. 2014 సంవత్సరం ఎన్నికల్లో గౌరవనీయులైన శ్రీమతి కలవకుంట్ల కవితకు చీఫ్ ఎలక్షన్ ఏజెంట్‌గా పని చేశారు. టిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శిగా 2001 నుండి 2014 వరకు పని చేసినారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని నిజామాబాద్ జిల్లా కెసిఆర్‌గా పేరొందినారు.

వీరి సేవలను గుర్తించి శ్రీమతి కవిత నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలి ఆశీస్సులతో మొదటిసారి 2015 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నంది పేట్ మండలంలోని నికల్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీ వెంకట్ రావు, శ్రీమతి సత్యమ్మ దంపతుల కుమార్తె వర్ణలతను వివాహము చేసుకున్నారు.

వీరి కుమారుడైన స్వప్నిల్ రావు ఇంజనీరింగ్ కుమార్తె సాయిష 9వ తరగతి చదువుతున్నారు. నిజామాబాద్ జిల్లా వెలమ సంఘం అధ్యక్షులైన శ్రీ దాదన్నగారి విఠల్ రావుకు స్వయాన అన్నకొడుకు ప్రస్తుతం నిజామాబాద్‌లో స్థిర నివాసము ఏర్పాటు చేసుకొని న్యాయవాద వృత్తిలో స్థిరపడ్డారు.

రెండవసారి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన శ్రీ దాదన్నగారి మధుసూదన్ రావుకు అఖిల భారత వెలమ సంఘం కార్యవర్గం అభినందనలు తెలుపుతుంది.

## జూపల్లి రామేశ్వర్ రావు స్వగృహంలో... ధనుర్మాస వైభవం

# శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్‌స్వామి తిరుప్పావై ప్రవచనాలు



*ఈ ధనుర్మాస వైభవాన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆధ్యాత్మిక చింతనాపరులైన మై హోం గ్రూప్ వ్యవస్థాపక ఛైర్మెన్ శ్రీ జూపల్లి రామేశ్వర్ రావు స్వగృహం ఫ్లాట్ నెం. 52, నందగిరి హిల్స్‌లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. గోదామృతాన్ని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి తిరుప్పావై ప్రవచనాలతో భగవద్బంధువులంతా తన్మయత్వంలో ఓలలాడుతున్నారు. ఎముకలు కొరికే చలిని సైతం లెక్క చేయకుండా ఉదయమే భక్తులంతా జీయర్ స్వామి వారి తిరుప్పావై పాశురాలను అత్యంత భక్తి ప్రపత్తులతో ఆలకించి ఆధ్యాత్మిక తన్మయత్వం పొందుతున్నారు.*

సూర్యదేవుడు ధనుస్సు రాశిలో ప్రవేశించడంతో మొదలై భోగిపండుగ రోజు వరకూ, సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించేంత వరకూ ఉండే మాసం 'ధనుర్మాసం.' వైష్ణవ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసం ఇది. 'తిరుప్పావై'ని ఈ మాసం రోజులు పఠిస్తారు. ముఖ్యంగా కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈ నెల రోజులు సుప్రభాతానికి బదులుగా తిరుప్పావైని పఠిస్తారు. అటువంటి పవిత్రమైన ధనుర్మాసంలో శ్రీ మహా విష్ణువును 'మధుసూదనుడు' అనే పేరుతో పూజించాలి. ప్రతిదినం పూజించి మొదటి పదిహేను రోజులూ నైవేద్యంగా పులగం లేదా చక్కెర పొంగలిని, తర్వాతి పదిహేను రోజులు దధ్యోజనమును సమర్పించాలి. ధనుర్మాసం మొత్తం ఇంటి ముందు ఆవుపేడను కలిపిన నీటిని చల్లి బియ్యపు పిండితో అందమైన ముగ్గులు పెట్టి, ముగ్గుల మధ్యలో ఆవు పేడతో చేసిన, పసుపు, కుంకుమలు, వివిధ పూలను అలంకరించిన గొబ్బిళ్ళను ఉంచాలి. ఈ విధంగా చేయడం వల్ల కన్యకు మంచి భర్త లభిస్తాడు. సౌభాగ్యం కలకాలం వర్ధిల్లుతుంది అని నమ్మకం.

ప్రత్యక్ష భగవానుడైన శ్రీ సూర్యభగవానుడు మేషరాశి మొదలు పన్నెండు రాశులలో సంచరిస్తుంటాడు. ద్వాదశాత్ముడైన ఆదిత్యుడు, తన దివ్యయాత్రలో ధనుస్సు రాశిలోకి ప్రవేశించేంతవరకూ అంటే మకర సంక్రాంతి పర్వదినం ముందురోజు భోగి వరకు ఉంటుంది. ఈ నెలరోజుల పాటూ 'ధనుర్మాస వ్రతం' ఆచరించాలి. ధనుర్మాసం గురించి మొదట బ్రహ్మదేవుడు స్వయంగా నారద మహర్షికి వివరించినట్లు పురాణ కథనం. ధనుర్మాస వ్రత ప్రస్తావన, మహాత్మ్యాలు బ్రహ్మాండ, భాగవత, ఆదిత్య పురాణాల్లో, నారాయణ సంహితలో కనిపిస్తుంది.

వ్రతం చేయాలనుకునేవారు బంగారం లేదా వెండి లేకపోయినట్లయితే శక్తి మేరకు పంచలోహాలతో గాని, రాగితో గానీ శ్రీ మహావిష్ణువు విగ్రహాన్ని ఒకదాన్ని తయారు చేయించుకొని పూజా పీఠంపై ప్రతిష్టించుకోవాలి. విష్ణువును 'మధుసూదనుడు' అనే పేరుతో వ్యవహరించాలి. ప్రతి రోజు సూర్యోదయానికంటే ఐదు ఘడియలు ముందుగా నిద్ర లేచి కాలకృత్యాలను పూర్తిచేసుకొని, తల స్నానం చేసి నిత్యపూజలు, సంధ్యావందనాలను ముగించి తరువాత ధనుర్మాస వ్రతాన్ని ఆచరించాలి. మధుసూదన స్వామిని ఆవుపాలు, కొబ్బరి నీళ్ళు, పంచామృతాలతో అభిషేకించాలి. అందుకోసం శంఖాన్ని ఉపయోగించడం శ్రేష్టం. శంఖంలో అభిషేక ద్రవ్యాలను ఒక్కొదానిని నింపుకొని అభిషేకం చేయాలని శాస్త్రవచనం. తర్వాత తులసీ దళాలతోనూ, వివిధ రకాలైన పుష్పాలను ఉపయోగించి స్వామివారిని అష్టోత్తర శత నామాలతో గానీ, సహస్ర నామాలతో గానీ పూజించాలి. ఈ మాసమంతా విష్ణు పురాణాలను గాని, విష్ణ్వాలయాలను దర్శించడం చేయాలి. నెలరోజుల పాటూ చేయలేనివారు 15 రోజులుగాని, 8 రోజులుగాని, 6 రోజులుగాని, 4రోజులు గాని, లేదంటే కనీసం ఒక్కరోజు అయిన ఆచరించాలని శాస్త్ర వచనం.

వ్రతాన్ని ఆచరించడం పూర్తయ్యాక శ్రీ మధుసూదన స్వామివారి విగ్రహాన్ని పండితుడికి దానం ఇవ్వాలి. దానాన్ని స్వీకరిస్తూ...'ఇందిరా ప్రతి గృహ్ణాతు' అని పండితుడు ఇచ్చే ఆశీర్వచనాన్ని స్వీకరించడం వల్ల సకల కోరికలు సిద్ధిస్తాయని చెప్పబడుతోంది. ఈ విధంగా ధనుర్మాస వ్రతాన్ని ఆచరించడం వలన కోరిక కోరికలు తీరడంతో పాటు ఇహలోకంలో సౌఖ్యం, పరంలో మోక్షం సిద్ధిస్తుందనేది పురాణ కథనం. ధనుర్మాస వ్రతాన్ని ఒక్క రోజు ఆచరించడం వలన వేయి సంవత్సరాల పాటు నిత్యం వివిధ దేవతలను ఆరాధించినంత ఫలం లభిస్తుందనేది పండితుల అభిప్రాయం.

కాత్యాయనీ వ్రతం లేక శ్రీవ్రతాన్ని ధనుర్మాసంలో వివాహంకాని అమ్మాయిలు ఆచరించాలని చెప్పబడుతోంది.పూర్వం ఈ వ్రతాన్ని స్వయంగా శ్రీకృష్ణుడి సలహా మేరకు గోపికలు ఆచరించి శ్రీకృష్ణుడినే భర్తగా పొందినట్లు కథనం. శ్రీ గోదా దేవి ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీ రంగనాథుడిని భర్తగా పొందినట్లు పురాణాలు వెల్లడిస్తున్నాయి. ధనుర్మాసంలో ప్రతి రోజూ తెల్లవారు ఝామునే నిద్రలేచి, కాలకృత్యాలు తీర్చుకుని తలస్నానం చేయాలి. ఇంటిముందు శుభ్రపరిచి పేడ నీటితో కళ్ళాపి చల్లి, బియ్యపు పిండితో ముగ్గులను తీర్చిదిద్ది, ముగ్గుల మధ్యలో ఆవుపేడతో చేసిన గొబ్బిళ్ళను ఉంచి, వాటిని గుమ్మడి, బీర, చామంతి, బంతి వంటి పూలతో అలంకరించి నమస్కరించాలి. అనంతరం కాత్యాయనీ దేవిని షోడశోపచారాలు, అష్టోత్తరాలతో పూజించి నైవేద్యం సమర్పించాలి. ఈ విధంగా ప్రతిరోజూ ధనుర్మాసమంతా ఆచరించాలి. తెలుగునాట గొబ్బెమ్మల వ్రతంగా పేరుపడిన ఈ కాత్యాయనీ వ్రతాన్ని కన్యలు ఆచరించడం వల్ల మంచి భర్త లభిస్తాడని శాస్త్ర వచనం.

**పాశురాల సాయం:** 1 నుంచి 5 వరకు ఉన్న పాశురాలతో వ్రత విధానం గురించి, 6 నుంచి 15 వరకు పాశురాలలో తన తోటి చెలికత్తెలను నిద్రలేపి నందగోపుని గృహానికి వెళ్ళడం,16 నుంచి 17,18 పాశురాలలో నందగోపుడు, యశోదా, బలరాములను మేల్కొల్పడం, 23వ పాశురంలో మంగళాశాసనం చేయడం, 25, 26 స్వామివారికి అలంకారాలైన ఆయుధాలను 'పర' అనే వాయిద్యాన్ని కోరుకుంటూ తమ శరణాగతిని అనుగ్రహించి తమ సంకల్పాన్ని నెరవేర్చమని ప్రార్థిస్తుంది. 27వ పాశురంలో పరమాత్మకు, జీవాత్మకు గల సంబంధాన్ని 'కూడారై' ప్రసాదంతో పోల్చి వివరించింది. 30వ పాశురం ఫలశ్రుతితో భగవంతునికి, మనకు గల సంబంధం తెలిస్తే కోరికలను మనం కోరవలసిన పనిలేదని స్వతంత్రించి భగవంతుడిని అడిగి పొందవచ్చని తెలియజేసింది గోదాదేవి. •




శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

# అఖిల భారత వెలమ సంఘం

3-6-432, హిమాయత్‌నగర్, హైదరాబాద్ -500 029, ఫోన్.నెం. 040-27637694, 27611950

## పద్మనాయక వెలమ

## వివాహ పరిచయ వేదిక

తేది : 27 జనవరి 2019

సమయం : ఉ॥11.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ వరకు

వేదిక : చెలికాని అచ్యుత రావు హాల్, హిమాయత్ నగర్

ఈ అవకాశాన్ని మన వెలమ బంధువులందరూ వినియోగించుకొని మా సంకల్పాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తూ...!

ఈ వేదికలో పాల్గొనడానికి ఆసక్తిగల యువతీ యువకులు, తల్లిదండ్రులు
రిజిస్ట్రేషన్ తదితర వివరాల కొరకు ఈ క్రింది ప్రతినిధులను సంప్రదించవచ్చు.

**మ్యారేజ్ అసిస్టెన్స్ సెల్**

శ్రీ టి. పోతన్‌రావు (ఛైర్మన్)
ఫోన్ నం: 8790071441

సదా సంఘ సేవలో ...

తానిపర్తి భానుప్రసాద్ రావు, MLC
అధ్యక్షులు, ఐవా

పూస్కూరు శ్రీకాంత్ రావు
ప్రధాన కార్యదర్శి, ఐవా

తన్నీరు బాపురావు
కోశాధికారి, ఐవా


TELANGANA RASHTRA SAMITHI
తెలంగాణ రాష్ట్ర సమితి
శుభాభినందనలు
గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో
మన సామాజిక వర్గ ఎమ్మెల్యేలు శ్రీ మాధవరం కృష్ణారావు,
శ్రీ మైనంపల్లి హన్మంత రావు, శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గార్లను
అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు, కార్యకర్తలకు,
అభిమానులకు... నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు
తెలియజేస్తూ... నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
మాధవరం భాస్కర్ రావు
శివయ్యగారి
కూకట్‌పల్లి, హైదరాబాద్
గొట్టిముకుల భాస్కర్ రావు
కూకట్‌పల్లి, హైదరాబాద్




My Home Hub, Block-1, 1st floor, Madhapur, Hyderabad - 500081

Follow us : / harinifinejewellery | Call:040 6639 8666, 91005 58823

**RNI NO. APTEL/2002/8960** **BOOK-POST** **PRINTED MATTER**

**If Undelivered Please Return to:**

**VELAMA VAIJAYANTHI**

**ALL INDIA VELAMA ASSOCIATION**

3-6-432, Himayath Nagar,

Hyderabad - 500 029.

Ph: 2763 7694